RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక
Website: prajabalam.in



11 ఫిబ్రవరి 2025 మంగళవారం | హైదరాబాద్ | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:20 | సంచిక:215

## త్రివేణి సంగమంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పుణ్యస్నానం



త్రివేణి సంగమం, ఫిబ్రవరి 10 ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక కార్యక్రమం అయిన మహా కుంభమేళాలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పాల్గొన్నారు. సోమవారం ఉదయం త్రివేణి సంగమం వద్ద ఆమె పుణ్యస్నానం ఆచరించారు. రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో కుంభమేళాలో భద్రత కట్టుదిట్టం చేశారు.ప్రయాగ్‌రాజ్ చేరుకున్న రాష్ట్రపతికి ఉత్తర్‌ప్రదేశ్ గవర్నర్ ఆనందీబెన్ పటేల్, ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ స్వాగతం పలికారు. తర్వాత వారితో కలిసి ద్రౌపదీ ముర్ము బోటులో పర్యటించారు. మార్గమధ్యంలో వలస పక్షులకు ఆమె ఆహారం అందించారు. అనంతరం త్రివేణి సంగమం వద్దకు చేరుకుని, పుణ్యస్నానం ఆచరించి, పూజలు చేశారు.సోమవారం ఉదయమే ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి మహా కుంభమేళాను సందర్శించి పవిత్ర స్నానం చేశారు. ఆయనతో పాటు కుటుంబ సభ్యుల కూడా త్రివేణి సంగమంలో పుణ్యస్నానం ఆచరించారు.

144 ఏళ్లకోసారి వచ్చే ఈ మహా కుంభమేళా జనవరి 13న ప్రారంభమయ్యింది. భారత్‌తోపాటు విదేశాల నుంచి భారీసంఖ్యలో భక్తులు హాజరవుతున్నారు. ఫిబ్రవరి 26 వరకు ఈ వేడుక జరగనుంది. ఇప్పటివరకు పలువురు రాజకీయ, సినీ, వ్యాపారరంగాలతో పాటు పలువురు ప్రముఖులు, సామాన్య పౌరులు కలిపి 44 కోట్ల మంది పుణ్యస్నానం ఆచరించారని యూపీ ప్రభుత్వ గణాంకాలు వెల్లడించాయి.

# ఇసుక మాఫియాపై ఉక్కుపాదం మోపాలి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి





ఇసుక అక్రమ రవాణాను అరికట్టడానికి సంబంధించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఇసుక మాఫియాపై ఉక్కుపాదం మోపాలని, రీచ్‌ల వద్ద వెంటనే తనిఖీలు చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అక్రమ రవాణాకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

గనులు, ఖనిజాభివృద్ధి శాఖపై ముఖ్యమంత్రి ఉన్నతస్థాయి సమావేశంలో సమీక్షించి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. హైదరాబాద్ పరిసరాల్లో ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసే బాధ్యతను హైడ్రాకు అప్పగించారు.

ఇందిరమ్మ ఇండ్లకు ఇసుకను ఉచితంగా అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సామాన్య వినియోగదారులకు తక్కువ ధరకు ఇసుక లభించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అక్రమ రవాణాకు సహకరించే అధికారులపై వేటు తప్పదని హెచ్చరించారు.

ఆ విషయంలో ఎవ్వరినీ ఉపేక్షించేది లేదని చెబుతూ అవసరమైతే తానే స్వయంగా ఆకస్మిక తనిఖీలు చేస్తానని చెప్పారు. అక్రమాలకు తావులేకుండా పారదర్శకంగా జరగాలని, విధి నిర్వహణలో పర్మనెంట్ ఉద్యోగులకు బాధ్యతలు అప్పగించాలంటూ ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అధికారులకు పలు సూచనలు చేశారు.

బ్లాక్ మార్కెట్‌ను అరికట్టి పేదలకు ఇసుకను అందుబాటులో ఉండేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలి. ఇసుక రవాణా పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించాలి. అందుకు జిల్లాల వారిగా కలెక్టర్లు, ఎస్పీలకు బాధ్యతలు అప్పగించాలి.

అక్రమ రవాణాపై విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ నిఘా ఏర్పాటు చేయాలి. ప్రతి రీచ్ వద్ద 360 డిగ్రీల కెమెరాలు, సోలార్ లైట్స్ ఏర్పాటు చేయాలి. ఇసుక స్టాక్ యార్డుల వద్ద కట్టుదిట్టమైన ఫెన్సింగ్‌తో పాటు ఎంట్రీ, ఎగ్జిట్‌లు ఏర్పాటు చేయాలి.

రవాణాకు సంబంధించి రిజిస్టర్డ్ లారీలను ఎంప్యానెల్ చేయాలి. ఇసుక బుక్ చేసిన 48 గంటల్లోగా వినియోగదారుడికి చేరేలా చర్యలు తీసుకోవాలి. ప్రాంతాల వారిగా సమీప రీచ్‌ల నుంచి వినియోగదారుడికి ఇసుక చేరేలా వ్యవస్థ ఏర్పడాలి.

సమస్య తలెత్తినప్పుడు వెంటనే పరిష్కారం జరగాలి. వినియోగదారుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక పోర్టల్ ఏర్పాటు చేయాలి. పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని అధికారులను ఆదేశించిన సీఎం

నిర్ణీత ధరకు మాత్రమే ఇసుక అమ్మకాలు జరిగేలా చర్యలు తీసుకోవాలి. ఇసుక రవాణా చేసే వాహనాలకు ట్రాకింగ్ సిస్టమ్‌ను ఏర్పాటు చేసి అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలి.

ఆన్‌లైన్ బుకింగ్ విధానంలో పలు మార్పులు జరగాలి. ఆఫీస్ టైమింగ్స్‌లో బుకింగ్ చేసుకునేలా బుకింగ్ వేళల్లో మార్పు చేయాలి.

ఈ సమీక్షా సమావేశంలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి , ఖనిజాభివృద్ధి సంస్థ చైర్మన్ ఈరవత్రి అనిల్ , హైడ్రా కమిషనర్ రంగనాథ్ తో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## రంగరాజన్‌కు సీఎం రేవంత్ రెడ్డి ఫోన్ - దాడి కేసులో ఆరుగురి అరెస్ట్



చిలుకూరి, ఫిబ్రవరి 10 చిలుకూరి బాలాజీ ప్రధాన అర్చకులు రంగరాజన్ దాడి ఘటనపై సీఎం రేవంత్ రెడ్డితో సహా పలువురు స్పందించారు. సీఎం స్వయంగా ఫోన్ చేసి రంగరాజన్‌ను పరామర్శించారు. ఈ ఘటన గురించి ఆరా తీసిన సీఎం, దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు ఉన్నతాధికారులను ఆదేశించారు. సీఎం రేవంత్ రెడ్డి సూచనల మేరకు దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అర్చకులు రంగరాజన్‌ను పరామర్శించడానికి బయలుదేరారు.

ప్రధాన నిందితుడు సహా ఆరుగురి అరెస్ట్ దాడి కేసులో ఇప్పటి వరకు ఆరుగురుని అరెస్ట్ చేసినట్లు రాజేంద్రనగర్ డీసీపీ శ్రీనివాస్ తెలిపారు. ప్రధాన నిందితుడు వీరరాఘవరెడ్డి సహా మిగతా ఐదుగురుని అదుపులోకి తీసుకున్నట్లు వెల్లడించారు. వీర రాఘవరెడ్డి మణికొండలో ఉంటున్నట్లు పోలీసులు గుర్తించారు. వీరరాఘవరెడ్డి స్వస్థలం తూర్పు గోదావరి జిల్లా అనపర్తి మండలంలోని కొప్పవరం.ఖమ్మం, నిజామాబాద్‌కు చెందిన వారే : ఈ కేసులో అరెస్ట్ చేసిన ఆరుగురిని రిమాండ్‌కు పంపామని డీసీపీ తెలిపారు. నిందితులు ఖమ్మం, నిజామాబాద్‌కు చెందిన వారన్నారు. 2022లో వీరరాఘవరెడ్డి 'రామరాజ్యం'ను ప్రారంభించి, సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెడుతూ ప్రచారం చేస్తున్నాడు. రామరాజ్యంలో చేరితే రూ. 20వేలు జీతం ఇస్తామని చెప్పాడని డీసీపీ వివరించారు.ఏపీలోని తణుకు, కోటప్పకొండలో వీరరాఘవరెడ్డి పర్యటించి, రామరాజ్యంలో చేరిన వారిని యూనిఫామ్ కుట్టించుకోమ్మని చెప్పాడన్నారు. ఈనెల 6న అందరూ యాప్రాల్‌లో కలుసుకున్నట్లు తెలిపారు. రామరాజ్యం బ్యానర్‌తో ఫోటోలు, వీడియోలు తీసుకుని ఫోటోలు, వీడియోలతో సోషల్ మీడియాలో ప్రచారం చేశారని డీసీపీ అన్నారు. ఈ నెల 7న మూడు వాహనాల్లో చిలుకూరుకు 25 మంది నల్ల దుస్తుల్లో వచ్చారని, రామరాజ్యంలో సభ్యుల్ని చేర్పించి తమకు ఆర్థికంగా సాయం చేయాలని డిమాండ్ చేయగా, ఆయన డిమాండ్లకు అంగీకరించలేదని, అందుకే దాడి చేసినట్లు డీసీపీ తెలిపారు.

ఖండించిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి : మరోవైపు చిలుకూరి బాలాజీ ఆలయ పూజారిపై జరిగిన దాడిని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఖండించారు. అర్చక వృత్తిలో ఉన్న వ్యక్తిపై దాడి అమానుషమన్నారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి దాడులకు స్థానం లేదని పేర్కొన్నారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ ఈ దాడిని తీవ్రంగా ఖండించాలన్నారు. బాధ్యులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా కట్టడి చేయాలన్నారు.దురదృష్టమన్న పవన్ కల్యాణ్ అర్చకులు రంగరాజన్‌పై దాడి జరిగిందని తెలిసి తీవ్ర ఆవేదనకు లోనైనట్లు తెలిపారు. ఈ ఘటనను దురదృష్టకరమన్న పవన్ ఈ చర్యను ఖండించారు. ఈ దాడిని ఒక వ్యక్తిపై జరిగింది కాకుండా ధర్మ పరిరక్షణపై జరిగిన దాడిగా భావించాలన్నారు.

## కుంభమేళాకు వెళ్లే దారిలో 350కి.మీ. నిలిచిన వాహనాలు ప్రపంచంలోనే అతిపెద్ద ట్రాఫిక్ జామ్!



వార్తా 2 లో

## ప్రజాబలం తెలుగు దినపత్రిక 2025 క్యాలెండర్ ను ఆవిష్కరించిన ప్రభుత్వవిప్ ఆదిశ్రీనివాస్



**సిరిసిల్ల ప్రజాబలం ప్రతినిధి:**వెములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ క్యాంపు కార్యాలయంలో ప్రజాబలం తెలుగు దినపత్రిక 2025 క్యాలెండర్ ను ఆవిష్కరించినారు.ఈ సందర్భంగా ఆదిశ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజాబలం దినపత్రిక దినదినాభివృద్ధి చెందాలని ప్రజాసమస్యలను ప్రభుత్వానికి చేరవేయాలని ప్రజాపాలన ప్రభుత్వంలో ప్రభుత్వ పథాకాలు అర్హులైన రైతులందరికి ఏకకాలంలో 2లక్షల రుణమాఫీ మరియు రైతుబంధు మహిళలకు ఉచిత బస్సు గృహాజ్యోతి కింద 200యూనిట్ల కరెంట్ ఉచితంగా అందివ్వడం.500లకే గ్యాస్ సిలిండర్ అందివ్వడం గత 10సంవత్సరాలుగా నిరుద్యోగుల బాధఅర్థం చేసుకుని నిరుద్యోగులకు ఉద్యోగాలు అందించడంలో ముందుంది.ఒక్క సంవత్సరంలోనే ప్రభుత్వం ప్రజలకు చేరువయ్యింది.ఈ ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు చేర వేయడంలో పత్రికలు ముఖ్యభూమిక నిర్వహించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాబలం దినపత్రిక సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జి.ఆంజనేయులు దుబ్బాల బుచ్చిరాజు,మెరుగు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## విజయ హై స్కూల్ వార్షికోత్సవాల్లో ముఖ్య అతిథిగా విచ్చేసిన త్రిపుర గవర్నర్ ఇంద్రసేన రెడ్డి



ప్రజాబలం ప్రతినిధి నిర్మల్ జిల్లా.. నిర్మల్ జిల్లా కేంద్రంలోని విజయ హై స్కూల్ వార్షికోత్సవాల్లో భాగంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన త్రిపుర గవర్నర్ ఇంద్రసేన రెడ్డి గారికి జిల్లా కేంద్రంలోని.ఆర్ అండ్ బి. గెస్ట్ హౌస్ లో బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి వారికి స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. అనంతరం విజయ హై స్కూల్ లో నిర్వహించిన వార్షికోత్సవాల్లో పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విందులో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా మండల బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ప్రజాబలం

11 ఫిబ్రవరి 2025 మంగళవారం


## ఎన్నాళ్లో ఊరించిన విజయం

భారతీయ జనతా పార్టీ 27 సంవత్సరాల సుదీర్ఘ నిరీక్షణకు ఎట్టకేలకు ఫలితం దక్కింది. 2015లో 3 సీట్లు, 2020లో 8 సీట్లు సాధించి, కేవలం సింగిల్ డిజిట్‌కే పరిమితమైన ఆ పార్టీ నేడు అప్రతిహతమైన విజయంతో ఢిల్లీ అసెంబ్లీలో అడుగుపెట్టబోతున్నది. ఢిల్లీ ముఖ్యమంత్రి పీఠం అధిరోహించబోతున్నది. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ కేవలం 6.6 % ఓట్లతో కనీసం ఖాతా కూడా తెరవకుండా ఘోర వైఫల్యం చెందడం 'ఇండియా' కూటమి అనైక్యతకు పరాకాష్ఠ. ఆమ్‌ఆద్మీ పార్టీ వలన పలు రాష్ట్రాల్లో ఇప్పటికే కాంగ్రెస్ దెబ్బతిన్న మాట సత్యదూరం కాదు. వివిధ రాష్ట్రాల్లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ ఓట్లు చీల్చడంలో ఆప్ ప్రధానపాత్ర పోషించింది. ఇప్పుడు ఆప్ స్వీయ తప్పిదాలతో కాంగ్రెస్‌ను, 'ఇండియా' కూటమిని కాదనుకుని ఢిల్లీ పీఠాన్ని బిజెపికు ధారాదత్తం చేసింది.కేజ్రీవాల్ ఏకపక్ష ధోరణి ప్రతిపక్షాల ఐక్యతా రాగంలో అపశ్రుతులను పలికించింది. రాజకీయమనే పరమపద సోపాన పటంలో విజేతలెవరో, పరాజితులెవరో తేల్చేది ఓటర్లే అయినా రాజకీయ వ్యూహాలు, అవకాశవాదం, తిమ్మినిబమ్మిని చేయగల నేర్పరితనం, ప్రజలను తికమకపెట్టే ప్రచారం, సోషల్ మీడియా ప్రభావం వర్తమాన రాజకీయాలను శాసిస్తున్నాయి. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు కూడా ఇందుకు విరుద్ధంగా లేవన్న నిజం గ్రహించాలి. మెజారిటీ సర్వేలు బిజెపికు అనుకూలంగానే ఫలితాలొస్తాయని ప్రకటించాయి. పలువురు రాజకీయ విశ్లేషకులూ ఈ పర్యాయం ఢిల్లీ పీఠం బిజెపికే దక్కుతుందని స్పష్టం చేయడం జరిగింది. ఊహించిన విధంగానే సుదీర్ఘ విరామం తర్వాత ఢిల్లీలో బిజెపి విజయకేతనం ఎగరేసింది. ఢిల్లీ రాజకీయ ముఖచిత్రంలో కాషాయ వర్ణం దేదీప్యమానంగా వెలుగొందింది. పోస్టల్ బ్యాలెట్‌లో కూడా బిజెపి ఆధిక్యత ప్రదర్శించడం ఉద్యోగస్థుల్లో ఆప్ పట్ల పెరిగిన వ్యతిరేకతకు నిదర్శనం. 70 స్థానాలు గల ఢిల్లీ శాసనసభలో 2015లో 67 సీట్లతో, 2020 లో 62 సీట్లతో ఆమ్‌ఆద్మీ పార్టీ ఘన విజయం సాధించి, అరవింద్ కేజ్రీవాల్ ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టారు. ఢిల్లీ ముఖ్యమంత్రిగా పనిచేస్తూ, ప్రత్యక్షంగా మోడీతో తలపడుతూ, రాజకీయ యుద్ధంలో పోరాడారు. లిక్కర్ కుంభకోణంలో అరెస్టయి, తీహార్ జైలు కెళ్ళిన కేజ్రీవాల్ జైలునుంచే పరిపాలన సాగించి చరిత్ర సృష్టించారు. ఆ తర్వాత ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసి కేబినెట్‌లో మంత్రిగా పనిచేసిన ఆతిశీకు ముఖ్యమంత్రి పీఠం అప్పగించారు. ఎన్నికల్లో విజయం సాధించి, తిరిగి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాలన్న కేజ్రీవాల్ ఆశలు అడియాసలైనాయి. మోడీ, కేజ్రీవాల్ మధ్య జరిగిన ఎన్నికల యుద్ధంలో కేజ్రీవాల్‌ను ఓడి గెలిచిన రాజకీయ యోధుడిగానే పరిగణించాలి. అయినా ఈ వైఫల్యంలో కేజ్రీవాల్‌కు సింహభాగముందనే చెప్పాలి. కేవలం 100 కోట్ల అవినీతి పెద్ద విషయంకాదని ప్రజలు అనుకోలేదు. 2013 సంవత్సరంలో కేవలం 28 సీట్లు గెలుపొంది, కాంగ్రెస్ మద్దతుతో ఢిల్లీ ముఖ్యమంత్రిగా అధికార పగ్గాలు చేపట్టిన అరవింద్ కేజ్రీవాల్ కేవలం కొద్దిరోజుల వ్యవధిలోనే కాంగ్రెస్‌తో విభేదించి ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసి 2015, 2020 సంవత్సరాల్లో ఆప్ ఘన విజయంతో ఢిల్లీ ముఖ్య మంత్రిగా మరలా బాధ్యతలు చేపట్టి, దేశంలోని పలు రాష్ట్రాల్లో ఆప్ ను విస్తరించడానికి కృషి చేశారు. ప్రధాని మోడీతో రాజకీయంగా తలపడి ప్రస్తుత ఎన్నికల్లో ఆప్‌ను అపజయ తీరానికి చేర్చారు. ఈ ఎన్నికల్లో సానుభూతితో గెలిచి నాలుగోసారి ప్రభుత్వం ఏర్పాటు చేయాలనుకున్న ఆప్ ఆశలు ఫలించలేదు. బిజెపి 48 శాతం ఓట్లతో, ఆప్ 43 శాతం ఓట్లతో హోరాహోరీగా తలపడ్డాయి. ఆప్ అమలు చేసిన ఉచిత పథకాలకు దీటుగా బిజెపి కూడా ఎడాపెడా ఢిల్లీ ప్రజలకు వాగ్దానాలు చేసింది. కాషాయ పార్టీ కలల సాకారంలో ఫ్రీ బీస్ కూడా ప్రధాన పాత్ర వహించి ఉండవచ్చు. ఈ ఎన్నికల్లో కేజ్రీవాల్, మనీష్ సిసోడియాలు పోటీ చేసిన స్థానాల్లో ఓటమి చెందడం ఆప్ పట్ల ఢిల్లీ ప్రజలకున్న ఆగ్రహాన్ని సూచిస్తున్నది. ఏదిఏమైనప్పటికీ ఎవరు గెలిచినా, ఢిల్లీని ప్రశాంతంగా, రాజకీయ గందరగోళం లేకుండా పాలించాలి. సుపరిపాలనతో ఢిల్లీని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుపోవాలి. కాలుష్యంతో కకావికలమవుతున్న హస్తిన ప్రజలను కాపాడాలి. ఢిల్లీ కాలుష్యానికి కారణభూతమవుతున్న వ్యవసాయ వ్యర్థాల విషయంలో తగిన కార్యాచరణ ప్రణాళిక రూపొందించి, ఢిల్లీని కాలుష్య రహితంగా తీర్చిదిద్దాలి. ప్రజల ఆరోగ్యాన్ని సంరక్షించాలి.

## 10వ తరగతి, ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలలో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్



ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ జనవరి 10 : 10వ తరగతి, ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలలో 100 శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా ఉపాధ్యాయులు విద్యార్థులను సన్నద్ధం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా అదనపు కలెక్టర్ చాంబర్లో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ అధికారి ఎ.పురుషోత్తం నాయక్ తో కలిసి బి.సి. సంక్షేమ వసతి గృహాలలో విధులు నిర్వహిస్తున్న సంక్షేమాధికారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ...10వ తరగతి,ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా విద్యార్థులను సన్నద్ధం చేయాలని తెలిపారు.పరీక్షలు సమీపిస్తున్నందున విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి పాఠ్యాంశాల సిలబస్ పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని,తరగతిలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, నూతన మెను ప్రకారం విద్యార్థులకు సకాలంలో పోషక విలువలు గల ఆహారం అందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సహాయ వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి భాగ్యవతి, ఎ.ఓ.తిరుమల, సంక్షేమాధికారులు తదితరులు పాల్గొంటున్నారు.

## కుంభమేళాకు వెళ్లే దారిలో 350కి.మీ. నిలిచిన వాహనాలు ౹ ప్రపంచంలోనే అతిపెద్ద ట్రాఫిక్ జామ్!

ప్రయాగ్‌రాజ్, ఫిబ్రవరి 10)ప్రయాగ్‌రాజ్‌లోని మహాకుంభమేళాకు భక్తులు పోటెత్తడం వల్ల భారీ ఎత్తున వాహనాలు రోడ్లపై నిలిచిపోయాయి. త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరిద్దామని వచ్చిన లక్షలాది భక్తులు రహదారులపై చిక్కుకున్నారు. ఫలితంగా యూపీ పోలీసు యంత్రాంగం ప్రయాగ్‌రాజ్‌కు వెళ్లే మార్గాల్లో రాకపోకలను నిలిపివేసినట్లు సంబంధిత అధికారులు తెలిపారు. 300 కిలోమీటర్ల మేర వాహన రాకపోకలకు అంతరాయం కలిగినట్లు ట్రాఫిక్ పోలీసులు తెలిపారుసుమారు 48 గంటలుగా ట్రాఫిక్‌లో చిక్కుకున్నామని, 50 కిలోమీటర్లు వెళ్లేందుకు దాదాపు 12 గంటల సమయం పడతుందని ఓ వ్యక్తి ఆవేదన వ్యక్తం చేశారు. భక్తుల రద్దీని నియంత్రించలేని కారణంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రయాగ్‌రాజ్ సంగం రైల్వేస్టేషన్‌ను అధికారులు తాత్కాలికంగా మూసివేసినట్లు వదంతులు వెలువడ్డాయి. అయితే అవి అసత్య వార్తలని రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ కొట్టిపారేశారు. ప్రయాగ్‌రాజ్‌లోని ఎనిమిది రైల్వేస్టేషన్లు సజావుగా నడుస్తున్నాయని స్పష్టం చేశారు. స్థానిక రైల్వే స్టేషన్ల నుంచి ఆదివారం 330 రైళ్లు బయలుదేరినట్లు వెల్లడించారు. మధ్యప్రదేశ్‌లోని కొన్ని జిల్లాల్లో ప్రయాగ్‌రాజ్‌కు వచ్చే భక్తుల వాహనాల కారణంగా కిలోమీటర్ల కొద్దీ ట్రాఫిక్‌జాం అయింది. ఈ నేపథ్యంలో మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్ మరో రెండు రోజులు ప్రయాగ్‌రాజ్ యాత్ర వాయిదా వేసుకోవాలని కుంభమేళాకు వెళ్లే భక్తులకు విజ్ఞప్తి చేశారు.భక్తులూ మనుషులే- కనికరించండి!'ప్రయాగ్‌రాజ్‌కు దారితీసే మార్గాల్లో భారీ ట్రాఫిక్‌జామ్ నేపథ్యంలో ఉత్తర్‌ప్రదేశ్ సర్కార్‌పై సమాజ్‌వాదీ పార్టీ నేత అఖిలేష్ యాదవ్ సోషల్ మీడియా వేదికగా ఆగ్రహం వ్యక్తం చేశారు. మాహాకుంభమేళా ఏర్పాట్లపై ప్రశ్నల వర్షం కురిపించారు. ట్రాఫిక్‌జాం కారణంగా రహదారులపై చిక్కుకున్న లక్షలాది మంది భక్తులు ఆకలి, దాహంతో ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. గంటగంటకు ట్రాఫిక్ రద్దీ పెరగుతుండడం వల్ల భక్తులు ఆహారం, విశ్రాంతి లేక నీరసించిపోతున్నారని పేర్కొన్నారు. సామాన్య భక్తులూ మనుషులే అనీ మానవతా దృక్పథంలో వాళ్లకీ అత్యవసర ఏర్పాట్లు చేయాలని డిమాండ్ చేశారు.ప్లేస్? చాలక రైలు ఇంజిన్?లోకి జనం!'ప్రయాగ్‌రాజ్ ప్రవేశం సమీపంలో నవాబగంజ్‌లో 30 కిలోమీటర్లు, గౌహనియాలో 16 కిలోమీటర్లు, వారణాసి మార్గంలో 12 నుంచి 15 కలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయినట్లు అఖిలేశ్ యాదవ్ తెలిపారు. విపరీతమైన రద్దీ కారణంగా రైలు ఇంజిన్‌లోకి కూడా ప్రయాణికులు ప్రవేశిస్తున్నారని, కిలోమీటర్ల మేర ట్రాఫిక్‌జాం కారణంగా జనజీవనం స్తంభించిందని మండిపడ్డారు. మహాకుంభమేళాలో ఇప్పటివరకు దాదాపు 44 కోట్ల మంది పుణ్య స్నానాలు ఆచరించినట్లు అధికారులు తెలిపారు.

ప్రపంచంలోనే అతిపెద్ద ట్రాఫిక్? జామ్!ప్రయాగ్?రాజ్?కు వెళ్లే జబల్?పుర్-రేవా రహదారిపై దాదాపు 350 కిలోమీటర్ల మేరకు ట్రాఫిక్ జామ్? ఏర్పడింది. భారతదేశ చరిత్రలో ఇంతలా రోడ్లపై వాహనాలు నిలిచిపోవడం చాలా అరుదు. ఇప్పటికి ప్రపంచంలో అతిపెద్ద ట్రాఫిక్? జామ్? చైనా పేరిట ఉంది. చైనా రాజధాని బీజింగ్?లో 2010లో 100 కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. దాదాపు 12 రోజుల పాటు ప్రజలు అప్పుడు ట్రాఫిక్?లో ఇరుక్కున్నారు. ఇది గిన్నీస్? బుక్? ఆఫ్? వరల్డ్? రికార్డ్స్?లోకి కూడా ఎక్కింది. 2012లో బ్రెజిల్?లోని సావోల పాలోలో 300 కిలోమీటర్లు జామ్? అయిన ట్రాఫిక్?లో వాహనదారులు 12-15 గంటలు చిక్కుకుపోయారు.

## కుటుంబ కలహాలు,ఆస్తి తగాదాలతో మహిళ ఆత్మహత్యాయత్నం

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం 15వ మెట్రో పాలిటీన్ మెజిస్ట్రేట్ కోర్టు ఆవరణలో డీజిల్ పోసుకొని మహిళ ఆత్మహత్య యత్నం చేసింది. పోలీసులు స్పందించి మహిళను కాపాడారు. యాచారం మండలంలో మధన్ గౌరెల్లి కేస్లి తండా గ్రామానికే చెందిన కమల కు 35 ఏండ్ల క్రితం చంద్రియ నాయక్ వివాహం జరిగిందీ. వారికి ముగ్గురు పిల్లలు ఉన్నారు. 20 ఏండ్లు కాపురం చేసిన తరువాత చంద్రియ నాయక్ మరో మహిళను వివాహం చేసుకున్నాడు. అప్పటి నుండి ఇద్దరూ వేరు వేరుగా ఉంటున్నారు..చంద్రియ నాయక్ కు రెండు ఎకరాల భూమి ఉంది. తన మొదటి భార్యకు ఇవ్వకుండా అమ్ముకోవాలని ప్రయత్నం చేస్తుండగా అడ్డుకుని కోర్టు లా కేసు వేసింది. కోర్టు లో కేసు నడుస్తుండగానే 20 గుంటల భూమి అమ్మేశారు. దింతో విసిగి పోయిన కమల ఇద్దరు లాయర్ల కు డబ్బులు ఇచ్చి ఎలాగైనా భూమి సాధించాలని ప్రయత్నం చేసింది.. నాలుగు సంవత్సరాల నుండి కోర్టు చుట్టూ తిరిగి విసుగు చెందిన కమల ఈ రోజు కోర్టు కేసు ఉన్నందున వచ్చి డీజిల్ పోసుకొని ఆత్మ హత్య యత్నం చేసింది పోలీసు అడ్డుకున్నారు. నా భర్త భూమి ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ముగ్గురు ఆడ పిల్లలు ఉన్నారు నాకూ న్యాయం చేయాలని డీజిల్ పోసుకొని చనిపోవాలనుకున్నాని కమల ఆవేదన వ్యక్తం చేసింది.

## కార్పోరేటర్ పై పిర్యాదు చేసిన కాంగ్రెస్ నేతలు

హైదరాబాద్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని విమర్శిస్తున్న బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి తాను చేసే తప్పులను సైతం చూసుకోవాలని హితవు పలికారు కాంగ్రెస్ పార్టీ నేతలు. బాలానగర్ డివిజన్లోని వినాయక నగర్ లో కార్పొరేటర్ రవీందర్ రెడ్డి నిర్మించిన అక్రమ నిర్మాణాన్ని కూల్చివేయాలంటూ హైకోర్టు సెప్టెంబర్ లో ఆదేశాలు జారీ చేసిన క్షేత్రస్థాయిలో అధికారులు పట్టించుకోవడం లేదంటూ సోమవారం ప్రజావాణిలో జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ కు ఫిర్యాదు చేశారు కూకట్ పల్లి నియోజకవర్గ ఏ బ్లాక్ ఉపధ్యక్షుడు యుగేందర్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రతినిధి అయ్యుండి అక్రమ నిర్మాణాలను సహకరిస్తున్న కార్పొరేటర్ పైన చర్యలు తీసుకునేందుకు అధికారులు భయపడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కిందిస్థాయి కోర్టును సైతం కార్పొరేటర్ తప్పుదోవ పట్టించారని అన్నారు . జోనల్ కమిషనర్ కు నేడు ఫిర్యాదు చేయడం తో దానిపైన చర్యలు తీసుకుంటామని తెలిపినట్లు ఆయన వెల్లడించారు.

## డంపింగ్ యార్డ్ ఒద్దు అని అరవరోజు నిరసన

సంగారెడ్డి ప్యారానగర్ డంపింగ్ యార్డ్ కి వ్యతిరేక పోరాటం పేరుతో గుమ్మడిదల మండల కేంద్రంలో రైతు ఐక్య కార్యాచరణ సమితి (జేఏసీ)ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో అత్యధిక సంఖ్యలో మహిళలు, గ్రామ యువకులు రైతులు పాల్గొన్నారు. మాకొద్దు డంపింగ్ యార్డ్ అంటూ నినాదలాతో మండల కేంద్రంలో వీధి వీదికి ర్యాలీ జరిగింది. డంపింగ్ యార్డ్ ఏర్పాటు వల్ల రైతులకు అటవీ లోని వన్యాప్రానులకు తీవ్ర నష్టం అంటూ నినాదాలు చేసారు. వెంటనే డంపింగ్ యార్డ్ను నిలిపివేయాలని డిమాండ్, డంపింగ్ యార్డ్ నుండి మా ప్రాంత ప్రజలను కాపాడండి. భవిష్యత్తు తరాలను కాపాడండి, డంపింగ్ యార్డ్ వల్ల మా పిల్లలా భవిష్యత్తును కోల్పోతాం. లోక్ సత్తా ఉద్యమ సంస్థ ఆధ్వర్యంలో ఏక వాక్య తీర్మానం పేరుతో డంపింగ్ యార్డ్ కి వ్యతిరేకంగా పోస్టల్ బాక్స్ ఏర్పాటు చేసారు. డంపింగ్ యార్డ్ నిర్మూలించే వరకు ఉద్యమం ఆపమని తేల్చి చెప్పారు.

## నష్టాల్లో కొనసాగుతున్న వంకాయ పంట

కాకినాడ నల్లజర్ల మండలం అనంత పల్లి లో రైతులు మరో మారు వంగతోటను దున్నేస్తున్నారు. తెల్ల వంకాయ ధర ఇటీవల కాలంలో రెండు రూపాయలకు పడిపోవడంతో తాజాగా నీలం వంకాయ కూడా కేజీ మూడు రూపాయలకు చేరుకోవడంతో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంట చేతికి వచ్చే సమయం నాటికి రోజు ఏదో ఒక మూలన ఈ ఘటన జరగడంతో రైతులు ఆందోళన బాట పడుతున్నారు.






**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** ORIGINFINERY FOODS నుండి విరాట్ చిల్లీ పౌడర్ ను నేడు శ్రీచరణ కమ్యూనికేషన్ ఎం.డి. BUSSA SRINIVAS GUPTA గారి ఆధ్వర్యంలో ప్రారంభించారు. సంస్థ ప్రతినిధి ప్రసాద్ గారు మాట్లాడుతూ నేడు మార్కెట్లో దొరికే కారంలో అనేక రకాల రంగులు కెమికల్స్ వాడడం వల్ల, అనేక రకాల వ్యాధులు కారణమవుతున్నాయి. నాణ్యతలేని మిరపకాయలు వాడడం ఈ సమస్యలకు కారణం ఈ సమస్యలకు చెక్ పెట్టడానికి అత్యంత న్యాయమైన మిరపకాయలను అనుభవం కలిగిన వారితో విరాట్ చిల్లి పౌడర్ తయారు చేస్తూ ఎటువంటి కెమికల్స్ కానీ రంగులు కానీ వాడక పోవడం వల్ల కారం చాలా స్పైసీగా మరియు రుచిగా ఉంటుంది తెలిపారు. డిస్ట్రిబ్యూటర్ కొరకు కాల్: 7807 234565.

# అజరామరం ఆ గానం

భారతావనిలో ఎందరో గాయకులు ఉద్భవించారు. ఎందరో అవార్డులు, రివార్డులు అందుకున్నారు. కాని సంగీత ప్రియుల హృదయాలలో సుస్థిర స్థానాన్ని పొందిన ఘనత ఘంటసాల మాస్టారుకే దక్కుతుంది. ప్రముఖ గాయకులుగా, తెలుగు సినీ సంగీత దర్శకులుగా, జైలు కెళ్ళిన స్వాతంత్ర్య సమర యోధులుగా ఎనలేని కీర్తినార్జించిన గాన గంధర్వుడు తెలుగువాడు కావడం గర్వకారణం. 1922 డిసెంబర్ 4న గుడివాడ సమీప చౌటపల్లి గ్రామంలో ఘంటసాల సూర్యనారాయణ, రత్నమ్మలకు జన్మించిన వేంకటేశ్వరరావు నామాంకితుడైన ఘంటసాల, బాల్యం నుండే సంగీతం పట్ల మక్కువ కలిగి ఉన్నారు. కచేరీలలో తండ్రి మృదంగం సహకారం అందించడానికి వెళుతూ, కుమారుడిని భుజంపై ఎత్తుకుని పాటలు పాడుకుంటూ తీసుకెళ్ళేవారు. కచేరీలలో నాట్యం చేస్తూ, బాల భరతుడు అనిపించు కున్నారు, తాము గొప్ప సంగీత విద్వాంసుడు కావాలనే తమ 11వ ఏట మరణించిన తండ్రి ఆకాంక్షను సాకారం చేయ దృఢ సంకల్పులై, ఒకసారి ఒక సంగీత కచేరీలో పోటీపడి ఓటమి చెందగా, పట్టుదల మరింత పెరిగి, గురుకులాలలో చేరి, కట్టుబాట్లకు తట్టుకోలేక తిరిగి వచ్చేసారు. కొందరు విద్వాంసుల ఇళ్ళల్లో బట్టలుతికి, వంటచేసి, సంగీతా భ్యాసం చేసి, తర్వాత తమ దగ్గరున్న నలభై రూపాయల విలువైన బంగారు ఉంగరాన్ని కేవలం ఎనిమిది రూపాయలకే విక్ర యించి, ఆంధ్రరాష్ట్రంలోని ఏకైక సంగీత కళాశాల ఉన్న విజయ నగరానికి చేరుకున్నారు. రోజుకో ఇంటిలో భోజనం చేస్తూ, జోలెకట్టి అడుక్కుంటూ, ఎల్లమ్మ గుడిలో తల దాచుకున్న ఘంటసాలను పట్రాయని సీతారామశాస్త్రి యాదృచ్ఛికంగా చూడడం, తన ఇంట ఉచితంగా శిక్షణ నివ్వడానికి శాస్త్రి అంగీకరించడం ఘంటసాల జీవితాన్ని మలుపు తిప్పిన సంఘటన. పేదవాడైన శాస్త్రి, ఘంటసాలకు మధూకర (ఉంఛ వృత్తి) నేర్పించారు. తర్వాత కళాశాలలో చేరి, 4ఏళ్ళ కోర్సును రెండేళ్లకే పూర్తి చేశారు. కొన్నాళ్ళు విజయ నగరంలో కచేరీలు చేసి స్వగ్రామం చౌటపల్లికి చేరుకుని, ఉత్సవాలలో, వివాహ తదితర సందర్భాలలో గాన కచేరీలు చేసి, పాఠాలు నేర్పారు. 1942లో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని, రెండేళ్ళు అలీపూర్ జైల్లో కఠిన కారాగార శిక్ష అనుభవించారు. 1944 మార్చి 4న తమ మేనకోడలు సావిత్రిని పరిణయమాడారు. తమ వివాహ సందర్భంలో స్వయంగా సంగీత కచేరీ చేశారు. అత్తవారి ఊరిలో సముద్రాల రాఘవాచారిని కలవగా, ఆయన సూచనపై, రెండు మాసాలు కచేరీలు చేసి, సమకూర్చుకున్న డబ్బుతో, అప్పు చేసి మద్రాసుకు చేరుకున్నారు. రాఘవాచారి ద్వారా నాటి సినీ ప్రముఖులైన చిత్తూరు నాగయ్య, బి.ఎన్.రెడ్డిల సమక్షంలో పాటలు పాడి, ప్రశంసాపాత్రు లైనారు. పానగల్ పార్కులో నిద్రిస్తూ సముద్రాల చొరవతో మద్రాసు రేడియో కేంద్రంలో లలిత సంగీత గాయకునిగా అవకాశం పొందారు. కొన్ని గీతాలు రచించి, స్వరకల్పన చేసి, స్టేషన్ ద్వారా పాడారు. తర్వాత కాలంలో భువన విజయం పేరుతో వాటిని గ్రంథస్థం గావించారు. సినిమాలలో చిన్నచిన్న వేషాలు వేసారు. “స్వర్గసీమ” చిత్రంలో తొలిసారి నాగయ్య, బి.ఎన్.రెడ్డిలు అవకాశం ఇవ్వగా, భానుమతితో పాడిన పాటకు 118 రూపాయల పారితోషికం పొందారు. భానుమతి రామకృష్ణలు తీసిన రత్నమాల చిత్ర సహాయ సంగీత దర్శకత్వ అవకాశం పొంది, తర్వాత బాలరాజు, మనదేశం లకు సంగీత దర్శకులైనారు. 1951లో విడుదలైన “పాతాళ భైరవి” ఘన విజయం ఘంటసాలకు ఎనలేని పేరు తెచ్చి పెట్టింది. మల్లీశ్వరి తర్వాత 1953లో దేవదాసు, 55లో అనార్కలి, 57లో మాయాబజార్ లాంటి హిట్ సినిమాలు ఘంటసాలను సాటిలేని మేటి గాయకునిగా నిలబెట్టాయి. 1970 వరకూ హీరో లకు, విలన్లకు, కమేడియర్లకు పాడిన ప్రతి పాటా మాస్టరుదే కావడంతో ఆయన సినీ సంగీత సామ్రాజ్యానికి మకుటం లేని మహారాజయ్యారు. 1970లో పద్మశ్రీ పురస్కారం గ్రహించారు. 71లో ఐరోపా, అమెరికాలలో ప్రదర్శనలు నిర్వహించారు. ఆరోగ్యం క్రమేపీ క్షీణించి చివరకు 1974 ఫిబ్రవరి 11న యావదాంధ్ర సంగీత ప్రియులను శోకసంద్రంలో ముంచి, స్వర్గస్తులైనారు. కరుణశ్రీ, జాషువా, మల్లాది రామకృష్ణశాస్త్రి వంటి వారి ప్రశంసలకు పాత్రులై, వారి రచనలను వీధి పాటలుగా, నూతన ఒరవడితో శైలితో పద్యాలుగా, సామాన్య జన బాహుళ్యానికి అందుబాటులోకి తెచ్చిన ఘనత మాస్టారుదే. సాంప్రదాయ సంగీతానికి భంగం వాటిల్ల నీయకుండా, సామాన్య సంగీత ప్రియులకు సైతం హృదయ రంజకంగా పాడిన “శేషశైలావాసా”, “ఏడు కొండ స్వామి”, రహస్యం, లవకుశ, నర్తనశాల, ఒకటేమిటి పాడిన పాటలెన్నో పండిత పామర ప్రశంసాపాత్రాలైనాయి. జన్మతః లభ్యమైన సుమధుర గంభీర గాత్రంతో గానం చేసిన “భగవద్గీత అజరామర సుస్వరాన్ని కలిగిన ఘంటసాలను అనునిత్యం స్మరణీయునిగా చేస్తూనే ఉంది.

# మానవవాద సిద్ధాంతకర్త

కొందరు మరణించేవరకు జీవిస్తారు, కొందరు మరణించిన తర్వాత కూడా జీవిస్తారు. రెండవ కోవకు చెందిన వారు పండిత దీనదయాళ్ ఉపాధ్యాయ. అతి సామాన్య కుటుంబంలో జన్మించి అసామాన్య వ్యక్తిగా ఎదిగారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ మాజీ అధ్యక్షుడు, భారతీయ జనసంఘ్ మాజీ అధ్యక్షుడు, భారతీయ జనతా పార్టీ హైందవ రాష్ట్రం సిద్దాంతకర్త దీనదయాళ్ ఉపాధ్యాయ. పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ 1916 సెప్టెంబర్ 25న ఉత్తర ప్రదేశ్ లోని మధుర దగ్గర ‘నగ్ల చంద్రభాన్’ అనే గ్రామంలో జన్మించారు. చిన్నతనంలోనే తల్లి, తండ్రి మరణించిన దీనదయాళ్ జీ మేనమామ ఇంటిలో పెరిగారు. 1925 ప్రాథమిక విద్యకు శ్రీకారం చుట్టిన దయాళ్ కాన్పూర్‌లో బి.ఎ, చదువు తున్నప్పుడు ఆర్ఎస్ఎస్‌తో పరిచయం ఏర్పడింది. 1937లో మొదటి కొద్దిమంది స్వయం సేవకులలో ఒకరిగా చేరి ప్రాదేశిక సహ ప్రచారక్ స్థాయికి ఎదిగారు. అప్పటి నుండి ఆయన జీవిత విధానం, గమ్యం మారిపోయింది. సంఘ్‌లో పనిచేస్తూనే బి.ఎ, డిగ్రీ, ఉపాధ్యాయ శిక్షణ ఎం.ఎ, ప్రథమ సంవత్సరం పూర్తిచేశారు. సంఘ్ విస్తరణకు పూర్తి సమయం ఇచ్చేందుకు చదువుకు స్వస్తి పలికారు. ఉత్తర ప్రదేశ్‌లోని లఖింపూర్ ప్రాంతానికి ప్రచారకులుగా నియుక్తులైన కొద్ది సంవత్సరాల లోనే ఆ ప్రాంతంలో సంఘ్ కార్యక్రమాలను వికసింప జేశారు. అది గమనించిన సంఘ్ పెద్దలు వారిని ఉత్తరప్రదేశ్ ప్రాంత సహ ప్రచారకులుగా నియమించారు. ఆయన అసామాన్యమైన ప్రతిభా పాటవాలు అందరినీ ఆకట్టు కున్నాయి. సంఘ్ కార్యక్రమాలు చూస్తూనే పత్రికారంగంపై దృష్టి సారించి రాష్ట్ర ధర్మ ప్రకాశన్ అనే సంస్థ ఏర్పాటు చేశారు. ఆ ప్రకాశన్ ద్వారా “రాష్ట్ర ధర్మ”, అనే ఒక మాస పత్రిక, “పాంచజన్య” అనే వారపత్రిక, “స్వదేశ్” అనే దిన పత్రిక ప్రారంభించారు. ఆ పత్రికలు దీనదయాళ్ జీ కార్యదీక్షకు ప్రతీకలుగా నిలిచాయి. 1952లో భారతీయ జన సంఘ్ లో చేరి ఉపాధ్యక్షులుగా నియమితుడైనారు. 1967లో జన సంఘ్ అధ్యక్ష పదవి చేపట్టేవరకు ఆ పదవిలో కొన సాగారు. శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ మరణించాక, పార్టీ బాధ్యతలు భుజాన వేసుకొని విజయ పథంలో నడిపించారు. అలాగే ఆర్.ఎస్.ఎస్ వారపత్రిక పాంచజన్య, లక్నో దినపత్రిక ‘స్వదేశ్’లకు సంపాదకులుగా వ్యవహరించారు. భారతీయ జనతా పార్టీ హైందవ రాష్ట్రం సిద్దాంతానికి పునాదిగా చెప్పబడే ఏకాత్మతా మానవతా వాదం, శంకరాచార్య జీవిత చరిత్ర వంటి పుస్తకాలు, హిందీలో ‘చంద్రగుప్త మౌర్య’ నాటకం, మరాఠీ నుండి ఆర్.ఎస్.ఎస్ వ్యవస్థాపకులు డా. హెడ్గేవార్ జీవిత చరిత్ర అనువాదం వంటి పలు రచనలు చేశారు. భారతీయ జనసంఘ్‌కు సిద్ధాంతాలు ఉన్నాయని వివరించే క్రమంలో “ఏకాత్మతా మానవతా వాదం” అనే సిద్ధాంతాన్ని ప్రతిపాదించారు. అట్టడుగున పడివున్న మానవుడు ఐహిక సుఖంతో వర్ధిల్లి, ఆధ్యాత్మిక దృష్టితో మానవసేవ చేయడమే సరైన జీవిత విధానమని అందులో వాదించారు. గాంధీజీని కాల్చి చంపిన నేరాన్ని హిందూ మహాసభతో పాటు ఆర్ఎస్ఎస్ పై కూడా మోపిన నేపథ్యంలో, ఆనాటి ప్రధాని నెహ్రూజీ సంఘ్‌ను నిషేధించారు. ఆ నిషేధాన్ని తొలగించాలంటూ జరిగిన ఉద్యమానికి ఉత్తర ప్రదేశ్‌లో దీనదయాళ్ జీ నిర్వహించిన పాత్ర గణనీయమైంది. ఈ హత్యానేరంలో సంఘ్ పాత్ర లేదని దీనదయాళ్ జీ పాంచజన్యలో స్పష్టం చేస్తూ ప్రభుత్వ అణచివేత విధానాలకు వ్యతిరేకంగా రాసిన రాతలకు ఆనాటి ప్రభుత్వం పాంచజన్యను నిషేధించింది. దానికి బదులుగా “హిమాలయ” అనే మరో వార పత్రికను ప్రారంభించి తన కలంతో నాటి ప్రభుత్వానికి కలవరం పుట్టించారు. ఈలోగా గాంధీజీ హత్యా నేరంలో ఆర్ఎస్ఎస్ పాత్ర లేదని భారత అత్యున్నత న్యాయస్థానం తీర్పునిచ్చింది. జాతి, జాతీయత, భారతీయ సంస్కృతి, ధర్మం మొదలైన విషయాలపై ఆయనలోని అభిప్రాయాలు, మౌలిక సిద్ధాంతాలు తదితరాలపై ఆయన రచనా వ్యాసంగం కొనసాగింది. నాటి సామాజిక, ఆర్థిక, రాజకీయ విధానాలు, భారతీయ తత్వజ్ఞాన సారాన్ని దేశ కాల మాన పరిస్థితులకు అనుగుణంగా అన్వయించి సామ్రాట్, చంద్రగుప్త, జగద్గురు శంకరాచార్య అనే చారిత్రక నవలలను కూడా దయాళ్‌జీ రాశారు. 1951లో డాక్టర్ శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ ప్రధాని నెహ్రూ విధానాలకు నిరసనగా కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేసి బయటికి వచ్చారు. ఆనాడు దేశవ్యాప్తంగా అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రధానమంత్రి నెహ్రూ అనుసరిస్తున్న, ముస్లిం సంతుష్టీ కరణ, హిందూ ధర్మ వ్యతిరేక విధానాలను ఎదుర్కొనడానికి, భారతీయ సంస్కృతి సభ్యులతో, జాతీయ భావాలతో కూడుకున్న రాజకీయ పార్టీని స్థాపించాలనే ఉద్దేశంతో ఆనాటి ఆర్ఎస్ఎస్ సర్ సంఘ్ చాలక్ గురూజీ సహాయాన్ని అర్థించారు. ఆయన కోరిక ప్రకారంగా పండిత దీనదయాళ్ ఉపాధ్యాయ, అటల్ జీ, జగన్నాధరావు జీ, సుందర్ సింగ్ భాండారి లాంటి మరి కొందరు యువకులను అప్పగించారు. డాక్టర్ శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ 1951 అక్టోబరు 21న ఏర్పాటు చేసిన జనసంఘ్ పార్టీకి ప్రధాన కార్యదర్శిగా దీనదయాళ్ జీ ఎన్నికైనారు. పార్టీ స్థాపించిన మూడు మాసాలకే 1952లో జరిగిన జనరల్ ఎన్నికలలో పోటీ చేసిన నాలుగు జాతీయ రాజకీయ పార్టీలలో ఒకటిగా జనసంఘ్ ఎన్నికల కమిషన్ గుర్తింపు పొందింది. తన ఉనికిని సాధారణ ఎన్నికలలో రుజువు చేసుకో గలిగింది. దీనికి శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ నాయకత్వంతో పాటు దీనదయాళ్ జీ సమన్వయ కౌశలం కూడా తోడైంది. శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ మరణం తర్వాత జనసంఘ్ నామరూపాలు లేకుండా పోతుందని ఆశించిన వారి ఆలోచనలను తలకిందులు చేస్తూ పార్టీని దేశ వ్యాప్తంగా పటిష్ఠ పరచిన ఘనత దీనదయాళ్‌జీకి ఆయన సహచరులకు దక్కుతుంది. భారతీయ జనసంఘ్‌కు సిద్ధాంతాలు లేవన్నవారికి సవాలు విసురుతూ, ఏకాత్మతా మానవతా వాదం అనే సిద్ధాంతాన్ని ప్రతిపాదించారు. అట్టడుగున పడివున్న మానవుడు ఐహిక సుఖంతో వర్ధిల్లి, ఆధ్యాత్మిక దృష్టితో మానవసేవ చేయడమే సరైన జీవిత విధానమని అందులో వాదించాడు. భారతీయ జనసంఘ్ అఖిల భారత కార్యదర్శిగా ఎక్కువ కాలం పనిచేసిన దీనదయాళ్‌జీ కార్యకర్తల హృదయాలను మలిచి వారి మనస్సులలో అతి స్థిర స్థానాన్ని చూరగొన్నారు. సుఖమంటే ఏమిటో తెలియక కష్టాలనే చవిచూస్తూ దేశ సేవ నిమగ్నమై దానినే జీవన కార్యంగా స్వీకరించాడు. జనసంఘ్‌లో చేరినప్పటి నుంచి మహారథియై పార్టీకి సారథ్యం వహించి, దేశ రాజకీయాలలో జనసంఘ్‌కు ప్రత్యేక స్థానాన్ని కల్పించడంలో కృతకృత్యులై 1967లో పార్టీ అఖిల భారత అధ్యక్షుడు కాగలిగారు. కాలికట్‌లో జరిగిన అఖిల భారత జనసంఘ్ మహాసభలో భారత దర్శనాన్ని ప్రదర్శింపచేసి విశేష కీర్తి నార్జించారు. ఆ కీర్తియే జనసంఘ్ సిద్ధాంత వ్యతిరేకుల కినుకకు కారణమైంది. రాజకీయాలకు చిత్త శుద్ధి గల నేత బలి అయినారు. ఉత్తర ప్రదేశ్‌లోని మొగల్ సరాయి రైల్వే స్టేషన్‌లో 1968 ఫిబ్రవరి 11న రైలు పట్టాల వద్ద శవమై కనిపించారు. డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ మరణం మాదిరిగానే దీనదయాళ్‌జీ మరణం కూడా పలు అనుమానాలకు దారితీసింది.

# అలుపెరుగని యోధుడు తరిమెల

తరిమెల నాగిరెడ్డి (ఫిబ్రవరి 11, 1917 – జులై 28, 1976) అవిభక్త ఆంధ్ర ప్రదేశ్ కు చెందిన కమ్యూనిస్టు నాయకులలో ఒకరు. ఆయనను అందరూ టి.ఎన్ అని పిలిచేవారు. అనంతపురం జిల్లా తరిమెల గ్రామంలో ఫిబ్రవరి 11, 1917 న రైతు కుటుంబములో జన్మించారు. పాఠశాల రోజుల నుండే సమాజం లోని అసమానతలకు వ్యతిరేకంగా తిరుగుబాటు లక్షణాలు కనబరిచారు. మద్రాసు లోని లయోలా కళాశాలలో ఇంటర్మీడియట్ చదివేరోజుల్లో తన జాతీయతా భావాల కారణంగా కళాశాల యాజామాన్యానికి, ఆచార్యులతో నాగిరెడ్డికి పొసగ లేదు. లయోలా కళాశాల యాజమాన్యం నాగిరెడ్డికి జవహర్ లాల్ నెహ్రూ బహిరంగ ఉపన్యాసాలకు హాజరైనందుకూ, రామస్వామి ముదలి యారుకు, సత్యమూర్తికి మధ్య జరిగిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నందుకు, వ్యాసరచనా పోటీలలో మహమ్మద్ బిన్ తుగ్లక్‌ను ప్రశంసించినందుకు, అనేకసార్లు జరిమానా విధించింది. నాగిరెడ్డి లయోలా కళాశాల తరువాత వారణాసి, బెనారస్ హిందూ విశ్వ విద్యాలయంలో విద్య నభ్యసించారు. వారణాసిలో ఉన్న నాలుగేళ్ళలో నాగిరెడ్డి కమలాదేవి ఛటోపాధ్యాయ, జయప్రకాశ్ నారాయణ్,అచ్యుత్ పట్వర్ధన్ వంటి వారిచే ప్రభావితు డయ్యారు. కమ్యూనిజం, మార్క్సిజంతో ఈయనకు వారణాసిలోనే పరిచయ మయ్యింది. రష్యన్ విప్లవము, స్టాలిన్ నాయకత్వం గురించి విస్తృతముగా చదివి, భారత దేశంలో కూడా మార్క్సిజాన్ని అమలు చేయవచ్చని నమ్మటం ప్రారంభించారు. బెనారస్ హిందూ విశ్వవిద్యాలయం స్నాతకోత్సవంలో ఉపకులపతిని నిలదీశారు. మహాత్మా గాంధీకి అది తెలిసి తరిమెల నాగిరెడ్డి వైస్ ఛాన్సలర్‌కి క్షమాపణలు చెప్పాలని ఉత్తరం రాశారు. నాగిరెడ్డి అందుకు ఒప్పుకోలేదు. తిరస్కరించారు. నాగిరెడ్డి తన ప్రభుత్వ వ్యతిరేక రాజకీయ కలాపల వల్ల అనేకమార్లు జైలుకు వెళ్లారి. 1940లో రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో యుద్ధం, ఆర్థిక వ్యవస్థపై దాని ప్రభావం అన్న పుస్తకం వ్రాసి ప్రభుత్వము యొక్క ఆగ్రహానికి గురై జైలుకు వెళ్ళారు. తిరుచిరా పల్లి జైలునుండి విడుదల కాగానే తిరిగి 1941లో భారతీయ రక్షణ చట్టము కింద అరెస్టయ్యారు. 1946లో ప్రకాశం ఆర్డినెన్సు కింద అరెస్టయ్యి 1947లో విడుదల చేయబడ్డారు. 1952లో నాగిరెడ్డి మద్రాసు శాసన సభకు సి.పి.ఐ అభ్యర్థిగా అనంతపురం నియోజక వర్గం నుండి ఎన్నికయ్యారు. జైలులో ఉండి కూడా, ప్రముఖ కాంగ్రెస్ కాంగ్రెసు నాయకులు, తన బావ అయిన నీలం సంజీవరెడ్డిపై విజయం సాధించి సంచలనం సృష్టించిన ఘనత ఆయనకే దక్కింది. 1955లో కొత్తగా ఏర్పడిన పుట్లూరు నియోజక వర్గం నుంచి శాసనసభకు పోటీ చేసి తరిమెల రామచంద్రారెడ్డి చేతిలో ఓడిపోయారు. 1957లో అనంతపురం లోక్‌సభ నియోజక వర్గం నుండి 2వ లోక్‌సభకు ఎన్నికయ్యారు. తిరిగి 1962లో పుట్లూరు నియోజకవర్గం నుంచి ఆంధ్రప్రదేశ్ శాసనసభకు సి.పి.ఐ అభ్యర్థిగా పోటీచేసి తరిమెల రామచంద్రారెడ్డి ఓడించి ఎన్నికైనారు. 1967లో నియోజక వర్గాల పునర్విభజనలో పుట్లూరు నియోజకవర్గం రద్దుకాగా, సి.పి.ఐ (ఎం) అభ్యర్థిగా అనంతపురం నియోజకవర్గం నుండి మూడో సారి శాసనసభకు ఎన్నికయ్యారు. 1969లో మార్చి నెలలో శాసనసభా సభ్యత్వానికి రాజీనామా చేశారు. నాగిరెడ్డి రచనలలో ముఖ్యమైనది ఇండియా మార్ట్‌గేజ్డ్ (తాకట్టులో భారతదేశం).1968లో నాగిరెడ్డి సి.పి.ఐ (ఎం) నుండి విడిపోయి ఆంధ్ర ప్రదేశ్ కోఆర్డినేషన్ కమిటీ ఆఫ్ కమ్యూనిస్ట్ రెవల్యూషనరీస్ (ఎ.పి.సి.సి.ఆర్) – ఆంధ్ర ప్రదేశ్ కమ్యూనిష్టు ఉద్యమకారుల సమన్వయ కమిటీని స్థాపించారు. సి.పి.ఐ (ఎం) కార్యకర్తలను కొత్తపార్టీలోకి ఆకర్షించడంలో సఫలం అయ్యారు. కొద్దికాలం ఎ.పి.సి.సి.ఆర్ అఖిల భారత కమ్యూనిష్టు ఉద్యమకారుల సమన్వయ కమిటీలో కలసివుంది. రెడ్డి 1976లో తను మరణించేదాకా ఎ.పి.సి.సి.ఆర్ నాయకునిగా కొనసాగారు. నాగిరెడ్డి 1976, జులై 28న మరణించారు.

## ప్రతి ఒక్కరికి డిజీ లాకర్

విజయవాడ, ఫిబ్రవరి 10,డిజిటల్ సేవలపై ఏపీ ప్రభుత్వం ఫోకస్ పెట్టింది. కేంద్రీకృత డేటా సిస్టమ్ ద్వారా పౌరులకు అత్యుత్తమమైన సేవలను అందించాలని యోచిస్తోంది. మొబైల్ లోనే ముఖ్యమైన డాక్యుమెంట్లను పొందేలా చర్యలు తీసుకుంటోంది. మరిన్ని ప్రభుత్వ సేవలను డిజిటలైజ్ చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకు డేటా వ్యవస్థను ఏర్పాటు చేయనుంది.పౌరులకు ప్రభుత్వ సేవలు అందించే విషయంలో ఏపీ ప్రభుత్వం వేగంగా ముందుకెళ్లే పనిలో పడింది. ఇప్పటికే వాట్సాప్ ద్వారా పౌర సేవలను అందుబాటులోకి తీసుకువచ్చింది. ఇందుకు అనుబంధంగా మరిన్ని సేవలను అందించాలని యోచిస్తోంది. మొబైల్ ఫోన్లలోనే ముఖ్యమైన పత్రాలను పొందేలా సరికొత్త వ్యవస్థ తీసుకురావాలని నిర్ణయించింది.ముఖ్యమైన ధ్రువపత్రాలు మొబైల్ ఫోన్‌లోనే జారీ చేసేలా ప్రభుత్వం చర్యలు చేపట్టనుంది. ఇందుకోసం ప్రతి పౌరుడికి డిజిలాకర్ సదుపాయం కల్పించాలని యోచిస్తోంది. ఇందుకోసం అన్ని విభాగాలను ఒకే వేదికపై తీసుకువచ్చేలా కేంద్రీకృత డేటా వ్యవస్థను రూపొందించేలా కసరత్తు మొదలుపెట్టింది.విద్యార్హతలు, కుల, ఆదాయ, జనన, మరణ ధ్రువీకరణ పత్రాలతో సహా అన్ని డాక్యుమెంట్లను మొబైల్ ఫోన్ లోనే అందుబాటులో ఉంచుతామని రాష్ట్ర ఐటీ శాఖ కార్యదర్శి భాస్కర్ కాటమనేని ఓ ప్రకటనలో తెలిపారు.”సమీప భవిష్యత్తులో పౌరులు తమకు సంబంధించిన ఎలాంటి డాక్యుమెంట్లను భౌతికంగా తీసుకెళ్లాల్సిన అవసరం ఉండదు. బదులుగా, వారి డాక్యుమెంట్లన్నీ వారి మొబైల్ ఫోన్లలో డిజిటల్ రూపంలో లభిస్తాయి” అని కాటమనేని చెప్పారురాష్ట్ర ఐటీ శాఖ పరిధిలోని రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ (ఆర్టీజీఎస్)? ప్రభుత్వంలోని అన్ని శాఖల డేటాను ఏకీకృతం చేయడానికి పెద్ద “డేటా లేక్” ను ఏర్పాటు చేస్తోందని కాటమనేని భాస్కర్ చెప్పారు. “ప్రస్తుతం ప్రభుత్వంలో కేంద్రీకృత డేటా వ్యవస్థ లేదు. అనేక శాఖల వద్ద డేటా ఉన్నప్పటికీ? అది ఇంకా ఏకీకృతం కాలేదు” అని ఆయన పేర్కొన్నారు.పౌరులకు వివిధ సేవలను అందించడంలో మొదటి దశలో? ప్రభుత్వం ఇటీవల మెటా సహాయంతో వాట్సాప్ గవర్నెన్స్ ను ప్రారంభించింది. ప్రస్తుతం వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా 163 సేవలు అందుబాటులో ఉన్నాయని, భవిష్యత్తులో పౌరులకు అవసరమైన అన్ని సేవలు, వివిధ ధ్రువీకరణ పత్రాలు వాట్సాప్ ద్వారానే అందుబాటులోకి వస్తాయని భాస్కర్ వివరించారు.తదుపరి దశలో పౌరులు వారి ధృవీకరణ పత్రాలను డిజిలాకర్లలో భద్రపరిచే సదుపాయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తోందని భాస్కర్ తెలిపారు. డాక్యుమెంట్లను పొందడానికి వారు వాట్సాప్ ద్వారా చెల్లింపులు చేయవచ్చన్నారు. సురక్షితంగా వీటిని పొందే అవకాశం ఉంటుందన్నారు.ఈ సేవలను సమర్థవంతంగా అందించడానికి? శాఖల మధ్య వేగవంతమైన డేటా ఇంటిగ్రేషన్ కీలకమని ఆయన అభిప్రాయపడ్డారు. వాట్సాప్ ద్వారా పౌరులకు మూడు ప్రధాన సేవలను అందించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని చెప్పుకొచ్చారు.ప్రతి శాఖకు రెండు రోజుల్లో చీఫ్ డేటా టెక్నికల్ ఆఫీసర్ (సీడీటీవో)ను నియమించాలని ఐటీ కార్యదర్శి భాస్కర్ కాటంనేని కోరారు. ఆర్టీజీఎస్ డేటా లేక్ ద్వారా శాఖల వారీగా డేటాను పంచుకునే ప్రక్రియను వారంలోగా పూర్తి చేయాలని దిశానిర్దేశం చేశారు.

## ప్రతి గ్రామంలోనూ...తండేల్ కథే

శ్రీకాకుళం, ఫిబ్రవరి 10 శ్రీకాకుళం జిల్లా పేరు మార్మోగిపోతోంది. నాగచైతన్య హీరోగా నటించిన తండేల్ చిత్రం విడుదలైంది. సాయి పల్లవి హీరోయిన్ గా.. చందు మొండేటి దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమా హిట్ టాక్ అందుకుంది. శ్రీకాకుళం జిల్లా మత్స్యకారుల సమస్యలను ఇతివృత్తంగా చేసుకుని రూపొందించిన ఈ సినిమా ఆలోచింపజేసింది. ప్రత్యేకంగా శ్రీకాకుళం జిల్లాలో మత్స్యకారుల వెతలను తెలియజెప్పింది. 2018లో పాక్ బందీలుగా మారిన శ్రీకాకుళం మత్స్యకారుల జీవిత గాధను సినిమాగా తెరకెక్కించారు. అయితే శ్రీకాకుళం జిల్లాలో మత్స్యకారులు స్థానికంగా ఉపాధి దొరకక.. వేట గిట్టుబాటు కాక సుదూర ప్రాంతాలకు వెళ్లి ఇబ్బందులు పడుతున్న వైనాన్ని చాటి చెప్పింది ఈ చిత్రం.193 కిలోమీటర్ల తీర ప్రాంతం సిక్కోలు సొంతం. ఏపీవ్యాప్తంగా 1000 కిలోమీటర్ల తీర ప్రాంతం ఉండగా.. అందులో ఎక్కువ భాగం శ్రీకాకుళం జిల్లాలోనే ఉంది. రణస్థలం మండలం ధోని పేట నుంచి ఇచ్చాపురం మండలం డుంకూరు వరకు తీరం విస్తరించి ఉంది. దాదాపు 11 మండలాల్లో తీర ప్రాంతం ఉండగా.. తీరంలో 104 మత్స్యకార గ్రామాలు ఉన్నాయి. 2 లక్షల మంది మత్స్యకార జనాభా ఉన్నారు. కానీ స్థానికంగా వేట సాగించలేని మత్స్యకారులు వలస బాట పడుతున్నారు. కేవలం 50 సంవత్సరాలు పైబడిన వారు మాత్రమే స్థానికంగా వేట సాగిస్తున్నారు. అది కూడా అతి కష్టం మీద.అయితే తీర ప్రాంతంలోఉన్న ప్రతి గ్రామంలో మత్స్యకార యువత ఉపాధి బాట పడుతుంటారు. గుజరాత్ లోని వీరావల్ ప్రాంతం తో పాటు ఇతర ప్రాంతాలకు వెళుతుంటారు. ప్రతి సంవత్సరం ఆగస్టులో ఊరి నుంచి బయలుదేరుతారు. తిరిగి మార్చి నెలలో స్వగ్రామాలకు చేరుకుంటారు.

# నిర్బంధ తరలింపు దేశానికి మచ్చ!

దక్షిణాఫ్రికా నుంచి మహాత్మా గాంధీ భారత్‌కు 1915లో తిరిగి వచ్చిన సందర్భంగా నిర్వహిస్తుండే 'ప్రవాసీ భారతీయ దివస్' కార్యక్రమంలో ప్రధానులు విదేశాల్లోని భారత సంతతి వ్యక్తులు (పిఐఒలు), ప్రవాస భారతీయులు (ఎన్‌ఆర్‌ఐలు)ను ఉద్దేశించి చేసిన ప్రసంగాల్లో వారిని భారతమాత రాయబారులని అభివర్ణించారు. వారు భారత సంస్కృతికి, నాగరికతకు ప్రాతినిధ్యం వహిస్తుంటారు. విదేశాల్లోని భారతీయులు 'భారత దేశ దూతలు' అని ప్రధాని నరేంద్ర మోడీ క్రితం నెల భువనేశ్వర్‌లో ప్రవాసీ భారతీయుల సమావేశంలో చెప్పారు. యునైటెడ్ స్టేట్స్ (యుఎస్)లో అక్రమంగా ప్రవేశించారనే ఆరోపణకు గురైన, స్వదేశానికి తిరుగు ప్రయాణం కావలసి వచ్చిన, యుఎస్ సైనిక విమానంలో పంపిన భారత వలసవాదులు మరొక విధంగా రాయబారులు. భారత ప్రతిభ, వ్యాపారం, సంస్కృతి లేదా నాగరికత గురించి కాకుండా అవకాశాల లేమి, ఏదో విధమైన వివక్షకు గురికావడం, దేశంలో నివసించలేక అక్రమ వలస ఇక్కట్లకు లోనుకావడం గురించి ప్రపంచానికి వారు గుర్తు చేస్తుంటారు. మానవ హక్కులు, వ్యక్తిగత స్వేచ్ఛకోసం వారి ఆందోళన కారణంగాను, విదేశాల్లో భారతీయ శ్రామికులకు అధ్వాన చెల్లింపుల దుస్థితి దృష్ట్యాను ఐరోపా కాలనీలకు భారతీయ శ్రామికుల నిర్బంధ తరలింపుపై జాతీయోద్యమ నాయకత్వం సరైన దృష్టి పెట్టకపోవడం భారతమాత ముఖంపై నల్లని మచ్చ. జాతీయవాద నాయకత్వం నుంచి ఒత్తిడితో బ్రిటిష్ ఇండియా ప్రభుత్వం 1915 లో లండన్‌లో సామ్రాజ్యవాద ప్రభుత్వానికి ఒక వినతిపత్రం అందజేసింది: 'కాంట్రాక్ట్ కూలీల వలస వల్ల కలిగే ఆర్థిక ప్రయోజనం ఏమేరకు ఉన్నప్పటికీ, ఆ ప్రశ్న రాజకీయ అంశం ఏమిటం భారత్‌లో బ్రిటిష్ పాలన శ్రేయస్సు తమ మనస్సులో ఉన్నవారు ఎవరైనా దానిని అలక్ష్యం చేయజాలరు.. మధ్యేవాదం, తీవ్ర దృక్పథం ఉన్న భారతీయ రాజకీయ నాయకులు ఈ వ్యవస్థ ఉనికిని బానిసత్వంగా పేర్కొనడానికి వెనుకాడరు.

బ్రిటిష వలసవాద సామ్రాజ్యం దృష్టిలో వారి మొత్తం జాతికి బానిస ముద్ర వేస్తారు.' ఇప్పటి అక్రమ వలసదారుల ప్రతిపత్తి అనేక విధాలుగా 19వ, 20వ శతాబ్దాల కాంట్రాక్ట్ కూలీలకు భిన్నమైనది ఏమీ కాదు. 20వ శతాబ్దపు కాంట్రాక్ట్ కూలీల మునిమనవళ్లు, మనవరాళ్లను భారత మాత విదేశీ ప్రతినిధులుగా భారత్‌లో ఇప్పుడు సన్మానించవచ్చు, కానీ, ఇప్పుడు అక్రమంగా వలస వెళుతున్న భారత మాత పిల్లలు అనేక మంది బ్రిటిష్ ఇండియా నిరుపేదలను బానిసలుగా మార్చినవారి కన్నా భిన్నమైనవారు ఏమీ కాదు. చట్టబద్ధమైన వలసదారులను అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థల వృద్ధికి దోహదకారులుగా స్వాగతిస్తున్నారు. వారు తమతో మానవ వనరులు లేదా ఆర్థిక మూలధనం తీసుకువస్తుంటారు కనుక వారిని స్వాగతిస్తున్నారు. అక్రమ వలసదారులకు ఆఫర్ చేసేందుకు వారి వేతన కూలీ మాత్రమే ఉంటుంది. వారిద్దరికీ ఆతిథ్య ఆర్థిక వ్యవస్థకు సమకూర్చే సత్తా ఉంటుంది. వారిద్దరు స్థానికులనుంచి ఉద్యోగాలను లాక్కోగలరు. అయినప్పటికీ అభివృద్ధి చెందిన దేశాలు చట్టబద్ధమైన వలసను, అక్రమ వలసను వేర్వేరుగా పరిగణిస్తుంటాయి. జనాభా శాస్త్రాలు సాంఘిక దృక్పథాల పాత్రనే పోషిస్తుంటాయి. మరొక వైపు అక్రమ వలసదారులను ఆతిథ్య దేశం, స్వదేశం రెండింటిలో హీనంగా పరిగణిస్తుంటారు. ఆతిథ్య దేశంలో వారిని సంపదగా కాకుండా, ఒక రుణభారంగా చూస్తుంటారు. స్వదేశంలో వారిని సిగ్గుమాలినవారిగా చూస్తుంటారు, వారు దేశానికి అపఖ్యాతి తెచ్చేవారిగా భావించడం అందుకు కారణం. యుఎస్ అధికారులు అక్రమ వలసదారులుగా గుర్తించినవారి సంఖ్యపైన, తిరిగి పంపినవారి సంఖ్యపైన ప్రస్తుతం మీడియా దృష్టి కేంద్రీకరించింది. గత కొవిడ్ అనంతర ఐదు సంవత్సరాల్లో యుఎస్ కస్టమ్స్, సరిహద్దు రక్షణ సంస్థ అక్రమంగా యుఎస్‌లోకి ప్రవేశించే యత్నం చేసిన లక్షా 70 వేల మంది భారతీయ వలసదారులను నిర్బంధించింది.

ఈ సందర్భంగా ఆసక్తికరమైనది ఏమిటంటే, అటువంటి అక్రమ వలసదారుల్లో అధిక సంఖ్యాకులు బాగా అభివృద్ధి చెందిన గుజరాత్, పంజాబ్ రాష్ట్రాలకు చెందినవారని తెలుస్తోంది. ఆ రెండు రాష్ట్రాల్లో గణనీయ సంఖ్యలో విదేశాల్లో గుజరాతీలు, పంజాబీలు ఉండడం బంధుత్వాల సాయంతో వలస వెళ్లాలనే మోజుకు, అక్కడ జయప్రదం కావచ్చనే ఆశ ఒక కారణంగా ఉంటున్నది. అయితే, అభివృద్ధి చెందిన రాష్ట్రాల్లో తగిన అవకాశాలు లేకపోవడం కూడా అక్రమ వలసదారుల తెగింపునకు దోహదం చేస్తోంది. అక్రమ వలసదారులను బలవంతంగా తిప్పి పంపించిన వార్త భారతీయుల వలసకు గల ద్వంద్వత్వాన్ని సూచిస్తున్నది. భారత ప్రతిభావంతులను, సంపన్నులను ప్రపంచవ్యాప్తంగా స్వాగతిస్తున్నారు, వారు ఆనందంగా దేశం వీడి వెళుతున్నారు. అయితే, భారత్‌లో ఒత్తిడికి లోనవుతున్నవారిని, తెగిస్తున్నవారిని అంతకంతకు నిరాకరిస్తున్నారు, డొనాల్డ్ ట్రంప్ కూడా ఆ అంతరం చూపుతున్నారు. భారత్‌లో తెగిస్తున్నవారికి ద్వారాలు మూసివేస్తూ, ప్రతిభావంతులకు బాహాటంగా అవకాశాలు కల్పించాలని అనుకుంటున్నానని ట్రంప్ చెప్పారు. ఒక వైపు దిక్కుతోచనివారి అక్రమంగా వలస వెళ్లేందుకు ప్రయత్నిస్తుండగా, మరొక వైపు సంపన్నులు అధిక సంఖ్యలో విలాస జీవనం అన్వేషణలో భారత్‌ను వీడి వెళుతున్నారు. 'మదుపు ద్వారా' నివాసాన్ని, విదేశీ పౌరసత్వాన్ని సంపాదించే క్లయింట్లకు సాయం చేసే 'ప్రపంచ పౌరుల సంస్థ'గా తనను అభివర్ణించుకునే సంస్థ హెన్లీ అండ్ పార్ట్‌నర్స్ 2022లో 6500 మంది సంపన్న భారతీయులు, 2024లో 4300 మంది వేతనం లభించే వలసను కోరుకున్నారని వెల్లడించింది. అభివృద్ధి చెందిన అనేక ఆర్థిక వ్యవస్థలు ఒక ధరకు పౌరసత్వాన్ని ఇవ్వజూపుతున్నాయి. అంతకంతకు అధిక సంఖ్యలో భారతీయులు ఆ ధర చెల్లించేందుకు సుముఖంగా ఉంటున్నారు. 2024 ఆగస్టులో పార్లమెంట్‌లో ఒక ప్రశ్నకు విదేశాంగ శాఖ సహాయ మంత్రి కీర్తివర్ధన్ సింగ్ సమాధానం ఇస్తూ, 2,25,260 మంది భారతీయులు 2022 లోను, 2,16,219 మంది 2023లోను 'తమ భారతీయ పౌరసత్వాన్ని త్యజించారు' అని వెల్లడించారు. మొత్తంగా 18,80,559 మంది భారతీయులు 2011 -23 కాలంలో తమ పౌరసత్వాన్ని వదులుకున్నారు.

ఇక చివరగా చూస్తే, సహజ పరిణామంగా ఉన్న సీమాంతర వలసను 20వ శతాబ్దంలో మాత్రమే చట్టవిరుద్ధమైనదిగా పరిగణించారు. జీవనోపాధి, అవకాశాల అన్వేషణలో మనుషులు కాలక్రమేణా తరలివెళ్లారు. 'శ్వేతజాతి అమెరికన్' జనాభాలో అత్యధిక భాగం యూరప్ నిరుపేదలు, నిరాశాజీవులతో కూడుకున్నదే కానీ యూరోపియన్ ఉన్నత వర్గాలు కాదు. యుఎస్‌కు యూరోపియన్ ఉన్నత వర్గాల వలస 20వ శతాబ్దపు పరిణామం. అది యుద్ధాల మధ్య కాలంలో మొదలై, ఆ తరువాత పెరిగింది. అట్లాంటిక్ మీదుగా నౌకల్లో దాటి యుఎస్‌లోకి ప్రవేశించినవారు యూరప్ బడుగు వర్గాలు, నిరాశాజీవులు. మెరుగైన, స్వేచ్ఛాయుత జీవితం కోరుకుంటున్న అటువంటి వ్యక్తులకు ద్వారాలు తెరచిన అమెరికా ఇప్పుడు ప్రపంచంలోని బడుగు వర్గాల ప్రవేశాన్ని అడ్డుకుంటున్నది. స్వదేశానికి తిరిగి వచ్చిన తరువాత ఈ 'అక్రమ' వలసదారులు తాము నిరాశతో వదలివెళ్లిన సమాజాన్ని ఎలా చూస్తారు? 'అవకాశవాద భూమి'కి వెళ్లి, నామమాత్ర అవకాశాలు కల్పిస్తున్న ప్రదేశానికి తిరిగి రావలసివచ్చిన వారికి జీవితం ఏవిధంగా ఉండబోతోంది? తిరిగి వచ్చినవారి పట్ల, వెనుకకు పంపినవారి పట్ల మనం ఏవిధంగా స్పందిస్తాం? పిఐఒ, ఎన్‌ఆర్‌ఐ, రిసి సునాక్‌లు, సత్యనాదెళ్లలు, అజయ్ బంగాలకు ఎంతో గౌరవంగా, ఆడంబరంగా స్వదేశంలో స్వాగతం లభించిం ది. ఇతర ప్రవాసులను మనం ఎలా స్వీకరించాలి?

# కిరణ్ రాయల్ కు జనసేన షాక్

తిరుపతి, ఫిబ్రవరి 10, తిరుపతి జనసేన ఇన్ ఛార్జ్ కిరణ్ రాయల్ పై గత కొన్ని రోజులుగా పలు ఆరోపణలు వచ్చాయి. కిరణ్ రాయల్ పై వ్యక్తిగత ఆరోపణల నేపథ్యంలో జనసేన అధిష్టానం స్పందించింది. ఈ ఆరోపణలపై క్షుణ్ణమైన విచారణ జరిపి నిర్ణయం తీసుకునే వరకు కిరణ్ రాయల్ ను పార్టీ కార్యక్రమాల నుంచి దూరం ఉండాలని జనసేన పార్టీ ఆదేశించింది. కొన్ని రోజులుగా కిరణ్ రాయల్ మీద మీడియాలో చోటు చేసుకున్న ఆరోపణలపై క్షుణ్ణమైన పరిశీలన చేయాలని జనసేన అధినేత పవన్ కల్యాణ్ పార్టీ కాన్ ఫ్లిక్ట్ కమిటీని ఆదేశించారు. అందువల్ల పార్టీ ఆదేశాలు వెలువడే వరకు జనసేన కార్యక్రమాలకు దూరంగా ఉండాలని నిర్ణయించింది. ప్రజలకు ఉపయోగపడే విషయాలపై దృష్టి సారించాలని, సమాజానికి ప్రయోజనంలేని వ్యక్తిగతమైన విషయాలను పక్కకు పెట్టాలని జన సైనికులు, వీర మహిళలు, నాయకులకు పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. చట్టానికి ఎవరూ అతీతులు కాదని, చట్టం తన పని తాను చేస్తుందని పేర్కొన్నారు. ఈ మేరకు జనసేన కేంద్ర కార్యాలయం నుంచి ఓ ప్రకటన వెలువడింది. గతంలో వైసీపీ నేత రోజా ఫిర్యాదుతో కేసులు పెట్టి తనను అరెస్టు చేసి ఫోన్లు స్వాధీనం చేసుకున్నారని కిరణ్ రాయల్ తెలిపారు. ఆ ఫోన్లలో ఉన్న సమాచారాన్ని చోరీ చేశారని, ఆ డేటాతో ఇప్పుడు బ్లాక్ మెయిల్ చేస్తున్నారని ఆరోపించారు. మహిళను అడ్డం పెట్టుకుని చేస్తున్న రాజకీయానికి భయపడేది లేదని కిరణ్ రాయల్ అన్నారు. తిరుపతిలో జనసేన పార్టీ ఇన్ ఛార్జ్ కిరణ్ రాయల్ ఇంటి వద్ద వైసీపీ మహిళా విభాగం ఆందోళన చేసింది. కిరణ్ రాయల్ ను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఆడవాళ్ల జీవితాలతో పరాచకాలు ఆడుతున్న కిరణ్ రాయల్ పై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు.

అసలేం జరిగిందంటే

తిరుపతి జనసేన ఇన్ ఛార్జ్ కిరణ్ రాయల్‌పై వీడియోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతూ వైరల్ అవుతుంది. తనను బెదిరించి, మోసం చేసి రూ.కోటికి పైగా నగదు, బంగారం కిరణ్ రాయల్ కాజేశాడని, అందుకే తాను ఆత్మహత్య చేసుకుంటానని మహిళ వీడియో విడుదల చేసింది. అనంతరం ఆ మహిళతో సన్నిహితంగా ఉన్న వీడియో విడుదల అయింది. అలాగే ఆ మహిళకు కిరణ్ రాయల్ ఫోన్ చేసి బెదిరించిన ఆడియో క్లిప్ కూడా బయటకు వచ్చింది. దీంతో ఈ రెండు వీడియోలు, ఆడియో క్లిప్ సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతుంది. అయితే తనపై వైసీపీ దుష్ప్రచారం చేస్తోందని కిరణ్ రాయల్ ఖండించారు. కిరణ్ రాయల్‌ను నమ్మి మోసం పోయానని తిరుపతికి బైరాగపట్టడుగుకు చెందిన ఓ మహిళ వీడియోలో పేర్కొంది. అప్పులు చేసి పలుసార్లు రూ.1.20 కోట్ల వరకు కిరణ్ రాయల్‌కు అప్పు ఇచ్చానని తెలిపింది. అలాగే 25 సవర్ల బంగారం కూడా ఇచ్చానని పేర్కొంది. అయితే కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే ఇచ్చినదానికి రెండింతలు ఇస్తానని చెప్పాడని పేర్కొంది. తన పిల్లలను చంపుతానని బెదిరించి, కేవలం రూ.30 లక్షలకు చెక్కులు బాండ్లు రాయించారని మహిళ తెలిపింది. తన వద్ద ఉన్న వీడియో రికార్డు తీసుకున్నాడని, అయితే తన వద్ద అన్ని ఆధారాలు ఉన్నాయని పేర్కొంది. అప్పులు ఎక్కువైపోయాయని, పిల్లలకు సమాధానం చెప్పలేకపోతున్నానని, ఇక బతకలేనని తెలిపింది. కిరణ్ రాయల్ వల్లే తాను ఆత్మహత్య చేసుకుంటున్నానని, తాను చనిపోయిన తరువాత అయినా ఆ డబ్బులు తన పిల్లలకు చెందాలని కోరింది. అయితే కిరణ్ రాయల్‌ను తనకు రావల్సిన డబ్బులు అడిగితే, ఆయన తనపై బెదిరింపులకు దిగాడని తెలిపింది. అందుకే వీడియో విడుదల చేసి ఆత్మహత్యకు పాల్పడుతున్నట్లు పేర్కొంది. ఈ వీడియో శనివారం సామాజిక మాధ్యమాల్లోకి వచ్చింది. మహిళా ఆత్మహత్యాయత్నం చేసుకుని వేలూరు సీఎంసీ ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది.

వీడియో బయటకు రాగానే కిరణ్ రాయల్ బాధిత మహిళకు ఫోన్ చేసి బెదిరించారని ఆరోపణలు వస్తున్నాయి. ఆమెను నానా బూతులు తిడుతూ నిన్ను ఏం చేస్తానో అని బెదిరించారని ఓ ఆడియో వైరల్ అవుతోంది. మర్డర్ చేసి జైలుకు పోయి 40 రోజుల్లో బెయిల్ తీసుకుని బయటకు వస్తానని బెదిరించారని మహిళ ఆరోపించారు. ఈ బెదిరింపులకు సంబంధించిన ఆడియో క్లిప్‌ను మహిళ విడుదల చేసింది. ఇప్పుడు ఈ ఆడియో క్లిప్ కూడా సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతోంది. ఈ వివాదంపై స్పందించిన జనసేన నేత కిరణ్ రాయల్ తనపై వైసీపీ నేతలు దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. క్రిమినల్ లేడీతో నిరాధార ఆరోపణలు చేయించారని, తనకు ఆ మహిళ రూ.1.20 కోట్లు ఇచ్చినట్లు ఆధారాలులేవని అన్నారు. వైసీపీ ఆడుతున్న చిల్లర రాజకీయం ఇదని, భూమన అభినయరెడ్డి ఇలా చేయిస్తున్నారని విమర్శించారుఇది ఇలా ఉండగా తాజాగా బాధిత మహిళతో సన్నిహితంగా ఉన్న వీడియో బయటపడింది. దీంతో ఈ అంశంపై చర్చోప చర్చలు జరుగుతున్నాయి. మహిళా సంఘాలు ఎంట్రీ ఇచ్చాయి. ఆయన ఇంటి ముందు ఆందోళనకు దిగాయి. ఐద్వా తిరుపతి జిల్లా కార్యదర్శి సాయిలక్ష్మి మాట్లాడుతూ బాధిత మహిళలకు న్యాయం చేయాలని, పవన్ కల్యాణ్ ఈ అంశాన్ని చాలా తీవ్రంగా పరిగణించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు.

# పల్నాడులో పొలిటికల్ హీట్

గుంటూరు, ఫిబ్రవరి 10, పల్నాడు జిల్లాలో రాజకీయం హీటెక్కింది. చిలకలూరిపేటలో ఇద్దరు మాజీ మంత్రుల మధ్య మాటల యుద్ధం మొదలైంది. టీడీపీ సీనియర్ నేత, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ప్రోద్బలంతో తనపై అక్రమంగా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టారని మాజీ మంత్రి, వైసీపీ నేత విడదల రజిని ఫైర్ అయ్యారు. తాను మరో 30 ఏళ్లు రాజకీయాల్లో ఉంటానని ప్రత్తిపాటి ఎక్కడ దాక్కున్నా బయటకు లాక్కొస్తానని స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. మాజీమంత్రి విడదల రజినిపై ఎస్సీ, ఎస్టీ వేధింపుల కేసు నమోదు చేశారు పోలీసులు. విడదల రజినికి పీఏలుగా పనిచేసిన జయ ఫణీంద్ర, రామకృష్ణ, చిలకలూరిపేట అర్బన్ సీఐ వి.సూర్యనారాయణపై కూడా కేసు నమోదు చేశారు. చిలకలూరిపేటకు చెందిన టీడీపీ దళిత నాయకుడు పిల్లి కోటి 2019లో విడదల రజినిపై సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. రజిని చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని పోస్టులు పెట్టారు. అందుకుగాను పిల్లి కోటిని 5 రోజులు పాటు చిలకలూరిపేట అర్బన్ పోలీస్ స్టేషన్‌లో పెట్టి చిత్రహింసలకు గురిచేశారని ఆరోపణలు ఉన్నాయి.

ఈ ఘటనపై పిల్లి కోటి ఫిర్యాదుతో పోలీసులకు తాజాగా కేసు నమోదు చేశారు. తనపై, తన కుటుంబ సభ్యులపై అక్రమంగా కేసులు పెట్టారని మాజీ మంత్రి విడదల రజిని ఫైర్ అయ్యారు. చిలకలూరిపేటలో శనివారం మీడియాతో మాట్లాడుతూ... ప్రత్తిపాటి పుల్లారావు ఒక అందమైన కట్టు కథ తనపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టించారని ఆరోపించారు. 80 ఏళ్ల పైబడిన తన మామగారిపై, ఎక్కడో విదేశాల్లో ఉంటున్న తన మరిదిపై అక్రమ కేసులు పెట్టించారన్నారు. అక్రమ కేసులు పెట్టించి తన కుటుంబంపై కక్ష సాధిస్తున్నారని మండిపడ్డారు."పుల్లారావు గుర్తుపెట్టుకో, నీకు కూడా కుటుంబం ఉంది. మళ్లీ వైసీపీ అధికారంలోకి వస్తుంది. నేను ఇంకా 30-40 ఏళ్ల వరకు రాజకీయాల్లో ఉంటా. నువ్వు ఎక్కడికి పారిపోయినా, నువ్వెక్కడ దాక్కున్నా కచ్చితంగా నిన్ను లాక్కురావడం ఖాయం. ఆ రోజు వడ్డీతో సహా చెల్లిస్తాను. నా కుటుంబం జోలికి వచ్చినా, మా కార్యకర్తలు, నాయకులు జోలికి వచ్చినా సహించిలేదు. 2019లో జరిగిన ఘటనకు అందమైన కట్టు కథ అల్లి నాపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయించారు. హైకోర్టు నమోదు చేయమన్నదని చెబుతూ తప్పుడు ప్రచారం చేయిస్తున్నారు"- విడదల రజిని పాలనలో అభివృద్ధిపై దృష్టి పెడితే, ఎన్డీయే ప్రభుత్వంలో పుల్లారావు అరాచకంపై దృష్టి పెట్టారని మాజీ మంత్రి రజిని విమర్శించారు. అధికారంలో ఉన్నామని ఎగిరెగిరి పడుతున్న టీడీపీ నాయకులు, అధికారులు గుర్తుపెట్టుకోండని వార్నింగ్ ఇచ్చారు. అక్రమ కేసులు పెట్టి వైసీపీ నేతలను జైలుకు పంపిస్తే కచ్చితంగా దానికి అదే స్థాయిలో రియాక్షన్ ఉంటుందని హెచ్చరించారు.

కూటమి సర్కార్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి చిలకలూరిపేటలో పేకాట, అక్రమ మైనింగ్, సెటిల్మెంట్లు, అన్యాయాలు అక్రమాలకు కేరాఫ్ అడ్రస్ గా మారిందని విడదల రజిని ఆరోపించారు. మాజీ మంత్రి విడదల రజిని వ్యాఖ్యలపై మాజీ మంత్రి, చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు కౌంటర్ ఇచ్చారు.

విడదల రజిని చిలకలూరిపేటలో అరాచకాలు చేసి ఎన్నికల్లో గుంటూరుకు పారిపోయారన్నారు. ఇప్పుడు మళ్లీ దిక్కుతోచని స్థితిలో చిలకలూరిపేటకి వచ్చారని ఎద్దేవా చేశారు. చిలకలూరిపేటలో తన అనుచరులతో లెక్కలేనన్ని అవినీతి పనులు చేయించి గుంటూరు పారిపోయిన విషయం తెలిసిందే అన్నారు. గత ఎన్నికల్లో నమ్మి ఓటేసిన చిలకలూరిపేట వాసులను పూర్తిగా నాశనం చేశారన్నారు. ఈ 7 నెలలు ఎక్కడ దాక్కున్నారని ప్రశ్ని?ంచారు. విడదల రజిని అరాచకాలు మొత్తం బయటకు తీసి, తిన్నదంతా కక్కిస్తామని పుల్లారావు అన్నారు."చిలకలూరిపేటకు, బీసీలకు రజిని తీరని అన్యాయం చేశారు. ఐదేళ్లకే దిక్కులేని రజినికి 30 ఏళ్ల రాజకీయం సాధ్యమేనా. అన్నేసి ఏళ్లు రజిని అసలు రాజకీయాల్లో ఉంటారా? ఓట్లేసిన చిలకలూరి ప్రజలను మోసం చేశావు.

నమ్ముకుని పనిచేసిన నాయకుల్ని నట్టేట ముంచావు. 2019 ఎన్నికల్లో నాన్న, బాబాయ్ అని పిలిచి మోసం చేసి గుంటూరు పారిపోయావు. మళ్లీ ఇప్పుడు ఒక బీసీ, ఒక మహిళను అంటూ మాట్లాడుతున్నావు. నువ్వు అసలు మహిళవేనా?" అంటూ ప్రత్తిపాటి పుల్లారావు ఘాటు వ్యాఖ్యలుచేశారు.

# టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తలోదారి

విశాఖపట్టణం, ఫిబ్రవరి 10, ఉమ్మడి ఉత్తరాంధ్ర జిల్లాల (విశాఖపట్నం, విజయనగం, శ్రీకాకుళం) ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల వేడి.. రోజు రోజుకు పెరుగుతోంది. అయితే రాజకీయ పార్టీలు డైరెక్ట్‌గా పోటీ చేయటం లేదు. కానీ అభ్యర్థులకు మద్దతు ప్రకటించాయి. అధికార టీడీపీ, బీజేపీలు అభ్యర్థులకు మద్దతు ప్రకటించగా, వైసీపీ, జనసేన మాత్రం ఇంకా ఎటువంటి ప్రకటన చేయలేదు. టీడీపీ, బీజేపీ అభ్యర్థులకు మద్ధతు ప్రకటించడంతో.. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో రాజకీయ వేడి మొదలైంది. ఈ ఎన్నికల్లో కూటమి నేతల మధ్య విభేదాలు భగ్గుమన్నాయి. పార్టీలకు సంబంధం లేకుండా జరిగే ఈ ఎన్నికల్లో.. టీడీపీ, బీజేపీ చెరో అభ్యర్థికి మద్దతు ప్రకటించాయి. దీంతో కూటమి శ్రేణుల్లో అయోమయం నెలకొంది. ఏపీటీఎఫ్‌కు చెందిన పాకలపాటి రఘువర్మ నామినేషన్ కార్యక్రమంలో టీడీపీ ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి పాల్గొన్నారు. కూటమి పార్టీలన్నీ రఘువర్మకు మద్దతుగా ఉన్నాయని ఆయన మీడియాకు తెలిపారు. ఆయనను గెలుపించడానికి టీడీపీ, బీజేపీ, జనసేన శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. టీడీపీ ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి ప్రకటనకు విరుద్ధంగా.. బీజేపీ మాజీ ఎమ్మెల్సీ పీవీఎన్ మాధవ్ మరో అభ్యర్థికి మద్దతు ఉంటుందని ప్రకటించారు. పీఆర్‌టీయూకు చెందిన గాదె శ్రీనివాసులనాయుడుకు బీజేపీ మద్దతు ప్రకటించింది. మాధవ్ ఒక అడుగు ముందుకేసి.. ఉపాధ్యాయ సంఘాల నేతలతో, ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. తమ మద్దతు గాదె శ్రీనివాసులనాయుడికే ఉంటుందని తేల్చి చెప్పారు. ఆయన విజయానికి ఉత్తరాంధ్రలోని అన్ని జిల్లాల్లో సమావేశాలు నిర్వహిస్తామని ప్రకటించారు. పాకలపాటి రఘువర్మకు కూటమి పార్టీల మద్దతు ఉందని ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి ప్రకటించడాన్ని మాధవ్ ఖండించారు. దీనిపై కూటమి ప్రభుత్వం ఎలాంటి ఆలోచన చేయలేదని ఆయన స్పష్టం చేశారు. దీంతో కూటమిలో ఎమ్మెల్సీ ఎన్నికలు చిచ్చు పెట్టాయని పలువురు అభిప్రాయ పడుతున్నారు. టీడీపీ, బీజేపీ తలోదారి ఎంచుకోవడంతో ఎటువైపు ఉండాలో తేల్చుకోలేని పరిస్థితుల్లో జనసేన ఉందని రాజకీయ నేతలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ప్రతిపక్ష వైసీపీ ఎవరికి మద్దతు ఇస్తుందోనని ఉత్కంఠ నెలకొంది. ఎందుకంటే ఇప్పటి వరకు ఆ పార్టీ ప్రత్యక్షంగాని, పరోక్షంగా ఏ అభ్యర్థికి మద్దతు ప్రకటించలేదు. వైసీపీ ఎవరికీ ప్రత్యక్షంగా ప్రకటించకపోవచ్చని ఆ పార్టీ వర్గాలు తెలిపాయి. పరోక్షంగా ఎవరికో ఒకరికి మద్దతు ఇస్తుందని పేర్కొన్నాయి. దీంతో వైసీపీ, జనసేన మద్దతుపై త్వరలో ఒక స్పష్టత వచ్చే అవకాశం ఉంది. ఉపాధ్యాయ సంఘాల మద్దతుతో పీడీఎఫ్ అభ్యర్థిగా కె.విజయగౌరి పోటీ చేస్తున్నారు. ఆమెకు ఉపాధ్యాయ, లెక్చరర్ సంఘాల నుంచి మద్దతు ఉంది. గత ఎన్నికల్లో పీడీఎఫ్ మద్దతుతో పాకలపాటి రఘువర్మ పోటీ చేసి గెలుపొందారు. ఈసారి పీడీఎఫ్ కె.విజయగౌరిని బరిలోకి దింపింది. ప్రధానంగా కె.విజయగౌరి, పాకలపాటి రఘువర్మ, గాదె శ్రీనివాసుల నాయుడు మధ్యే పోటీ నెలకొంది. ఫిబ్రవరి 10తో నామినేషన్ల దాఖలకు గడువు ముగియనుంది. ఫిబ్రవరి 11న నామినేషన్ల పరిశీలన చేస్తారు. ఫిబ్రవరి 13 వరకు నామినేషన్ల ఉపసంహరణకు గుడువు ఉంది. ఫిబ్రవరి 27 (గురువారం) ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగుతుంది. మార్చి 3వ తేదీన ఓట్ల లెక్కింపు జరగనుంది. దీంతో అభ్యర్థులు భవితవ్యం తేలనుంది.

# జగనన్న కాలనీలపై మళ్లీ సర్వే

నెల్లూరు, ఫిబ్రవరి 10 ఏపీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. వైసిపి హయాంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను పున: సమీక్షిస్తోంది. అందులో భాగంగా సంక్షేమ పథకాల్లో అనర్హులను ఏరివేతకు రంగం సిద్ధం చేసింది. ఇప్పటికే పింఛన్లలో అనర్హులను తొలగిస్తూ వస్తోంది. ప్రతి నెల అందించే పింఛన్ లబ్ధిదారులు తగ్గుముఖం పడుతూ వస్తున్నారు. ఇప్పుడు వైసిపి హయాంలో ఇంటి పట్టాల్లో బినామీలను బయటకు తీసే పనిలో పడింది. అటువంటి వారి ఇళ్ల పట్టాలను రద్దు చేసేందుకు నిర్ణయించింది. దీంతో లబ్ధిదారుల్లో ఒక రకమైన ఆందోళన ప్రారంభమైంది. ముఖ్యంగా అనర్హులు భయపడుతున్నారు. గత వైసిపి (ప్రభుత్వ హయాంలో పెద్ద ఎత్తున ఇళ్ల పట్టాలు అందించారు. జగనన్న కాలనీ లేఅవుట్ల పేరిట లబ్ధిదారులకు సెంటున్నర స్థలం అందించారు. అయితే చాలా చోట్ల నివాసయోగ్యం కానీ ప్రాంతాల్లో పట్టాలు అందించినట్లు అప్పట్లో ఆరోపణలు వినిపించాయి. అప్పట్లో ఊరికి దూరంగా, స్మశాన వాటికల వద్ద వైసీపీకి చెందిన వారి భూములను కొనుగోలు చేసి ఇళ్లపట్టాలుగా అందించినట్లు విమర్శలు వచ్చాయి. ఇందులో పెద్ద మొత్తంలో వైసీపీ నేతలకు లబ్ధి చేకూరినట్లు కూడా ఆరోపణలు ఉన్నాయి. స్థానిక వైసీపీ నేతలు బినామీలుగా మారి పట్టాలు అందుకున్నట్లు కొన్ని ప్రాంతాల్లో ప్రచారం నడిచింది. అయితే ఇటువంటి చోట్ల చాలామంది లబ్ధిదారులు ఇళ్లు కట్టలేదు. నివాసయోగ్యం కానీ ప్రాంతాలుగా పరిగణించి చాలామంది ముందుకు రాలేదు. దీంతో ఈ కాలనీ లేఅవుట్లు వృధాగా ఉన్నాయి. జగనన్న కాలనీ లేఅవుట్లను( ఇటీవల ప్రభుత్వం పేరు మార్చింది. ఈ నేపథ్యంలో అనర్హులకు సంబంధించి ఇళ్ల పట్టాలను రద్దు చేసింది. దీనిపై అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఈ ప్రక్రియను 15 రోజుల్లో పూర్తి చేయాలని స్పష్టం చేసింది. ఇందుకుగాను నిర్దిష్టమైన మార్గదర్శకాలు జారీచేసింది. అప్పట్లో చాలామంది అనర్హుల సైతం పట్టాలు పొందారు అన్నది ప్రధాన ఆరోపణ. గ్రామీణ ప్రాంతాల కంటే నగరాలు, పట్టణాల చెంతన భూముల ధరలు ఎక్కువగా ఉన్న చోట్ల అనర్హులు పట్టాలు పొందినట్లు ప్రభుత్వం గుర్తించింది. కూటమి అధికారంలోకి రాగానే దీనిపై పెద్ద ఎత్తున ఫిర్యాదులు వచ్చాయి. దీంతో ఫుల్ ఫోకస్ పెట్టింది ప్రభుత్వం. వాస్తవం అని తేలడంతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అనర్హులను తేల్చే పనిలో పడింది. అందుకే అధికారులకు నిర్దిష్టమైన ఆదేశాలు జారీ చేసింది. అయితే లబ్ధిదారులకు సంబంధించిన సర్వే ప్రారంభం కానుంది. లబ్ధిదారులకు కారు ఉందా? కుటుంబంలో ఎక్కువమంది పట్టాలు పొందారా? అనే కోణంలో అధికారులు వివరాలు సేకరించనున్నారు. వైసిపి ప్రభుత్వ హయాంలో సుమారు 22.80 లక్షల మందికి ఇంటి స్థలాలు మంజూరు చేయగా.. సుమారు 7 లక్షల మంది అనర్హులు ఉన్నట్లు సమాచారం. అధికారుల విచారణ ప్రక్రియ పూర్తయితే కానీ పట్టాల పంపిణీలో అనర్హులకు చోటు దక్కిందా? లేదా? అన్నది తేలే అవకాశం లేదు. మొత్తం మీద వైసిపి హయాంలో కీలకమైన ఇళ్లపట్టాల పథకంపై కూటమి ప్రభుత్వం ఫుల్ ఫోకస్ చేయడం విశేషం.

## గ్యాస్ లీకయి అగ్ని ప్రమాదం..మహిళకు తీవ్ర గాయాలు

**కుత్బుల్లాపూర్ ప్రజాబలం ప్రతినిధి:** కుత్బుల్లాపూర్ జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధి పాపి రెడ్డి నగర్ లో సోమవారం ఉదయం ఓ ఇంట్లో అగ్నిప్రమాదం సంభవించింది. పాపి రెడ్డి నగర్ రోడ్డు నెంబర్ 12లోని ఓ ఇంటిలో వంట చేస్తుండగా గ్యాస్ లీక్ అయ్యి మంటలు చెలరేగాయి. ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో వంట చేస్తున్న సువర్ణ(65) అనే మహిళకు తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానికులు పోలీసులకు సమాచారం అందించి, బాధితురాలిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

# రాజధాని పై వైసీపీ వాదనేంటీ

విజయవాడ,ఫిబ్రవరి 10,ఎనిమిది నెలల కిందటి వరకు అదో ముగిసిన కథ. ఇప్పుడది తిరిగి నిలబడుతున్న 8 కోట్ల మంది ఆంధ్రుల ఆత్మగౌరవ ఎజెండా. తుడిపేద్దామనుకున్న చరిత్రను తిరిగి రాస్తున్న సమయంలో.. చావు దెబ్బ తిని కూడా మళ్లీ పాత రాగమే వినిపిస్తోంది వైసీపీ. అసలు ఏపీ కంటూ ఓ రాజధాని లేదని గత ఐదేళ్లు అభాసుపాలు చేసి.. మీ రాజధాని ఏంటని అడిగితే సగటు ఆంధ్రుడు సమాధానం చెప్పుకోలేని పరిస్థితిని క్రియేట్ చేసి ఇప్పుడు మళ్లీ.. కొత్త బ్యాగ్రౌండ్ మ్యూజిక్ ప్లే చేస్తోంది వైసీపీ. 2015లో ఏపీ రాజధాని అమరావతిగా డిసైడ్ చేసింది అప్పటి టీడీపీ ప్రభుత్వం. అప్పుడు అపోజిషన్ లో ఉన్న వైసీపీ కూడా ఓకే చెప్పింది. కట్ చేస్తే 2019లో పవర్ లోకి రాగానే అపరిచితుడు బయటికి వచ్చాడు. మూడు రాజధానులు అంటూ రోజుకో కథ చెప్పారు. తీరా అటు ప్రజలను ..ఇటు తమ పార్టీని నవ్వుల పాలు చేసిన ఆ నేత.. ఘోరంగా ఓడినా తీరు మార్చుకోవడం లేదు.వైసీపీ పవర్ లో ఉన్నప్పుడు తెరమీదకు వచ్చిందే మూడు రాజధానుల ముచ్చట. లెజిస్లేటివ్ క్యాపిటల్ గా అమరావతి, ఫైనాన్షియల్ క్యాపిటల్ గా విశాఖ, జ్యుడిషియల్ క్యాపిటల్ గా కర్నూల్ అని కొత్త స్టోరీ చెప్పి..లాస్ట్ కు బొక్కబోర్లా పడింది వైసీపీ. చెప్పినట్లుగా విశాఖ నుంచి పాలన ప్రారంభించ లేదు. పోనీ కర్నూలులో హైకోర్టు బెంచ్ ను కూడా ఏర్పాటు చేయలేకపోయింది. అలా ఏపీ రాజధాని ఏంటో క్లారిటీ లేకుండానే ఐదేళ్లు గడిచిపోయాయివైసీపీ హయాంలో రాజధాని అంటే ఓ జోక్ గా చెప్పుకునే పరిస్థితి. సోషల్ మీడియాలో ట్రోల్స్ ను గుర్తు చేసుకుంటే బాధ పడటం తప్ప ఇంకోటి ఉండదు. అదంతా ఒక ఎత్తు అయితే ఎన్నికల్లో వైసీపీ మూడు రాజధానుల స్లోగన్ కు ప్రజలు మూతోడ్ జవాబ్ ఇచ్చారు. విశాఖ క్యాపిటల్ అని గొప్పగా చెప్తే.. ఉత్తరాంధ్ర ప్రజలు ఇచ్చిన తీర్పు చూస్తే దిమ్మతిరిగి బొమ్మ కనిపించింది.కర్నూలు జ్యుడిషియల్ క్యాపిటల్ అంటే కంచుకోట బీటలు వారింది. ఇక అమరావతి చుట్టు పక్కల ప్రజలు కొడితే ముఖం పగిలిపోయింది. ఇంత జరిగి..పబ్లిక్ పల్స్ ఏంటో తెల్సినా కూడా మళ్లీ మూడు రాజధానులపై తమ స్టాండ్ ఏంటో చెప్తామంటోంది వైసీపీ.ఓ రాజకీయ పార్టీకి ప్రజల నిర్ణయమే ముఖ్యం. పబ్లిక్ పల్స్ ను పట్టుకుని డెసిషన్స్ తీసుకుంటేనే మనుగడ ఉంటుంది. కానీ ఇగోకు పోయి..చంద్రబాబు తెచ్చిన అమరావతిని కాదని..అక్కడేదో స్కామ్ జరిగిందని..కొండంత పాట పాడి ఏదో రాగం తీసింది వైసీపీ. సరే అంత చేసినా మూడు రాజధానులను ఇంప్లిమెంట్ చేశారా అంటే అదీ లేదు. పలుసార్లు కోర్టు మొట్టికాయలు వేయడంతో అధికారంలో ఉన్నప్పుడు త్రీ క్యాపిటల్స్ డెసిషన్ ను ఇంప్లిమెంట్ చేయలేకపోయారు.ఇప్పుడు కాకపోతే ఇంకో 40 ఏళ్లకు రాజధాని నిర్మాణం జరిగినా.. అమరావతే క్యాపిటల్..అలా అని ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోలేదు. ఇప్పుడు అపోజిషన్ లోకి వచ్చాక కూడా తీరు మారకపోతే ఎలా అని ప్రశ్నిస్తున్నారు ఏపీ ప్రజలు.రాష్ట్రం విడిపోయి పదేళ్లు అయినా రాజధాని లేని రాష్ట్రంగా ఆగం చేసి.. ఇప్పుడిప్పుడే ట్రాక్ ఎక్కుతున్న అమరావతి పనులపై అక్కసు ఎందుకని క్వశ్చన్ చేస్తున్నారు పబ్లిక్. ఇప్పుడు కాకపోతే ఇంకో 40 ఏళ్లకు రాజధాని నిర్మాణం జరిగినా.. అమరావతే క్యాపిటల్.. ఇదే ఫైనల్..మేము ఫిక్స్ అయ్యాం..మీరు డిసైడ్ అయిపోండంటూ వైసీపీకి సూచిస్తున్నారుఇప్పుడు ఏపీలో కూటమి ప్రభుత్వం ముగిసిన అధ్యాయమనుకున్న దాన్ని తెరిచింది. కేంద్రాన్ని బతిమాలో..రిక్వెస్ట్ చేసో..సిచ్యువేషన్స్ వివరించో ఫండ్స్ తెస్తున్నారు సీఎం చంద్రబాబు. నవ్యాంధ్ర రాజధానికి వేల కోట్ల నిధులను తెస్తూ అమరావతిని ఒక రూపునకు తీసుకొచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నారు.ఏపీ ప్రజలు కూడా అమరావతే రాజధాని అని కూడా డిసైడ్ అయిపోయారు. ఈ విషయంలో ఇప్పుడు ఎవరేమి చెప్పినా కొత్త నినాదం తీసుకున్నా అది బూమరాంగ్ అవుతుంది. వైసీపీకి ఈ విషయాలన్నీ తెలియకుండా ఉంటాయా అని అంటున్నారు పబ్లిక్.పైగా రాజధాని అన్నది పబ్లిక్ ఎమోషన్, సెంటిమెంట్ కు సంబంధించిన ఇష్యూ. అలాంటి మ్యాటర్ లో ఆలోచించి మాట్లాడకుండా పిక్చర్ అబీ బాకీ హై అన్నట్లు ప్రగల్బాలు పలికితే మిమ్మల్ని ఎవరూ బాగు చేయలేడంటున్నారు పబ్లిక్. అయితే మూడు రాజధానుల విషయంలో వైసీపీ తన స్టాండ్ మార్చుకోబోతుందన్న చర్చ సాగుతోంది.అందరూ కోరుకునే అమరావతికే జై కొడుతూనే ఇతర ప్రాంతాల అభివృద్ధి అనే నినాదాన్ని ఎత్తుకుంటుందన్న టాక్ వినిపిస్తోంది. త్వరలో తమ స్టాండ్ ఏంటో చెప్తామన్నారు కాబట్టి చూడాలి మరి వైసీపీ వైఖరి ఎలా ఉంటుందో.

## వైసీపీ... ఫ్రమ్... బెంగళూరు..

కడప, ఫిబ్రవరి 10, రాజకీయాల్లో శాశ్వత శత్రువులు.. శాశ్వత మిత్రులు ఉండరు. ఈ సామెతను నేతలు పదేపదే గుర్తు చేస్తున్నారు. మారిన రాజకీయాలకు ఈ సామెత అతికినట్టు సరిపోతోంది. ఏపీలో మొన్నటి ఎన్నికల్లో వైసీపీ ఓడిపోయిన తర్వాత ఆ పార్టీ పనైపోయిందని భావించారు. నేతలు సైతం వలసపోవడంతో ఆ పార్టీ మనుగడ కష్టమనన్న వాదన ఆ పార్టీల నేతల్లో బలంగా వినిపిస్తోందివెళ్లిపోతున్న నేతలకు విలువలు, విశ్వసనీయత, క్యారెక్టర్ లేదని మూడురోజుల కిందట మీడియా ముఖంగా చెప్పేశారు జగన్. ఆ తర్వాత కొందరు నేతలు రియాక్ట్ అయ్యారు. ప్రస్తుతం ఈ లొల్లి కొనసాగుతుండగానే వైసీపీ ఆపరేషన్ ఆకర్ష్‌కు తెరలేపినట్టు ఆ పార్టీ వర్గాల నుంచి ఓ ఫీలర్ బయటకు వచ్చింది.బెంగుళూరు వేదికగా ఏపీలో కొందరు హార్డ్‌కోర్ కాంగ్రెస్ నేతలతో చర్చలు జరుపు తున్నారట జగన్. ఏపీ విభజన తర్వాత కొందరు కాంగ్రెస్‌లో కొనసాగుతున్నారు. మరొకొందరు రాజకీయాలకు దూరంగా ఉన్నారు. ప్రస్తుతం రాజకీయ పరిణామాలను గమనిస్తున్న జగన్, వైఎస్ఆర్‌ను ఆరాధించే నేతలపై వల వేసినట్టు సమాచారం. వారితో ఆయన జరుపుతున్న మంతనాలు దాదాపు ఓ కొలిక్కి వచ్చినట్టు తెలుస్తోంది.కాంగ్రెస్ నుంచి వచ్చే నేతలంతా టీడీపీతోపాటు బీజేపీకి బద్ధ శత్రువులు కూడా. వారిలో ఒకరు సాకే శైలజానాథ్. ఇటీవల వైసీపీ కండువాను కప్పుకున్నారు. తాజాగా మాజీ ఎంపీ, మాటల మాంత్రికుడు ఉండవల్లి అరుణ్ కుమార్ ఫ్యాన్ వైపు అడుగులు చూస్తున్నట్లు తెలుస్తోంది. బెంగుళూరు కేంద్రంగా ఆయనతో జగన్ జరిపిన చర్చలు ఓ కొలిక్కి వచ్చినట్టు సమాచారం. ఉగాదిలోపు ఆయన వైసీపీలో జాయిన్ కావడం ఖాయమని అంటున్నారు.జగన్ తన ఆలోచనతో వన్ షార్ట్ టూ బర్డ్స్ ఫార్ములాను అమలు చేసినట్టు కనిపిస్తోంది. ఓ వైపు ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిలను దెబ్బకొట్టడం. మరోవైపు టీడీపీ బద్ధ వ్యతిరేకులను కూడదీయడంలో ఒక్కో అడుగు ముందుకేస్తున్నారు. తొలుత సంక్రాంతి తర్వాత జిల్లాల పర్యటనకు శ్రీకారం చుట్టాలని జగన్ భావించారు.నేతలు వలస పోవడంతో ఆలోచన పడ్డారు జగన్. ఇప్పుడిప్పుడే కాంగ్రెస్ హార్డ్ కోర్ నేతలు వచ్చారు. ఈ క్రమంలో ఉగాది నుంచి జిల్లాల బాట పట్టాలన్నది జగన్ ఆలోచనగా వైసీపీ నేతల మాట. ఉండవల్లి వస్తే పార్టీ వాయిస్ ప్రజల్లోకి బలంగా వెళ్తుందని భావిస్తోంది ఆ పార్టీ. గతంలో మాదిరిగా ఉండవల్లి బ్యాలెన్స్‌గా మాట్లాడుతారా? అన్నదే అసలు పాయింట్. కొన్నాళ్లుగా మీడియా ముందుకొచ్చిన ప్రతీసారీ ఆయన వైసీపీతోపాటు టీడీపీని దుమ్మెత్తి పోసిన విషయం తెల్సిందే.

# తెలుగువారికి తరగిపోని మధురామృతం అందించిన గానగంధర్వుడు ఘంటసాల

## -నేడు ఘంటసాల వర్ధంతి



ఘంటసాల గానం వినగానే తెలుగువారి మది ఆనందసాగరంలో మునకలు వేస్తుంది. ఈ నాటికీ ఘంటసాల పాటతోనే తెలుగునాట ఎన్నో కోవెలలు మేలుకొలుపు పాడుతూ ఉన్నాయి. మాస్టారు గానం చేసిన భక్తిగీతాలు, భగవద్గీత శ్లోకాలు తెలుగువారికి సుపరిచితాలు. ఆ గళంలో జాలువారిన ప్రతీపదం అమృతమయం అవుతుందని తెలుగువారి విశ్వాసం. ఘంటసాల గాత్రం వెలువరించిన గీతాలు ఈ నాటికీ పరవశింప చేస్తూనే ఉన్నాయి... ముఖ్యంగా ఆయన పాడిన భక్తి గీతాలు ఎందరిలోనో ఆధ్యాత్మిక భావం నెలకొల్పుతున్నాయి.

ఘంటశాల వెంకటేశ్వరరావు 1922 డిశంబర్ 4న గుడివాడ మండలం చౌటపల్లిలో ఘంటశాల సూర్యనారాయణ, రత్నమ్మ దంపతులకు జన్మించారు. చిన్నప్పటి నుండే భజనలు, కీర్తనలు తండ్రి వెంట పాడుతూ ఉండేవారు. తండ్రి ఆశయం నెరవేర్చాలనే లక్ష్యంతో సంగీత గురుకులంలో చేరారు. అక్కడి కట్టుబాట్లను తట్టుకోలేక తిరిగి సొంత ఊరికి వచ్చేశారు. తెలిసిన కొందరు సంగీత విద్వాంసుల ఇళ్ళలో పని చేస్తూ సంగీతం అభ్యసించాలని నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలో పని ఒత్తిడి పెరగడంతో ఆయన సంగీత కళాశాలలో చేరాలని అనుకున్నారు. 40 రూపాయలు విలువ చేసే ఉంగరాన్ని కేవలం రూ.8రూపాయలకు అమ్మి ఆంధ్రలో ఏకైక సంగీత కళాశాలలో చేరారు. అక్కడ ఉంటూ రోజుకు ఒక్కపూట భోజనం చేస్తూ అద్దె కట్టేందుకు డబ్బు లేక ఆ ఊళ్ళో ఉన్న ఎల్లమ్మ దేవాలయంలో తలదాచుకునేవారు. తరచూ ఆ గుడికి వచ్చే పట్రాయని సీతారామశాస్త్రి ఘంటశాల గురించి తెలుసుకుని తన ఇంట ఉచితంగా సంగీత శిక్షణనివ్వడానికి అంగీకరించారు. శాస్త్రి చాలా పేదవారు కావడంతో భోజన వసతి కల్పించడానికి చాలా ఇబ్బందులు పడేవారు.

1942లో స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని రెండు సంవత్సరాలు అలీపూర్ జైల్లో జైలు శిక్ష అనుభవించారు. 1944 మార్చి4న సావిత్రమ్మతో పెళ్ళి జరిగింది. తన పెళ్ళిలో తనే కచేరి చేసి అందరినీ ఆశ్చర్యచకితులను చేశారు ఘంటసాల. ఘంటశాలలోని గాన సామర్థ్యాన్ని గుర్తించిన సముద్రాల నాటి మద్రాసులోని రేణుకా ఫిలింస్‌కు తీసుకువెళ్ళి చిత్తూరు నాగయ్య, బి.ఎన్ రెడ్డిలకు ఎదుట పాటకచ్చేరీ చేయించారు. తరువాత ఘంటశాల తన మకాంను పానగల్ పార్కు వాచ్‌మెన్‌కు నెలకు రూ.2/-లు ఇచ్చే ఒప్పందం చేసుకుని అక్కడకు మార్చారు. పగలంతా అవకాశాల కోసం వెతికి రాత్రికి పార్కులో నిద్రించేవారు. చివరికి సముద్రాల అప్పటి మద్రాసు రేడియో కేంద్రంలో లలిత గీతాల గాయకుడి అవకాశాన్ని ఇప్పించారు. పాటలు పాడుతూ సినీరంగంలో చిన్న చిన్న వేషాలు వేసేవారు.

1947లో లక్ష్మమ్మ చిత్రానికి సంగీత దర్శకునిగా మారారు. 100 సినిమాలకు పైగా సంగీత దర్శకత్వం వహించారు. కొన్ని చిత్రాలకు నిర్మాతగా కూడా వ్యవహించారు. 1969-72 మధ్యకాలంలో తిరుమల తిరుపతి దేవస్థాన ఆస్థాన గాయకునిగా కొనసాగారు. 1970లో ఆయనకు పద్మశ్రీ అవార్డు లభించింది. 1969 నుంచి తరచూ ఘంటశాల అనారోగ్యానికి గురయ్యేవారు. 1971లో ఐరోపా, ఆమెరికాలో ప్రదర్శనలు ఇస్తున్న సమయంలో ఘంటశాలకు గుండెనొప్పి వచ్చింది. హుటాహుటీన అక్కడి ఆసుపత్రికి తరలించారు. అప్పుడే ఆయనకు భగవద్గీత పాడాలనే కోరిక కలిగింది. భగవద్గీత పూర్తి చేసి సినిమా పాటలు పాడుకూడదని నిర్ణయించుకున్నారు. ఆ తరువాత 1972లో భక్త తుకారాం, జీవన తరంగాలు, దేవుడు చేసిన మనుషులు వంటి హిట్ చిత్రాలకు పాటలు పాడారు. ఘంటశాల గొంతు నుండి జాలువారిన భగవద్గీత శ్లోకాలు నేడు పార్థివ దేహాల వద్ద ఆలపించే పాటలుగా మారాయి. 1974 నాటికి అతని ఆరోగ్యం పూర్తిగా క్షీణించింది. చివరికి 1974 ఫిబ్రవరి 11న ఆస్పత్రిలో కన్నుమూసాడు.

# ఇక దేశంలో బీజేపీయేనా

దేశంలో ఇక వేరే పార్టీలు పోటీ చేయడం అనవసరం. ఎందుకంటే.. మోదీ దెబ్బకు దేశమంతా కమలం పార్టీనే అధికారంలోకి వస్తుంది. ఎందుకు వస్తుంది? ఎలా వస్తుంది? అన్నది పక్కన పెడితే ఇక ఏ ఎన్నికలు జరిగాన మోదీ ముందు ఇతర పార్టీలు మోకరిల్లించాల్సిందే. అనేక విషయాలు బీజేపీ విజయానికి పనిచేస్తాయి. అది బయటకు చెప్పలేనివి కొన్ని అయితే.. మోదీ ఇమేజ్.. పరిపాలన మరికొన్ని కమలం పార్టీకి అనుకూలంగా మారుతున్నాయి. వరసగా కొన్ని దశాబ్దాలుగా అధికారానికి దూరంగా ఉంటున్న రాష్ట్రాల్లో సయితం బీజేపీ తన హవాను కొనసాగిస్తుంది.

ఒక్కటి కాదు. రెండు కాదు దేశమంతా కాషాయ జెండా రెపరెపలాడనుంది. ఇక ఇతర పార్టీలు.. అంటే ప్రాంతీయ పార్టీలు కూడా తాము తప్పనిసరి పరిస్థితుల్లో బీజేపీకి తలవంచక తప్పదు. ఒకప్పుడు ఉత్తర భారతానికే పరిమితమయిన బీజేపీ ఇప్పుడు దక్షణాదిన కూడా విస్తరించింది. హర్యానా, మహారాష్ట్ర, ఒడిశా, ఆంధ్రప్రదేశ్ లలో అధికారంలోకి వచ్చింది. బలహీనంగా ఉన్నచోట్ల పొత్తులతోనూ, బలమైన చోట ఒంటరిగా పోటీ చేస్తూ బీజేపీ స్వీప్ చేసేస్తుంది. ఇక తెలంగాణ, తమిళనాడుపై తర్వాత కమలనాథుల కన్ను పడుతుందని చెప్పాల్సిన అవసరం ఎంత మాత్రం లేదు. ఒడిశాలో కొన్ని దశాబ్దాల నుంచి బీజేపీ అధికారంలోకి రాలేదు. అక్కడ నవీన్ పట్నాయక్ పాతుకుపోయినా 2024 ఎన్నికల్లో మాత్రం ఆయనను ఓడించి ఒడిశా గద్దెనెక్కింది,ఈవీఎంల పై నెపం మోపినా వేస్ట్. ఎందుకంటే మోదీ చరిష్మా బలంగా పనిచేస్తుందని భావించడమే. ఒక రాష్ట్రంలో గెలుపు సాధించాలంటే కొన్నేళ్ల పాటు అక్కడ బీజేపీ ఫోకస్ చేస్తుంది. అక్కడ ప్రత్యర్థులను తనకున్న బలంతో అణిచివేయడం ప్రారంభిస్తుంది. ముందు జనం మైండ్ సెట్ చేస్తుంది. తర్వాత ఎన్నికల సమయానికి తాను ఆధిపత్యాన్ని కొనసాగిస్తుంది. కాంగ్రెస్ జాతీయ స్థాయిలో బలహీనం కావడంతో రాష్ట్రాల్లో కూడా బీజేపీ తమ రాష్ట్రంలో అధికారంలో ఉంటేనే అభివృద్ధి సాధ్యమవుతుందని జనం నమ్మే పరిస్థితికి వచ్చింది. అందుకే ఇక దేశంలో ఇక ఏ పార్టీలూ మిగలవు. ఒకటే మిగిలే అవకాశాలున్నాయని విశ్లేషకులు సయితం అంటున్నారు. ఉన్న ప్రాంతీయ పార్టీలు బీజేపీ ముందు మోకరిల్లడం మినహా మరేమీ చేయలేని పరిస్థితి. అందుకే ఎన్నికల్లో ప్రత్యర్థులు గెలిస్తేనే జనం ఆశ్చర్యపోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రభుత్వ వ్యతిరేకత, పాలనా అలసత్వం, బీజేపీ అలుపులేని పోరాటం ఆమ్ ఆద్మీ పార్టీని ఓడించాయి.దశాబ్దానికి పైగా అధికారంలో ఉన్న తర్వాత, ప్రజల్లో ఆప్ మీద ఆకర్షణ తగ్గిపోయింది. ప్రత్యేకంగా మధ్య తరగతి వర్గాలలో అవినీతి వ్యతిరేక పోరాట యోధుడిగా కేజ్రీవాల్‌కున్న ప్రతిష్ఠ మసకబారింది. ఒకప్పుడు మధ్య తరగతి ప్రజల నాయకత్వంలో మొదలైన అవినీతి వ్యతిరేక ఉద్యమంలో ఆయన చాంపియన్. అదే ఆయన స్థాపించిన పార్టీని పేదల్లోకి తీసుకెళ్లింది. అయితే పేదలు, కార్మిక వర్గం ఆయనను ఎప్పుడు వదిలేసిందో స్పష్టంగా తెలియదు.అవినీతి ఆరోపణలు, కీలక నేతలు జైలుకు వెళ్లడం, కేజ్రీవాల్ అరెస్ట్ లాంటివి ఆమ్ ఆద్మీ పార్టీ ప్రచారాన్ని దెబ్బ తీశాయి. ముఖ్యమంత్రి పదవికి కేజ్రీవాల్ రాజీనామా తర్వాత ఏర్పడిన శూన్యతను బీజేపీ చాలా త్వరగా తనకు అనుకూలంగా మలుచుకోగలిగింది.భారతీయ జనతాపార్టీకి ఉన్న విస్తృత వనరులు, ప్రభావ వంతమైన ఎన్నికల యంత్రాంగం, డబుల్ ఇంజిన్ అనే ప్రచారాస్త్రంలాంటివి ఢిల్లీ ప్రజలను ఆకర్షించాయి.బీజేపీకి ఇది చరిత్రాత్మక విజయం. 30 ఏళ్లలో బీజేపీ ఇన్ని సీట్లు సాధించడం ఇదే తొలిసారి. మార్పు అనే ఆ పార్టీ సందేశం ప్రజల్లో భావోద్వేగాన్ని రాజేసింది. బీజేపీకున్న రాజకీయ ఆర్థిక బలం ఈ భావోద్వేగానికి కలగలసి విజయాన్ని తీసుకువచ్చింది.స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత 40 ఏళ్లు దేశంలో ఏకచత్రాధిపత్యం సాగించింది కాంగ్రెస్ పార్టీ. కేంద్రంలోనూ, రాష్ట్రాలోలనూ ఆ పార్టీనే అధికారంలో ఉండేది. అయితే ఎప్పుడూ కాంగ్రెస్ తమది డబుల్ ఇంజిన్ సర్కార్ అని చెప్పుకోలేదు. ఎందుకంటే అప్పుడు ప్రత్యర్థి పార్టీలు కూడా బలంగా లేవు. నాడు కాంగ్రెస్‌కు రాజకీయ, సామాజిక సమీకరణలు సహకరించాయి. ఇప్పుడు పరిస్థితి మారిపోయింది. బీజేపీ క్రమంగా పుంజుకుని.. కాషాయ భారతంగా మారిపోయింది. వరుసగా రాష్ట్రాలు బీజేపీ ఖాతాలో చేరుతున్నాయి.దేశంలో 28 రాష్ట్రాలు ఉన్నాయి. అందులో 20 రాష్ట్రాల్లో సొంతంగా లేదా మిత్ర పక్షాలతో కలిపి బీజేపీ అధికారంలో ఉంది. ఉత్తరాదితోపాటు పశ్చిమ, మధ్య భారత్‌లోని అనేక రాష్ట్రాల్లో అధికారంలోకి వచ్చింది. ఇక ఈశాన్య రాష్ట్రాల్లోనూ హవా చాటుకుంది. ఇక దక్షిణాన చూస్తే ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలో ఉంది. తెలంగాణలో బలమైన ప్రతిపక్షంగా ఉంది. కర్ణాటకలో అధికాం చేపట్టింది. మరో చాన్స కోసం ఎదురు చూస్తోంది. కేరళ, తమిళనాడుమాత్రం బీజేపీకి చిక్కడం లేదు. ఇక విపక్షాలను చూస్తే కాంగ్రెస్ హిమాచల్ ప్రదేశ్, తెలంగాణ, కర్ణాటకలో మాత్రమే అధికారంలో ఉంది. కేరళలో వామపక్ష పార్టీలు, తమిళనాడులో డీఎంకే, పశ్చిమబెంగాళ్‌లో తృణమూల్ కాంగ్రెస్, పంజాబ్లో ఆప్ అధికారంలో ఉన్నాయి. ఇక జమ్మూ కశ్మీర్‌లో నేషనల్ కాన్ఫరెన్స్ అధికారంలోకి వచ్చింది. అంటే ప్రత్యర్థి పార్టీలన్నీ కలిసి కూడా 8 రాష్ట్రాల్లోనే అధికారంలో ఉన్నాయి.

మిగిలిన రాష్ట్రాల్లో బీజేపీ, దాని మిత్ర పక్షాలు అధికారంలో ఉన్నాయి.ఇక మిగిలిన ఎనిమిది రాష్ట్రాల్లోని పశ్చిమబెంగాల్, తెలంగాణ, కర్ణాటక, హిమాచల్‌ప్రదేశ్‌పై బీజేపీ కన్నేసింది. వచ్చే ఎన్నికల్లో ఈ రాష్ట్రాలను కూడా తమ ఖాతాలో వేసుకోవాలని భావిస్తోంది. ఇందుకు ఇప్పటికే ప్రణాళికతో ముందుకు వెళ్తోంది. తర్వాత మిగిలిన నాలుగు రాష్ట్రాల్లోనూ కాషాయ జెండా ఎగురవేయాలని భావిస్తోంది. మొత్తంగా బీజేపీ దూకుడు చూస్తుంటే దేశం మొత్తం కాషాయ మయం చేయాలని బీజేపీ ప్రయత్నిస్తున్నట్లు కనిపిస్తోంది. ఈమేరకు విస్తరణకు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతోంది. ఇక విపక్షాల అనైక్యత బీజేపీకి కలిసి వస్తోంది. ఒకప్పుడు కాంగ్రెస్ ఇతర ప్రభుత్వాలను కూల్చేది. లేదంటే తమ చెప్పు చేతల్లో పెట్టుకునేది. ఇప్పుడు బీజేపీ ఎన్డీఏ యేతర రాష్ట్రాలను ఇలాగే కబ్జా చేస్తోంది

## మానవత్వం చాటిన హోంమంత్రి అనిత

### రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ యువతికి స్వయంగా సపర్యలు

నర్సారావుపేట రోడ్డు ప్రమాద బాధితురాలికి స్వయంగా సపర్యలు చేసి హోంమంత్రి అనిత మానవత్వం చాటుకున్నారు. హోంమంత్రి అనిత గారు రోడ్డు మార్గం ద్వారా శ్రీశైలం వెళ్తుండగా.. నర్సరావుపేట బైపాస్ రోడ్డులోని వై జంక్షన్ వద్ద బైక్ ప్రమాదం జరిగింది. ప్రమాదాన్ని చూసిన హోంమంత్రి అనిత వెంటనే కాన్వాయ్ ఆపి.. బాధితుల దగ్గరకు వెళ్లారు. గాయపడ్డ యువతికి స్వయంగా సపర్యలు చేశారు. హుటాహుటిన వేరే వాహనంలో ఆస్పత్రికి తరలించే ఏర్పాట్లు చేశారు.

# కుంభమేళా లో భారీ ట్రాఫిక్ జామ్

ప్రయాగ్ రాజ్ మహా కుంభమేళాలో భారీ ట్రాఫిక్ జామ్ ఏర్పాడింది. రోడ్లన్నీ జనంతో నిండిపోయాయి. వందల కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ కావడంతో భక్తులు త్రివేణీ సంగమానికి వెళ్లలేకపోతున్నారు. ఆదివారం ఉదయం నుంచి వాహనాలన్నీ ట్రాఫిక్లోనే చిక్కుకోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అటు ప్రయాగ్రాజ్ రైల్వేస్టేషను కూడా అధికారులు మూసివేశారు.

# ఢిల్లీ సీఎం ఎవరు...

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10, (న్యూస్ పల్స్) నెంబర్ వన్ పర్వేష్ సింగ్ వర్మ. ఢిల్లీ సీఎం రేసులో ఈయన పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. ఢిల్లీ మాజీ సీఎం సాహిబ్ సింగ్ వర్మ కుమారుడు పర్వేష్ వర్మ. ఆయన వరుసగా రెండు సార్లు పశ్చిమ ఢిల్లీ నుంచి ఎంపీగా ఎన్నికయ్యారు. 2019 ఎన్నికల్లో ఆయన 5.78 లక్షల ఓట్ల ఆధిక్యతతో గెలిచారు. ఇది ఢిల్లీ చరిత్రలో అతిపెద్ద విజయం. ఈసారి న్యూఢిల్లీ అసెంబ్లీ సీటులో మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌ను 4,099 ఓట్ల తేడాతో ఓడించి జెయింట్ కిల్లర్‌గా నిలిచారు పర్వేష్ వర్మ. ఇక పర్వేష్‌కు బాల్యం నుంచి ఖీూతో అనుబంధం ఉంది. ఇప్పటివరకు జరిగిన అన్ని ఎన్నికల్లోనూ ఆయన విజయం సాధించారు. జాట్ సామాజిక వర్గానికి చెందిన పర్వేష్ వర్మను ముఖ్యమంత్రిని చేయడం ద్వారా రైతు ఉద్యమాన్ని నీరుగార్చేందుకు బీజేపీ ప్రయత్నించవచ్చనే వాదన వినిపిస్తోంది. ఇక పశ్చిమ యూపీ, హర్యానా, పంజాబ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో అత్యంత బలమైన జాట్ సామాజిక వర్గానికి చెందిన నేత పర్వేష్. ఈయనను సీఎం చేస్తే?ఆయా రాష్ట్రాల్లోని జాట్ సామాజిక వర్గాన్ని బీజేపీ తనవైపునకు తిప్పుకునే చాన్స్ ఉంటుంది. ఇక గెలిచిన వెంటనే అమిత్ షాను కలిసి ఆశీస్సులు తీసుకున్నారు పర్వేష్. ఇది కూడా ఆయనకు కలిసివచ్చే అంశమే.ఢిల్లీ సీఎం రేసులో వినిపిస్తున్న రెండో పేరు సతీష్ ఉపాధ్యాయ్. ఢిల్లీ బీజేపీ ప్రెసిడెంట్‌గా చేసిన అనుభవం ఈయనకు ఉంది. ఈయన బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన నేత. ప్రస్తుతం ఎన్డీఎంసి వైస్ చైర్మన్‌గా ఉన్నారు. పరిపాలనా అనుభవం కూడా ఉంది. పార్టీలో అనేక బాధ్యతలు నిర్వహించారు. ఆర్ఎస్ఎస్‌తో బలమైన అనుబంధం ఉంది. ఢిల్లీలో 12 నుంచి 14 శాతం బ్రాహ్మణులు ఉంటారు కాబట్టి?ఈయన పేరు కూడా అధిష్ఠానం పరిశీలనలో ఉంది.ఇక ఈ రేసులో వినిపిస్తున్న మూడో పేరు ఆశీష్ సూద్. ప్రస్తుతం ఢిల్లీలో బీజేపీకి పంజాబీ ఫేస్ ఈయన. పార్టీలో పంజాబీలకు ఈయన ప్రాతినిధ్యం వహిస్తున్నారు. పార్టీ జనరల్ సెక్రటరీగా పనిచేశారు. ప్రస్తుతం గోవా ఇన్‌చార్జ్, జమ్మూ కాశ్మీర్ సహ-ఇన్‌చార్జ్‌గా ఉన్నారు. కేంద్ర నాయకులతో సన్నిహిత సంబంధాలున్నాయి. ఢిల్లీ యూనివర్సిటీలో విద్యార్థి సంఘం అధ్యక్షుడిగా కూడా పనిచేశారురేసులో నెంబర్ 4?జితేంద్ర మహాజన్. వైశ్య సామాజికవర్గానికి చెందిన నేత. ఈయనకు ఖీూతో సత్సంబంధాలున్నాయి.ఇక ఈ రేసులో వినిపిస్తున్న ఐదో పేరు విజేందర్ గుప్తాది. వైశ్య సామాజిక వర్గానికి చెందిన ఈయన, ఢిల్లీ బీజేపీ అధ్యక్షుడిగా పనిచేశారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ హవా ఉన్నప్పటికీ, ఈయన గెలిచారు.ఇక ఢిల్లీ సీఎం రేసులో మంజీందర్ సింగ్ సిర్సా పేరు కూడా వినిపిస్తోంది. 2013, 2017 అసెంబ్లీ ఎన్నికల్లో శిరోమణి అకాలీదళ్ టికెట్‌పై విజయం సాధించారు. తర్వాత రాజౌరి గార్డెన్ నుండి మూడోసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఆయన 2021లో శిరోమణి అకాలీదళ్‌ను వీడి బీజేపీలో చేరారు. ఢిల్లీలోని సిక్కు సమాజానికి అండగా నిలిచారు. మంజీందర్ సింగ్ సిర్సాకు సీఎంగా అవకాశం ఇస్తే?పంజాబ్‌లో పార్టీని బలోపేతం చేసేందుకు బీజేపీకి అవకాశం దక్కుతుంది. వీరిలో ఎవరికి అవకాశం దక్కుతుందో చూడాలి.

# మణిపూర్ లో ఏం జరుగుతోంది...

ఇంపాల్, ఫిబ్రవరి 10, (న్యూస్ పల్స్) కొంతకాలంగా ఈశాన్య రాష్ట్రమైన మణిపూర్ లో దారుణమైన అల్లర్లు చోటుచేసుకుంటున్నాయి.. అక్కడ ఉన్న రెండు తెగలు ఒకరిపై ఒకరు దాడు లు చేసుకుంటున్నారు. పరస్పరం దాడి చేసి ప్రాణాలు తీసుకుంటున్నారు. ఈ అల్లర్లు అంతకంతకు పెరగడంతో అంతర్జాతీయ సమస్యగా మారిపోయింది. ఈ అలర్లు ప్రధానమంత్రి నరేంద్ర మోడీని తీవ్రంగా ఇరకాటంలో పెట్టాయి. ఈ విషయంపై చర్చకు ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ పట్టు పట్టింది. పార్లమెంట్, రాజ్యసభను స్తంభింపజేసింది. రోజుల తరబడి ఈ విషయంపై పార్లమెంటులో రచ్చ జరగడంతో భారతీయ జనతా పార్టీకి సమాధానం చెప్పుకునే పరిస్థితి లేకుండా పోయింది. అక్కడ అల్లర్లను తగ్గించడానికి భారతీయ జనతా పార్టీ చేయని ప్రయత్నం అంటూ లేదు. చివరికి ఇంటర్నెట్ సేవలను కూడా స్తంభింపజేసింది. గత ఏడాది మణిపూర్ ప్రాంతంలో చోటు చేసుకున్న అల్లర్లలో దారుణం జరిగింది. ఓ వివాహితను వివస్త్రను చేసి ఊరేగించిన తీరు ప్రపంచవ్యాప్తంగా చర్చకు దారి తీసింది. అయితే ఈ ఘటనను ప్రతిపక్ష కాంగ్రెస్, ఇతర పార్టీలు తీవ్రంగా ఖండించాయి. నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని తీవ్రస్థాయిలో విమర్శించాయి. అయితే ఈ ప్రభావం 2024 లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో కనిపించింది. బిజెపి తక్కువ సీట్లు గెలుచుకోవడానికి ఈ ఘటన కూడా ఒక కారణమైంది. అయితే మణిపూర్ మరకను తుడిచి వేయడానికి బిజెపి అధినాయకత్వం ఎన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ ఉపయోగం లేకుండా పోయింది. అయితే మణిపూర్ ప్రాంతంలో ఇప్పటికీ అల్లర్లు జరుగుతున్న నేపథ్యంలో.. బిజెపి ప్రభుత్వం ప్రతిపక్షాలకు సమాధానం చెప్పాల్సిన పరిస్థితి ఏర్పడింది. మరోవైపు ఇదే అదునుగా ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ సరికొత్త ఎత్తు వేసింది. మరి ముఖ్యమంత్రిపై అవిశ్వాస తీర్మానాన్ని ప్రకటిస్తామని శనివారం వెల్లడించింది.అవిశ్వాసం ప్రకటిస్తామని కాంగ్రెస్ పార్టీ శనివారం ప్రకటించిన నేపథ్యంలో.. ఆదివారం నాటకీయ పరిణామాలు చోటు చేసుకున్నాయి. మణిపూర్ ముఖ్యమంత్రి బీరెన్ సింగ్ తన పదవికి రాజీనామా చేశారు. ఆదివారం ఈ నిర్ణయం తీసుకున్నారు.. మణిపూర్ ప్రాంతంలో జరుగుతున్న అల్లర్లకు నైతిక బాధ్యత వహిస్తూ తన పదవికి రాజీనామా చేసినట్టు ఆయన ప్రకటించారు. కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాను కలిసిన తర్వాత బీరెన్ సింగ్ ఈ నిర్ణయం తీసుకున్నారు. తన రాజీనామా లేఖను గవర్నర్ అజయ్ భల్లాకు పంపించారు. కాగా, ఢిల్లీలో జరిగిన ఎన్నికల్లో ఘనవిజయం సాధించిన ఒక్కరోజులోనే బిజెపి ముఖ్యమంత్రి తన పదవికి రాజీనామా చేయడం విశేషం. ఇది నైతికంగా కాంగ్రెస్ పార్టీకి కాస్త ఉపశమనం కలిగించింది. అయితే బీరెన్ సింగ్ రాజీనామా చేసినంతమాత్రాన మణిపూర్ విషయాన్ని అంత సులువుగా వదిలిపెట్టబోమని.. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాల్సిన బాధ్యత భారతీయ జనతా పార్టీపై ఉందని.. అప్పటిదాకా ప్రభుత్వాన్ని తాము ప్రశ్నిస్తూనే ఉంటామని కాంగ్రెస్ నాయకులు చెబుతున్నారు..” సోమవారం మేము అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెడతామని ప్రకటించిన తర్వాత.. మణిపూర్ ముఖ్యమంత్రి తన పదవికి రాజీనామా చేశారు. ఇది నైతికంగా మేము సాధించిన విజయం. కాకపోతే ఇందులో రాజకీయాలు చూసుకోవడం లేదు. మణిపూర్ సమస్యకు శాశ్వత పరిష్కారాన్ని మేము కోరుకుంటున్నాం. బిజెపి అధినాయకత్వం ఆదేశాగా అడుగులు వేయకపోతే ప్రతిపక్ష పార్టీగా మా బాధ్యతను మేము నిర్వర్తిస్తాం. కచ్చితంగా ఉద్యమాలు చేస్తామని” కాంగ్రెస్ పార్టీ నాయకులు పేర్కొన్నారు.

# ఎమ్మెల్సీ గా గెలిపించండి

కాకినాడ ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ యమ్ ఎల్ సి అభ్యర్థిగా దిడ్ల వీరరాఘవులును కాకినాడ యూ.టి.ఎఫ్ భవనంలో జరిగిన వివిధ ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక సంఘాల ఆత్మీయ సమావే శంలో ప్రస్తుత గ్రాడ్యుయేట్ యమ్ ఎల్ సి ఇళ్ళ.వెంకటేశ్వరరావు ప్రక టించి, సభకు పరిచయం చేసారు. గత 18 సంవత్సరాల శాసనమం డలి చరిత్రలో ప్రజా సమస్యల పరి ష్కారంలో పి.డి.ఎఫ్ యమ్. యల్.సి లు నిరంతరం కృషి చేశారు అని ఐ.వి తెలిపారు. ఎమ్మెల్సీ అభ్యర్థి దిడ్ల వీరరాఘవులు మాట్లాడుతూ 41 సంవత్సరాల ఉపాధ్యాయుడుగా పనిచేసేనని, యూ.టి.ఎఫ్ జిల్లా అధ్యక్షుడిగా, రాష్ట్ర కార్యదర్శి గా, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జేఏసీ చైర్మన్ గా, ఫ్యాప్టో ఛైర్మన్ గా పనిచేసారు అని తెలిపారు. తాను గ్రాడ్యుయేట్ యమ్ ఎల్ సి గా ప్రస్తుతం నిలబడుతున్న సమయంలో గ్రాడ్యుయేట్లు అందరూ తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. తాను గెలిస్తే, శాసనమండలిలో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, “ప్రశ్నించే గొంతికగా” ఉంటానని ముఖ్యంగా నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించే విధంగా “ ఉద్యోగ క్యాలెండర్” ప్రభుత్వంచే ప్రతీ సంవత్సరం రిలీజ్ చేసే విధంగా ప్రయత్నం చేస్తానని తెలిపారు.. ఈసమావేశంలో యూటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సూరిబాబు, నగేష్, రాష్ట్ర కార్యదర్శులు చక్రవర్తి, జ్యోతిబసు, యూటీఎఫ్ నాయకులు సాయిరాం, సీతారామయ్య, గోవిందరాజులు,ఐ.ప్రసాదరావు, గణేశ్వరావు, పి.వి.వి.సత్యనారాయణ, పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు సత్తిరాజు, ప్రజా సంఘాల నాయకులు వీరబాబు, రాజా, నాగేశ్వరరావు, పాల్గొన్నారు.

ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ యమ్ ఎల్ సి అభ్యర్థిగా దిడ్ల వీరరాఘవులును కాకినాడ యూ.టి.ఎఫ్ భవనంలో జరిగిన వివిధ ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక సంఘాల ఆత్మీయ సమావే శంలో ప్రస్తుత గ్రాడ్యుయేట్ యమ్ ఎల్ సి ఇళ్ళ.వెంకటేశ్వరరావు ప్రక టించి, సభకు పరిచయం చేసారు. గత 18 సంవత్సరాల శాసనమం డలి చరిత్రలో ప్రజా సమస్యల పరి ష్కారంలో పి.డి.ఎఫ్ యమ్. యల్.సి లు నిరంతరం కృషి చేశారు అని ఐ.వి తెలిపారు. ఎమ్మెల్సీ అభ్యర్థి దిడ్ల వీరరాఘవులు మాట్లాడుతూ 41 సంవత్సరాల ఉపాధ్యాయుడుగా పనిచేసేనని, యూ.టి.ఎఫ్ జిల్లా అధ్యక్షుడిగా, రాష్ట్ర కార్యదర్శి గా, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జేఏసీ చైర్మన్ గా, ఫ్యాప్టో ఛైర్మన్ గా పనిచేసారు అని తెలిపారు. తాను గ్రాడ్యుయేట్ యమ్ ఎల్ సి గా ప్రస్తుతం నిలబడుతున్న సమయంలో గ్రాడ్యుయేట్లు అందరూ తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. తాను గెలిస్తే, శాసనమండలిలో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, “ప్రశ్నించే గొంతికగా” ఉంటానని ముఖ్యంగా నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించే విధంగా “ ఉద్యోగ క్యాలెండర్” ప్రభుత్వంచే ప్రతీ సంవత్సరం రిలీజ్ చేసే విధంగా ప్రయత్నం చేస్తానని తెలిపారు.. ఈసమావేశంలో యూటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సూరిబాబు, నగేష్, రాష్ట్ర కార్యదర్శులు చక్రవర్తి, జ్యోతిబసు, యూటీఎఫ్ నాయకులు సాయిరాం, సీతారామయ్య, గోవిందరాజులు,ఐ.ప్రసాదరావు, గణేశ్వరావు, పి.వి.వి.సత్యనారాయణ, పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు సత్తిరాజు, ప్రజా సంఘాల నాయకులు వీరబాబు, రాజా, నాగేశ్వరరావు, పాల్గొన్నారు.

# పాపం...బండ్లగణేష్..



హైదరాబాద్ ఫిబ్రవరి 10, బండ్ల గణేష్ ఈ పేరుతో పరిచయం అక్కర్లేదు. ఆయన స్పీచులు, మాటలు, పంచ్‌లు ఎలా ఉంటాయో అందరికీ తెలిసిన విషయమే. తను స్టేజ్ ఎక్కితే చాలు పూనకాలు వచ్చేస్తాయి. తన చేతికి మైక్ దొరికితే పంచుల వర్షం కురిపిస్తుంటారు. ఇక సోషల్ మీడియాలో అప్పుడప్పుడు కౌంటర్లు వేస్తుంటారు. ఆడియో కాల్ లీక్‌లతో కాంట్రవర్సీల్లో ఇరుకుతుంటారు. ఇక కొన్ని సార్లు ట్విట్టర్లో తన బాధను, ఆవేదనను వ్యక్తం చేస్తుంటారు. ఒక్కోసారి బండ్ల గణేష్ చేసిన వ్యాఖ్యలు, పెట్టిన ట్వీట్లు సంచలనంగా మారిపోయి.. వివాదాలకు కారణం అవుతుంటాయి. అయినా ఆయన తగ్గేదేలే అంటారు. ముఖ్యంగా అప్పట్లో ఎన్నికల సమయంలో చేసిన వ్యాఖ్యలు రెండు రాష్ట్రాల్లో ఎంతటి చర్చనీయాంశంగా మారిపోయాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఇదే విషయాన్ని ఆయన సరిలేరు మీకెవ్వరు సినిమాలో సందర్భానుసారం వచ్చే డైలాగులో కూడా చెప్పుకొచ్చారుటైం బాలేకపోతే తాడే పామై కరొవచ్చు అనే సామెత బండ్ల గణేష్ కు కరెక్టుగా సరిపోతుంది. మన టైం నడిచినప్పుడు శత్రువు కూడా శభాష్ అని పొగుడుతుంటారు. అదే టైం బ్యాడ్ అయితే నిక్కరు వేసుకోవడం రానోడు కూడా సూటూ బూటూ ఎలా వేసుకోవాలో క్లాసులు పీకుతుంటారు. ఆ మధ్య ‘గేమ్ ఛేంజర్’ సినిమా సంక్రాంతికి రిలీజ్ అయి డిజాస్టర్ కావడంతో డైరెక్టర్ శంకర్‌పై తీవ్ర స్థాయిలో విమర్శలు వస్తున్నాయి. ఇండస్ట్రీలో ఎప్పటికప్పుడు అప్డేట్ కావాలి.. కీ ప్యాడ్ ఫోన్ నుంచి యాపిల్ 16వ వెర్షన్‌లోకి వచ్చేశామన్నారు.. ఫోన్ అప్డేట్ కాకపోతేనే అప్ డేట్ కాలేదని తెగ ఫీల్ అయిపోతాం. మనిషి అప్డేట్ కాకపోతే ఎట్టా.. 20 సంవత్సరాల ముందు నోకియా వాడాను.. నాకు అదే సెంటిమెంట్.. అది బ్లాక్ బస్టర్ ఫోన్ అంటే కుదరదు. ప్రతి మనిషి.. ప్రతి హీరో.. ప్రతి డైరెక్టర్.. ప్రతి నిర్మాత అప్డేట్ కావాల్సిందే అంటూ కామెంట్ చేశారు. అవి సోషల్ మీడియాలో తెగ వైరల్ అయ్యాయిమరో సందర్భంలో జీవితంలో ఎవరిని నమ్మొద్దు మిమ్మలను మీరే నమ్ముకోవాలని సూచించారు. ఎవరి దగ్గర నుంచైనా సాయం ఆశిస్తే బిచ్చగాళ్లలా చూస్తారంటూ సూక్తి వాక్యాలు కూడా చెప్పారు. కొన్నాళ్లుగా బండ్ల గణేష్ అయితే ఇకపై పూర్తిగా సినిమాల మీదే తన ఫోకస్ పెట్టాలని భావిస్తున్నారు. రాజకీయాలకు దూరంగానే ఉంటున్నారు. తాజాగా ఆయనకు సంబంధించిన ఓ వీడియో తెగ వైరల్ అవుతుంది. అందులో తాను ఇన్నేళ్ల తర్వాత ఏదో వైరాగ్యం తెచ్చుకున్నట్లు అనిపిస్తున్నారు. నా తలరాత నేను ఏం మాట్లాడినా అలా జరుగుతుందంటూ చెప్పుకొచ్చారు. ఇంత వైరాగ్యం ఎందుకొచ్చింది బండ్లన్న అంటూ ఆయన అభిమానులు కామెంట్స్ చేశారు. గబ్బర్ సింగ్ రీ రిలీజ్ హంగామాలో బండ్లన్న మాట్లాడిన మాటలు వైరల్ అయ్యాయి ఇంతలోనే ఇలా వైరాగ్యంలో మాట్లాడడం కాస్త ఆశ్చర్యానికి గురిచేస్తుంది.

# వైభవంగా ద్రాక్షారామ భీమేశ్వరుడి కళ్యాణోత్సవాలు



ఏలూరు ప్రసిద్ధిగాంచిన పంచారామ క్షేత్రం ద్రాక్షారామ శ్రీ భీమేశ్వర స్వామి వారి కళ్యాణోత్సవాలు అంగ రంగ వైభవంగా నిర్వహించారు. స్వామి వారికి రుద్రాభిషేకం పంచామృత లతో అభిషేకాలు నిర్వహించారు. అదేవిధంగా స్వామివారి నగరోత్స వం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. అలంకరించిన కళ్యాణమూర్తులకు సుముహూర్తంలో ఆలయ వేద పండితులు అర్చకులు సాంప్రదా య పద్ధతిలో శాస్త్రోక్తంగా కళ్యా ణం జరిపించారు. స్వామివారి కల్యాణ మహోత్సవంలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ , ఆయన తండ్రి వాసంశెట్టి సత్యం కుటుంబ సమేతంగా కళ్యాణోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విద్యుత్ దీపాలతో అలంకరించిన కళ్యాణ మండపం లో భీమేశ్వర స్వామి వారికి మాణిక్యమ్మ అమ్మవారికి వివాహం జరిపించారు. పరిసర ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున మహిళలు భక్తులు కల్యాణోత్సవాల్లో పాల్గొన్నారు.

# ఈ నెల 18 నుంచి యాదాద్రి లో మహా కుంభాభిషేకం

**యాదాద్రి పజాబలం ప్రతినిధి:** యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి వారి దివ్య క్షేత్రం విమాన రాజగోపురం బంగారు తాపడం, మహా కుంభాభిషేకం ఈనెల 18 నుండి 23వ తేదీన ఉదయం నిర్వహించడం జరుగుతుందని ఆలయ ప్రధాన అర్చకులు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరిస్తారని , రాష్ట్ర నలుమూలలే కాకుండా దేశవ్యాప్తంగా ఉండే స్వామివారి భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. బంగారు శిఖరం యొక్క ఆకృతులను కనుల పండగగా తిలకించవచ్చు. బంగారు తాపడాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం మహాగోపురానికి వాటిని బిగించడం జరిగింది..

# మహాకుంభమేళాలో పాల్గొన్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



ప్రయాగ్ రాజ్ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రయాగ్ రాజ్ లో మహా కుంభమేళాలో పాల్గోన్నారు. ఉదయం గం. 5.10 నిమిషాలకు ప్రయాగరాజ్ లోని సంగం ఘాట్ లో పున్యస్నానం ఆచరించారు. తెలంగాణ సుభిక్షంగా ఉండాలని సంగం ఘాట్ లో ప్రత్యేక పూజలు చేసినట్లు మంత్రి తెలిపారు, × మంత్రికి వేదపండితులు వేదాశ్వీర్వచనం ఇచ్చారు. తరువాత శ్రీ బడే హనుమాన్ జీ దేవాలయాన్ని సందర్శించి హనుమంతుడికి మొక్కులు సమర్పించారు.

# సమ్మెకు సిద్ధమయిన ఆర్టీసీ మజ్దూర్ యూనియన్

**హైదరాబాద్,ప్రజాబలం ప్రతినిధి:** హైదరాబాద్ రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్టీసీ సమస్యపై ఎన్ని మార్లు వినతి పత్రాలు సమర్పించిన కూడా ఎటువంటి సమాధానం రాకపోవడంతో సమ్మె కార్యక్రమానికి పిలుపు నివ్వడం జరుగుతుందని ఆర్టీసీ తెలంగాణ మజ్దూర్ యూనియన్ జనరల్ సెక్రటరీ థామస్ రెడ్డి పిలుపునిచ్చారు. గత 15 రోజులు క్రితం ఆర్టిసి ఎండి సజ్జనార్ కు వినతి పత్రాలు సమర్పించడంతో మంత్రి, ఉన్నతాధికారులతో సమీక్షించి వివరిస్తాననీ చెప్పి ఇప్పటివరకు ఎలాంటి సమాధానం లేదని ధ్వజమెత్తారు. 2 వేల 7 కోట్ల ఆర్టిసి కార్మికుల డబ్బులను ప్రభుత్వం తీసుకొని మొండి చేయి చూపిస్తుందని మండి పడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించుకుంటే సమ్మె బాట పడతామని హెచ్చరించారు.

# ఫాం హౌస్ కే పరిమితమైన కేసీఆర్ కి ప్రతిపక్ష హోదా ఎందుకు

సిద్ధిపేట గజ్వేల్ (మం) రిమ్మనగూడ గ్రామంలోని ఓ ప్రైవేటు హ్హటల్ లో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ మీడియా తో మాట్లాడారు. మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ హాజరయ్యారు

మహేష్ కుమార్ మాట్లాడుతూ ఫాం హౌస్ కే పరిమితమైన కేసీఆర్ కి ప్రతిపక్ష హోదా ఎందుకు. గజ్వేల్ ప్రజలను పట్టించుకోకుండా ఫాం హౌస్ లో కేసీఆర్ సేద తీరుతున్నారు. తెలంగాణలో బిఆర్ఎస్ దుకాణం బంద్ అయింది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఓడించడానికి బిఆర్ఎస్- బీజేపీ లోపాయికారి ఒప్పందంతో ఎన్నికలకు వస్తున్నాయి. పార్లమెంట్ ఎన్నికల్లో మాదిరిగానే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పరోక్షంగా బీజేపీకి బిఆర్ఎస్ పార్టీ మద్దతిస్తుంది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయడానికి బిఆర్ఎస్ పార్టీకి అభ్యర్థులు కరువయ్యారు. తెలంగాణలో 8 మంది బిజెపి ఎంపీలు ఉంటే బడ్జెట్ లో రాష్ట్రానికి గాడిద గుడ్డు తెచ్చారని అన్నారు.ఇక్కడి బీజేపీ నేతలకు మతం పేరిట రెచ్చగొట్టి రాజకీయంగా లబ్ధి పొందడం ఆనవాయితీ. కేటీఆర్ మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నాడు. బిఆర్ఎస్ లో కేటీఆర్, కవిత , హరీష్ మధ్య మూడు ముక్కలాట నడుస్తోంది. బీసీల గురించి బిఆర్ఎస్ నేతలు మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంది. కుల గణన సర్వేలో పాల్గొనని కేటీఆర్ , ఆయన కుటుంబ సభ్యులకు రీ సర్వే జరపమని అడిగే అర్హత లేదని అన్నారు.

# కొత్త రేషన్ కార్డులపై గందరగోళం..

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి: ఫిబ్రవరి 11,** తెలంగాణ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డుల జారీకి ముందుకు వచ్చింది. ఈమేరకు అర్హులను గుర్తించేందుకు గ్రామ/వార్డు సభలు నిర్వహించింది. జనవరి 26 నుంచి కొత్త రేషన్ కార్డుల జారీకి అనుమతి ఇచ్చింది. ఇప్పటికే మండలానికి ఒక గ్రామంలో ఎంపిక చేసిన అర్హులకు కార్డులు జారీ చేశారు. మిగతావారు మీ సేవ కేంద్రాల్లో దరకాస్తు చేసుకోవచ్చని ఆప్షన్ ఇచ్చింది. అయితే దీనిపై గందరగోళం నెలకొంది. అర్హులైన ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించాలని మీసేవ డైరెక్టర్ సివిల్ సప్లయ్ అధికారులకు లేఖ రాశారు. 24 గంటలు గడవక ముందే తన నిర్ణయం మార్చుకుంది. ప్రజాపాలన దరఖాస్తులు స్వీకరణ సమయంలో లిఖిత పూర్వకం దరఖాస్తులు పరిశీలనకే ప్రస్తుతం పరిమితం కావాలని నిర్ణయించింది. దీంతో మీసేవ కేంద్రాలకు పరుగులు పెట్టిన ప్రజలు అయోమయానికి గురయ్యారు. ఉదయం సైట్ ఓపెన్ అయి.. ఆ వెంటనే క్లోజ్ కావడంతో గందరగోలం నెలకొందికాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజాపాలన, ప్రజావాణి, ఇటీవల నిర్వహించిన గ్రామసభల్లో అర్హుల నుంచి దరఖాస్తులు స్వీకరించింది. తాజాగా పౌరసరఫరాల శాఖ ఈసేవ డైరెక్టర్‌కు కూడా లేఖ రాసింది. కొత్త రేషన్ కార్డుల కోసం వచ్చే దరఖాస్తులను తెలంగాణ వ్యాప్తంగా అన్ని మీసేవ కేంద్రాల్లో స్వీకరించాలని లేఖలో పేర్కొంది. ఈమేరకు అదే రోజు రాత్రి 8:30 గంటలకు మీ సేవ వెబ్‌సైట్‌లో ఆప్షన్ ఇచ్చింది. శనివారం ఉదయం వరకు ఆప్షన్ ఉంది. శనివారం ఉదయం ఈ ఆప్షన్ మాయమైంది. అప్పటికే అర్హులు మీసేవ కేంద్రాల వద్ద క్యూ కట్టారు. అయితే ఆప్షన్ తొలగించిన విషయం తెలియని మీసే వకేంద్రాల నిర్వాహకుల దరఖాస్తుల స్వీకరణకు ప్రయత్నించారు. తర్వాత ఆప్షన తొలగించిన విషయం గుర్తించి విషయం చెప్పడంతో అందరూ నిరాశగా వెనుదిరిగారు. దీనిపై సివిల్ సప్లయ్ అధికారులు క్లారిటీ ఇచ్చారు. ప్రస్తుతం ప్రజావాణి దరఖాస్తులను మాత్రమే ప్రాసెస్ చేస్తామని తెలిపారు. ఈ దరఖాస్తులను మీ సేవ కేంద్రాల ద్వారా ఆన్‌లైన్ చేయించడం తమ ఉద్దేశమన్నారు. ఇక ఇప్పటికే ఉన్న రేషన్ కార్డుల్లో ఏమైనా మార్పులు, చేర్పులు ఉంటే మీసేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

## మేడారం తర్వాత లింగమంతులస్వామి జాతరే

**నల్గొండ ప్రజాబలం ప్రతినిధి: ఫిబ్రవరి 11,** యాదవుల కుల దైవంగా ప్రసిద్ధి చెందిన పెద్దగట్టు లింగమంతులస్వామి జాతర ఈ నెల 16 నుంచి ప్రారంభం కానుంది. మేడారం తర్వాత తెలంగాణలో అతిపెద్దదిగా పిలువబడే గొల్లగట్టు జాతర రెండు సంవత్సరాలకు ఒకసారి జరుగుతుంది. పెద్దగట్టు జాతరను విజయంతంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేపట్టింది.యాదవుల కుల దైవంగా ప్రసిద్ధి చెందిన పెద్దగట్టు లింగమంతులస్వామి జాతర ఈ నెల 16 నుంచి ప్రారంభం కానుంది. మేడారం తర్వాత తెలంగాణలో అతిపెద్దదిగా పిలువబడే గొల్లగట్టు జాతర రెండు సంవత్సరాలకు ఒకసారి జరుగుతుంది. పెద్దగట్టు జాతరను విజయంతంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేపట్టింది.ఈ నెల 16న జాతర ప్రారంభమై ఫిబ్రవరి 20వ తేదీతో ముగియనుంది.జాతర ఏర్పాట్ల నిమిత్తం ప్రభుత్వం రూ.5 కోట్లు కేటాయిస్తూ ఇటీవలే ఉత్తర్వులు కూడా జారీ చేసింది. ఒక్క తెలంగాణ నుంచే కాకుండా పలు రాష్ట్రాల నుంచి లక్షలాదిగా వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టారు అధికారులు.ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని సూర్యాపేట జిల్లా కేంద్రానికి సుమారు ఐదు కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. హైదరాబాద్?విజయవాడ జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న దురాజ్ పల్లి గ్రామం ప్రక్కనే 'పాలశేర్లయ్యగట్టు' అని పిలుచుకునే గొల్లగట్టుపైన ఈ జాతర జరుగుతుంది. సుమారు 1000ఏళ్లుగా ఈ జాతర జరగుతుందని నిర్వాహకులు చెబుతున్నారు. శివుడినే లింగమంతుల స్వామిగా, శక్తి స్వరూపిణిగా చౌడమ్మను భక్తులు కొలుస్తారు.వాస్తవానికి ఎదురుగా ఉన్న ఉంద్రుకొండ పైన రెండు గుడులను కట్టి శివునికి నైవేద్యంతోను, చౌడమ్మకు జంతు బలులతోను ఈ జాతరను నిర్వహిస్తారు. ఇప్పటికీ పెద్దగట్టు గిరిదుర్గంపై ఈ గుడులున్నాయి. అందుకే దీనిని 'పెద్దగట్టు జాతర అని కూడా అంటారు. అయితే కొన్ని కారణాల వల్ల ప్రస్తుతం జాతరను నేటి పాలశేర్లయ్య గట్టుకు మార్చారు. సూర్యాపేట జిల్లా పెద్దగట్టు జాతరలో లింగమంతుల స్వామి దర్శనానికి భక్తులు భారీగా తరలి వస్తారు.శతాబ్దాల చరిత్ర కలిగిన ఈ జాతర గురించి స్థానికంగా అనేక కథలు ప్రచారంలో ఉన్నాయి. స్థానిక పురాణాల ప్రకారం, రాష్ట్రకూట రాజవంశానికి చెందిన ధ్రువుడు తన పేరు మీద ఇక్కడ ఒక గ్రామాన్ని నిర్మించాడని, అది తరువాత దురాజ్‌పల్లిగా మారిందని చెబుతారు. కాకతీయుల కాలంలో ఉంద్రు కొండపై శివకేశవ ఆలయాలు ఉండేవి. ఇక్కడ వార్షిక ఉత్సవాలు చాలా ఘనంగా జరిగేవి. ఈ ఉత్సవాల సమయంలో తన పూజ కోసం కొండపైకి వచ్చిన ఒక గర్భిణీ స్త్రీ జారిపడి మరణించింది. ఈ సంఘటనతో చలించిన ప్రభువు భక్తులకు సౌకర్యాలు కల్పించడానికి పాలశేర్లయ్య గట్టు పై లింగమంతులస్వామిగా కనిపించాడని స్థానిక ప్రజలు చెబుతారు.ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే లింగమంతుల జాతర ప్రారంభానికి 15 రోజుల ముందు దిష్టిపూజ ఉత్సవం జరుగుతుంది. మాఘశుద్ధ పాడ్యమి తర్వాత రెండవ ఆదివారం నాడు, ఉమ్మడి వరంగల్ జిల్లాలోని చీకటిపాలెం నుండి దిష్టిపూజ కుంభాన్ని దేవరపేటకు తీసుకువస్తారు. మకరతోరణం, ఇతర ఆభరణాలను సూర్యాపేట నుండి పెద్దగట్టుకు తీసుకువచ్చి అలంకరిస్తారు. ప్రతి ఆదివారం, సోమవారం పూజలు జరుగుతాయి. ఈ జాతర ఐదు రోజుల పాటు కొనసాగుతుంది.యాదవుల వంశ దేవత అయిన చౌడమ్మ ఆలయాలు సూర్యాపేట, దురాజ్‌పల్లి, పెన్‌పహాడ్ గ్రామాలలో తప్ప మరెక్కడా కనిపించకపోవడం గమనార్హం. పండుగలో భాగంగా ఒక పొట్టేలును తీసుకువచ్చి, పువ్వులు, పసుపు, కుంకుమలతో పూలమాలలు వేసి దేవుడు దిక్కువైపు వదిలేస్తారు. గొర్రె జల్తి ఇవ్వగానే మొక్కు తీర్చుకుంటారు.లింగమంతు స్వామి శాఖాహారి కాబట్టి తనకు నైవేద్యాలు సమర్పిస్తారు. ఇతర దేవతలకు జంతుబలులు ఇస్తారు. భక్తులు పండుగకు ఒక రోజు ముందు వస్తారు. పురుషులు ఎర్రటి బట్టలు ధరిస్తారు. కాళ్ళకు గజ్జెలు కట్టుకుంటారు. దిలేం బల్లెం శబ్దాల మధ్య నడుస్తారు. "ఓ లింగా.. ఓ లింగా" అని అరుస్తారు. మహిళలు తడి బట్టలు ధరించి, పసుపు, కుంకుమ, పూల దండలు, ధూపం కర్రలతో అలంకరించబడిన మంద గంపను తలపై వేసుకుని నడుస్తారు. పిల్లలు లేని స్త్రీలు బోనం కుండను తీసుకువెళతారు. పిల్లలు లేనివారు స్నానం చేసి తడి దుస్తులతో ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేస్తే, భగవంతుని దయతో వారికి పిల్లలు కలుగుతారని నమ్ముతారు.

# కేసీఆర్ మౌన వ్యూహం ఏమిటో...



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** ఫిబ్రవరి 11, పదిహేనేళ్లుగా అక్కడ గులాబీ గుబాళింపు ఓ రేంజ్ అన్నట్టు..! ఏ ఎన్నిక జరిగినా కారే దూసుకుపోయేది. కట్ చేస్తే ఇప్పుడు సీన్ మొత్తం రివర్స్ అయ్యింది. ఒక ఎమ్మెల్సీ ఎన్నిక విషయంలో తర్జన భర్జన పడుతోంది ఉద్యమ పార్టీ. ఇంతకీ ఆ ఎన్నికేంటి? పింక్ పార్టీ సైలెన్స్‌కు కారణమేంటి..? అన్నదీ హాట్ టాపిక్‌గా మారింది.గులాబీ బాస్ కేసీఆర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంపై క్షేత్ర స్థాయిలో ప్రజలు చాలా కోపంగా ఉన్నారు. కాంగ్రెస్ నేతలు కనిపిస్తే కొట్టేంత కోపం మీద ఉన్నారని తనదైన శైలిలో విమర్శలు చేశారు. తాను కొడితే మామూలుగా ఉండదు అంటూ కార్యకర్తలను ఉత్తేజపరిచే ప్రయత్నమూ చేశారు. ఆ నేపథ్యంలోనే పార్టీకి పట్టుకొమ్మలాంటి ఉత్తర తెలంగాణలో జరుగతున్న టీచర్, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసి ప్రభుత్వంపై ఉన్న ప్రజా వ్యతిరేకతను క్యాష్ చేసుకునే అవకాశాన్ని మాత్రం వదిలేస్తున్నారట.మరోవైపు బీఆర్ఎస్ నుంచి పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు పడి త్వరలోనే ఎన్నికలు వస్తాయని శ్రేణులు సిద్దంగా ఉండాలని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ విషయం పట్టించుకోకుండా అసెంబ్లీ ఉప ఎన్నికలకు రెడీగా ఉండండి. స్థానిక ఎన్నికలకు సమాయత్తంగా ఉండండి అంటూ చెబుతున్నారట చిన్న బాస్. ప్రత్యర్థులతో కలబడి నిలబడాల్సిన సమయంలో కాడెత్తేసే విధంగా మాటలు చెప్పడం వెనక దాగిఉన్న మర్మమేంటి అనేది హాట్ టాపిక్ అయింది.

పార్టీ పెద్దలు వేదికల మీద చెబుతున్న దానికి గ్రౌండ్‌లో ఉన్న రియాల్టీకి సరిపోవడం లేదట. లేకపోతే పార్టీకి గుండెకాయ లాంటి చోట జరుగుతున్న ఎన్నికలను గులాబీ పార్టీ ఎందుకు నెగ్లెక్ట్ చేస్తుంది..? టైట్ ఫైట్ ఇవ్వాల్సిన చోట పెద్ద లీడర్లు లైట్ అన్నట్టుగా ఎందుకు ఉంటున్నారు అనేది అర్దంగాక క్యాడర్ బుర్రలు హీటెక్కుతున్నాయట..ఎన్నికలు వచ్చాయంటే కారు పార్టీ టికెట్ కోసం ఓ రేంజ్‌లో పోటీ ఉండేది. ఆ పార్టీకి స్ట్రాంగ్ జోన్‌గా పరిగణించే ఉత్తర తెలంగాణలో అయితే టికెట్ వస్తే అదే పదివేలు అన్నట్టుగా ఉండేది. దానికి తగ్గట్టుగానే ఎన్నికలు ఏవైనా బీఆర్ఎస్ పార్టీకి ఇతర పార్టీలకు మధ్యే పోటీ అన్నట్టుగా ఉండేది. కానీ ప్రస్తుతం సీన్ రివర్స్ అయింది. గత రెండు దశాబ్దాలుగా చాంపియన్ గా ఉన్న గులాబీ పార్టీకి ఎన్నికల్లో పోటీ చేయాలంటే గుబులు మొదలయిందట.ప్రస్తుతం జరుగుతున్న పట్టభద్రులు, టీచర్ ఎమ్మెల్సీ స్థానాల్లో బీఆర్ఎస్ పార్టీ బరిలోకి దిగకపోవడంపై పలు రకాల చర్చలు జోరందుకున్నాయి. నాలుగు ఉమ్మడి జిల్లాలు, 42 అసెంబ్లీ స్థానాలు, ఆరు పార్లమెంట్ స్థానాల్లో ప్రభావం చూపించే ప్రతిష్టాత్మక ఎన్నికల్లో ప్రధాన ప్రతిపక్ష పార్టీ పోటీ చేయకపోవడం రాజకీయంగా హాట్ టాపిక్‌గా మారింది. పార్టీ అగ్రనేత కేసీఆర్ సహా హరీష్, కేటీఆర్, కవితలు ఈ స్థానం పరిధిలోనే ప్రాతినిధ్యం వహిస్తుండటం విశేషం.సమకాలీన రాజకీయాల్లో సమర్ధవంతమైన స్ట్రాటజీ ఉన్న నేతగా కేసీఆర్‌కు పేరుంది. సర్వేలు, ఒపినీయన్స్ ఆధారంగా పక్కా ప్లాన్‌తో బరిలోకి దిగుతాడనే పేరున్న వ్యూహకర్త, ఎన్నికల్లో పోటీకి వెనుకంజ ఎందుకు వేస్తున్నారనేదీ డాలర్ల ప్రశ్నగా మిగిలింది. వరుస ఓటముల ప్రభావం ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, మెదక్ జిల్లాల పట్టభద్రుల స్థానం ఎన్నికలపై పడిందట. అదీగాక పార్టీ అధికారంలో ఉన్న సమయంలో ఈ స్థానానికి జరిగిన ఎన్నికల్లో ఓడిపోవడం కూడా అధినేత అనాసక్తిగా ఉండటానికి ఓ కారణమంటున్నారు నేతలు.గత మూడు నెలల నుంచే ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఏర్పాట్లు చేసుకుంటున్నారు అన్ని పార్టీల అభ్యర్థులు. బీఆర్ఎస్ తరపున కూడా పలువురు ఆశావహులు తమ ప్రయత్నాలు తాము చేసుకున్నారు.. ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైనప్పటికీ గులాబీ పార్టీ నుంచి పోటీ విషయంలో ఎటువంటి సంకేతాలు లేకపోవడంతో పోటీ చేద్దాం అనుకున్నవారు సైలెంట్ అయ్యారు. కాంగ్రెస్ తన ఆనవాయితికి భిన్నంగా ఈసారి నామినేషన్ల కంటే ముందుగానే అభ్యర్థిని ప్రకటించడంతో ఆ పార్టీ నుంచి టికెట్ ఆశించి భంగపడిన వారిని బరిలో దింపేందుకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా గులాబీ నేతలు ప్రయత్నాలు చేశారట.అభ్యర్థి సొంత బలానికి పార్టీ మద్దతు తోడైతే విజయం సాధించే అవకాశాలున్నాయని పార్టీ పెద్దలు కేటీఆర్, హరీష్‌లను కన్విన్స్ చేసే ప్రయత్నాలు చేశారట. ఇదే విషయాన్ని అధినేత కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లారట. పోటీ గురించి ఆయనకు వివరించే ప్రయత్నం చేయగా ఆయన మౌనమే ఆయన సమాధానం కావడంతో మిన్నకుండిపోయారట ఆ ఇద్దరు నేతలు. దీంతో చేసేదేమీ లేక ఆశలు వదులుకోవాలని ఉమ్మడి కరీంనగర్ నేతలకు సంకేతాలిచ్చేశారట.ఇదిలావుంటే, మరి కొద్దిసేపట్లో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థిని ప్రకటించబోతుందని సోషల్ మీడియాలో హల్చల్ చేసిన గులాబీ దళం ఒక్కసారిగా సైలెంట్ అయ్యింది. మరోవైపు నియోకవర్గ స్థాయిలో పట్టించుకోవాల్సిన ఇంచార్జిలు నేతలు తమకేం పట్టనట్టు ఉండటం? ఇప్పుడు పార్టీ కీలకమైన ఎన్నికల్లో పోటీ చేయకపోవడంతో నవ్వే వారి ముందు బొక్కా బోర్లా పడ్డట్టుగా మారిందట గులాబీ పార్టీ చోటా మోటా నేతల పరిస్థితి. పైగా అన్ని పార్టీలు ఎమ్మెల్సీ ఎన్నికల హడావుడిలో ఉంటే తమను మాత్రం స్థానిక ఎన్నికలకు సిద్దం కావాలని లీడర్లు పిలుపు నివ్వడంతో పుండు మీద కారం చల్లినట్టుగా మారిందట.అయితే పట్టభద్రుల ఎన్నికల్లో పోటీకి వెనుకంజ వేయడం వెనక వేరే వ్యూహాలు ఉన్నాయట ఆ పార్టీకి. ఈ ఎన్నికల్లో పోటీ చేయాలంటే వ్యయప్రయాసలతో కూడి వ్యవహారం కావడం.. నాలుగు ఉమ్మడి జిల్లాలకు తెలిసిన నేత దొరక్కపోవడం ఓ కారణమంటున్నారు. అదీగాక కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఈ ఏడాదిలో కొన్ని ఉద్యోగాలు ఇవ్వడంతో గ్రాడ్యుయేట్స్ ఆ పార్టీ పట్ల సాఫ్ట్ కార్నర్‌తో ఉన్నారనే నిర్ధారణకు వచ్చారట గులాబీ బాస్. మూడు నెలల క్రితం నిర్వహించిన ఓ సర్వే రిజల్ట్ ఏమంత ఆశాజనకంగా లేకపోవడంతో బరిలోకి దిగడం లేదనే ప్రచారం సాగుతుంది. మరోవైపు, బీఆర్ఎస్ టికెట్ ఆశించిన నేతలు ఇప్పుడు ఇండిపెండెంట్ గా బరిలోకి దిగనున్నారు. ఫిబ్రవరి పది వరకు నామినేషన్స్ గడువు ఉంది. చూడాలి మరీ చివరి క్షణంలో ఏ నిర్ణయం వస్తుందో..!

# బరిలో ఉంటామన్న కడియం శ్రీహరి



**వరంగల్ ప్రజాబలం ప్రతినిధి: ఫిబ్రవరి 11,** పార్టీ ఫిరాయింపుల వ్యవహారంలో కొద్ది రోజులుగా తెలంగాణ రాష్ట్రంలో రకరకాల చర్చలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సంచలన వ్యాఖ్యలు చేశారు. పార్టీ ఫిరాయింపుల వ్యవహారంలో కోర్టు తీర్పు ఎలా వచ్చినప్పటికీ శిరసా వహిస్తానని కడియం శ్రీహరి పేర్కొన్నారు.కొద్దిరోజులుగా తమ పార్టీ నుంచి కాంగ్రెస్లో చేరిన ఎమ్మెల్యేలపై వేటు వేయాలని భారత రాష్ట్ర సమితి హైకోర్టు, సుప్రీంకోర్టు మెట్లు ఎక్కుతోంది. కచ్చితంగా ఉప ఎన్నికలు వస్తాయని.. ఆ ఎమ్మెల్యేలపై వేటు పడుతుందని చెబుతోంది. ఈ విషయంలో భారత రాష్ట్ర సమితి కార్య నిర్వాహ అధ్యక్షుడు కేటీఆర్ పట్టుదలని విక్రమార్కుడి లాగా న్యాయస్థానాలలో పోరాటాలు చేస్తున్నారు.కానీ అదే తన పార్టీ అధికారంలో ఉన్నప్పుడు.. తన తండ్రి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు.. 36 మంది ఎమ్మెల్యేలను భారత రాష్ట్ర సమితిలోకి రెండు పర్యాయాలు ఎందుకు ఆహ్వానించారో మాత్రం కేటీఆర్ చెప్పడు. పైగా దానిని ప్రజాస్వామ్య విజయంగా చెబుతుంటాడు. 36 మంది ఎమ్మెల్యేలను తన పార్టీలోకి చేర్చుకోవడానికి నాడు భారత రాష్ట్ర సమితి అధినేత కేసిఆర్ రాజకీయ పునరేకీకరణగా అభివర్ణించారు. అంతేకాదు అది రాజకీయాలలో గుణాత్మకమైన మార్పుకు నాంది పలికిందని జబ్బలు చేర్చుకున్నారు. పైగా ఎమ్మెల్యేలను ఆయా పార్టీలు కాపాడుకోవాలని.. మా విధానాలు నచ్చి వారు మా పార్టీలో చేరితే మేము ఎందుకు వద్దంటామని కెసిఆర్ సుభాషితాలు చెప్పారు. కానీ ఇప్పుడు మాత్రం ప్రజాస్వామ్య విలువల గురించి మాట్లాడుతున్నారు. కాంగ్రెస్ పార్టీ లో చేరిన ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించాలని కోరుతున్నారు. భారీగా డబ్బు ఖర్చుపెట్టి కోర్టులలో కేసులు వేసి.. ప్రజాస్వామ్య సూత్రాల గురించి వల్లిస్తున్నారు. అదేంటో అధికారం కోల్పోయిన తర్వాత భారత రాష్ట్ర సమితి పూర్తిగా ప్రజాస్వామ్య ధోరణిలో వెళ్తుంది. అదే అధికారంలో ఉన్నప్పుడు ఎలా వ్యవహరించిందో ఆ పార్టీ పెద్దలు మర్చిపోయారు కాబోలు. ఇటీవల కేటీఆర్ ఢిల్లీ వెళ్ళినప్పుడు.. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై వేటువేయాలని డిమాండ్ చేశారు. విలేకరుల సమావేశం పెట్టి మరీ విమర్శలు చేశారు..పార్టీ ఫిరాయింపుల వ్యవహారంలో కొద్ది రోజులుగా తెలంగాణ రాష్ట్రంలో రకరకాల చర్చలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సంచలన వ్యాఖ్యలు చేశారు. పార్టీ ఫిరాయింపుల వ్యవహారంలో కోర్టు తీర్పు ఎలా వచ్చినప్పటికీ శిరసా వహిస్తానని కడియం శ్రీహరి పేర్కొన్నారు. ఉప ఎన్నికలు వచ్చిన ఎదుర్కొంటానని స్పష్టం చేశారు. పారిపోయే పరిస్థితి అసలే లేదని తేల్చి చెప్పారు. ఫిరాయింపులపై మాట్లాడే అవకాశం భారత రాష్ట్ర సమితి పార్టీకి ఎక్కడిదని ఆయన అన్నారు.. గడచిన పది సంవత్సరాలలో 36 మంది ఎమ్మెల్యేలను భారత రాష్ట్ర సమితి లోకి చేర్చుకొని.. మంత్రులను చేసిన ఘనత ఎవరిదని ప్రశ్నించారు.." ప్రజాస్వామ్య విలువల గురించి భారత రాష్ట్ర సమితి మాట్లాడడం దెయ్యాలు వేదాలు వల్లించినట్టు ఉంటుంది. పార్టీ ఫిరాయింపుల వ్యవహారంలో కోర్టు తీర్పు ఎలా ఉన్నప్పటికీ భయపడేది లేదు. నేను ప్రజల మనిషిని. ప్రజల్లో ఉన్న మనిషిని. ఎన్నికలను కచ్చితంగా ఎదుర్కొంటాను. కచ్చితంగా ప్రజల మెప్పు మరోసారి పొందుతాను. అందులో అనుమానం లేదు. నేను ప్రజలలో నుంచి వచ్చిన నాయకుడిని. రబ్బర్ స్టాంప్ నాయకుడిని కాదు.. నాకు సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉంది. ఎన్నో పదవులు అనుభవించాను. అన్నింటికీ న్యాయం చేశాను. ఇప్పుడు కూడా నన్ను ఎన్నుకున్న ప్రజలకు న్యాయం చేస్తూనే ఉన్నాను. ఇలాంటి ప్రతి ఘటనలు ఎదురైనా ధైర్యంగా ఎదుర్కొంటానని" కడియం శ్రీహరి వ్యాఖ్యానించారు.. ఇటీవల పార్లమెంట్ ఎన్నికల్లో కడియం శ్రీహరి కుమార్తె కడియం కావ్యకు భారత రాష్ట్రపతి వరంగల్ పార్లమెంటు స్థానాన్ని కేటాయించింది. అయితే దానిని తప్పుపడుతూ కడియం కావ్య.. తాను భారత రాష్ట్ర సమితి నుంచి పోటీ చేయలేనని.. ఆ పార్టీలో ఉండలేనని.. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న పార్టీలో తాను కొనసాగలేనని కేసీఆర్ కు లేఖ రాసింది. అంతేకాదు వరంగల్ పార్లమెంటు స్థానం నుంచి కాంగ్రెస్ తరపున పోటీ చేసి విజయం సాధించింది..

# స్థానిక ఎన్నికలకు రంగం సిద్ధం

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి: ఫిబ్రవరి 11,** స్థానిక ఎన్నికల సమరానికి తెలంగాణ సిద్ధం కాబోతుంది..! ప్రభుత్వం నుంచి గ్రీన్ సిగ్నల్ రాగానే ఎన్నికల సంఘం నుంచి అధికారికంగా ప్రకటన రానుంది. సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నిర్వహణపై షెడ్యూల్ ప్రకటించే అవకాశం ఉంది. త్వరలోనే షెడ్యూల్ వెల్లడయ్యే సూచనలు ఉన్నాయి.స్థానిక ఎన్నికల విషయంలో ఎన్నికల సంఘం పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తోంది. సిబ్బంది శిక్షణ, ఎన్నికల నిర్వహణ విషయంలో పక్కా ప్రణాళికలను సిద్ధం చేసే పనిలో పడింది. ఇదే విషయంపై అన్ని జిల్లాల కలెక్టర్లతో సమీక్షలు కూడా చేస్తోంది. ఇదిలా ఉంటే మరోవైపు షెడ్యూల్ రాకముందే ప్రధాన పార్టీలు వ్యూహాలకు పదునుపెట్టే పనిలో పడ్డాయి.రాష్ట్ర ఏర్పాటు తర్వాత తొలిసారిగా అధికారంలోకి వచ్చిన హస్తం పార్టీ? ఈసారి పంచాయతీ, మండల, జిల్లా పరిషత్ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోనుంది. క్షేత్రస్థాయిలో ఉన్న నేతలు కూడా?. పార్టీ గెలుపు కోసం కృషి చేసే దిశగా అడుగులు వేసే పనిలో ఉన్నారు. హస్తం జెండా ఎగరవేయటమే లక్ష్యంగా నియోజకవర్గాల్లోని ఎమ్మెల్యేలు, ముఖ్య నేతలు పావులు కదిపేస్తున్నారు. షెడ్యూల్ వచ్చే నాటికే గ్రౌండ్ క్లియర్ గా ఉండాలని కాంగ్రెస్ అధినాయకత్వం భావిస్తోంది. ఇక అధికార పార్టీపై ఉన్న వ్యతిరేకతను అనుకూలంగా మలుచుకోని స్థానిక పోరులో సత్తా చాటాలని బీఆర్ఎస్ తో పాటు బీజేపీ చూస్తున్నాయి.రాబోయే స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలని ఆశావాహులు పావులు కదిపేస్తున్నారు. రిజర్వేషన్ల ఖరారుపై స్పష్టత రాగానే? మరింత దూసుకెళ్లాలని భావిస్తున్నారు. చాలా రోజులుగా గ్రౌండ్ ప్రిపేర్ చేసుకుంటున్నారు. గెలుపు కోసం అవసరమైన అన్ని మార్గాలను అన్వేషిస్తున్నారు. ఈసీ నుంచి ప్రకటన వెలువడితే? పల్లెల్లో పొలిటికల్ హీట్ మరింత పెరగనుంది.

స్థానిక ఎన్నికలు – ముఖ్యమైన అంశాలు:

రాష్ట్రంలోని గ్రామపంచాయతీల్లోని సర్పంచ్ లో పదవీ కాలం గతేడాది జనవరి 31వతో ముగిసింది. ఆ తర్వాత నుంచి గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతోంది.

2024 జూన్ మాసంలోనే ఎంపీటీసీలు, జడ్పీటీసీల పదవీ కాలం కూడా ముగిసింది. ఈ స్థానాలకు కూడా ఎన్నికలు జరగాల్సి ఉంది.

పదవీకాలం ముగిసిన తర్వాత వెంటనే నిర్వహించే అవకాశం ఉన్నప్పటికీ? ఆ తర్వాత సార్వత్రిక ఎన్నికలు రావడంతో ఎన్నికలు వాయిదా పడ్డాయి. ఆ తర్వాత కుల గణన కార్యక్రమం చేపట్టడంతో ఆలస్యమైంది.

ఈ ఫిబ్రవరి నెలలోనే స్థానిక ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యే అకాశం ఉంది. ముందుగా ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు ఉంటాయా..? లేక పంచాయతీ ఎన్నికలు ఉంటాయా..? అనే దానిపై ప్రకటన వెలువడాల్సి ఉంటుంది.

బీసీ డెడికేషన్ కమిషన్ నివేదిక ప్రభుత్వానికి అందనుంది. దీనిపై చర్చించి? స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్ల కోటాను ప్రభుత్వం ఖరారు చేసే అవకాశం ఉంది.

రిజర్వేషన్ల కోటా ఖరారైన తర్వాత పాటు ఎన్నికల తేదీలపైనా రాష్ట్ర ఎన్నికల కమిషన్ కు ప్రభుత్వం తన నిర్ణయాన్ని తెలియజేసే అవకాశం ఉంటుంది. సర్కార్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వగానే వెంటనే ఎన్నికల ప్రకటన ఉంటుంది.

పంచాయతీ, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల కోసం అధికారులు, సిబ్బందికి ఫిబ్రవరి 15లోగా శిక్షణ పూర్తి చేయాలని ఎన్నికల సంఘం ఉత్తర్వులు జారీ చేసింది. జిల్లాల్లోని ఎన్నికల సిబ్బందికి వెంటనే శిక్షణ ప్రారంభించి పూర్తి చేయాలని సూచించింది.

ఇప్పటికే గ్రామ పంచాయతీల ఎన్నికల కోసం పోలింగ్ కేంద్రాలను ఈసీ గుర్తించింది. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నిర్వహణకు సైతం సిద్ధం చేయాలని స్పష్టం చేసింది. ఆ దిశగా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని సూచించింది. ఓటర్ల జాబితా ముసాయిదాలను కూడా దిశానిర్దేశం చేసింది.

ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో పార్టీల గుర్తులపై ఎన్నికల సంఘం శుక్రవారం నోటిఫికేషన్ కూడా విడుదల చేసింది.

ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ఎన్నికల సంఘం అన్ని జిల్లాల కలెక్టర్లతో సమావేశం నిర్వహించనుంది. ఈలోపు ఎన్నికల షెడ్యూల్ పై స్పష్టత వస్తుందని అధికారులు భావిస్తున్నారు.

# హైదరాబాద్ చేరుకున్న ఛత్తీస్ గడ్ ఇంచార్జ్ సచిన్ పైలెట్

హైదరాబాద్ ఛత్తీస్ ఘడ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జం? సచిన్ పైలట్ సోమవారం ఉదయం హైదరాబాద్ కు వచ్చారు. అయనకు పలువురు రాష్ట్ర కాంగ్రెస్ నేతలు స్వాగతం పలికారు. ఓ ప్రైవేటు కార్యక్రమం లో పాల్గొనేందుకు అయన హైదరాబాద్ వచ్చారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలకు నామినేషన్ వేసిన పూల రవీందర్



వరంగల్ -ఖమ్మం -నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్లలో భాగంగా సోమవారం స్వతంత్ర అభ్యర్థి పూల రవీందర్ గా నామినేషన్ దాఖలు చేసారు.

# చిలుకూరు బాలజీ ప్రధానార్చకులు రంగరాజన్ పై విచక్షణారహిత దాడి..



హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి: ఫిబ్రవరి 11తెలంగాణలో ప్రముఖ ఆలయమైన చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకులు, టెంపుల్ ప్రొటెక్షన్ మూమెంట్ ఫౌండర్ రంగరాజన్ అతని తండ్రి సౌందర్య రాజన్ లపై దాడి జరిగింది. శుక్రవారం జరిగిన దాడి ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. హిందూ ధర్మం, ఆలయాల వ్యవస్థపై జరుగే దాడులను నిత్యం ప్రశ్నిస్తూ.. రంగరాజన్ ప్రజల్లో అవగాహన కల్పిస్తుంటారు. విదేశాల్లో ఉన్నత ఉద్యోగం మారేసి.. తరాలుగా వారి ఆధీనంలోని చిలుకూరు ఆలయంలో ప్రధానార్చకులుగా పూజాక్రతువులు నిర్వహిస్తున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో రంగరాజన్ సుపరిచితులు.. అలాంటి వ్యక్తిపై దాడి జరగడం సంచలనంగా మారింది. వివిధ వర్గాలు, సంఘాలు.. ఈ ఘటనపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.ఆలయ ప్రాంగణంలోని రంగరాజన్ ఇంట్లోకి రాత్రివేళ చొరబడిన దుండగులు.. ఆయన, వృద్ధులైన ఆయన తండ్రి పై విచక్షణారహితంగా దాడి చేసి, గాయపరిచారు. ఈ ఘటనకు సంబంధించి.. దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలంటూ రంగరాజన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దాంతో.. ఈ దాడి ఘటన వెలుగులోకి వచ్చింది. ఇ?ద ఘటనకు సంబంధించిన ఓ వీడియో సైతం బయటకు వచ్చింది. దాంతో.. అన్ని వర్గాల ప్రజల నుంచి తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తం అవుతున్నాయి.దేశ వ్యాప్తంగా ఎంతో ప్రాచుర్యం పొందిన రంగరాజన్ గారిపై దాడిని రెండు రోజులు అవుతున్న బయటకు రాకుండా గోప్యంగా ఉంచడంపైనా పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. రంగరాజన్ సైతం ఈ విషయంపై పూర్తి వివరాలు తెలిపేందుకు నిరాకరించారు. తమపై దాడి జరిగిందని, పోలీసులకు ఫిర్యాదు చేశామని మాత్రమే వెల్లడించారు. అంతకు మించి తాను ఇంకేమి మాట్లాడను అంటూ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ విషయంపై విచారణ చేపట్టిన పోలీసులు దాడి కేసులో ఒకరిని అరెస్టు చేసినట్లు తెలిసింది. దాడికి పాల్పడిన వారిలో వీరరాఘవ రెడ్డి అనే వ్యక్తిని అరెస్టు చేసినట్టు తెలిపారు. మిగతా నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. త్వరలోనే ఈ ఘటనకు సంబంధించిన వివరాలు తెలుపుతామని, నిందితులను అదుపులోకి తీసుకుంటామని ప్రకటించారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చిలుకూరు బాలాజీ ఆలయం సమీపంలోని రంగరాజన్ నివాసానికి వచ్చిన కొందరు.. రామ రాజ్యాం స్థాపనకు మద్ధతివ్వాలని కోరారు. అందుకు ఆయన నిరాకరించడంతో వారు వాగ్వాదానికి దిగి దాడికి పాల్పడ్డారు. అడ్డుకునేందుకు ప్రయత్నించిన ఆయన కుమారుడిపైనా దాడికి పాల్పడ్డారు అని తెలిపారు.రంగరాజన్, సౌందర్య రాజన్ లపై దాడి విషయమై హిందూ సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నా?యి. దాడికి? పాల్పడిన వాళ్లు, అందుకు సహకరించిన వారిపై చర్యలు తీసుకోవాలని, వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నారు. సున్నితమైన వ్యవహారం కావడం, హిందూ సంఘాలు, కార్యకర్తలు.. నిరసనలకు దిగే అవకాశం ఉండడంతో పోలీసులు జాగ్రత్తగా వ్యవహరిస్తున్నారు. దాడులకు కారణమైన వాళ్లను పట్టుకునే పనిలో ఉన్నారు.హిందూ సమాజాన్ని భక్తి మార్గం వైపు నడిపించడంలో, వివిధ సమస్యలపై తనదైన అభిప్రాయాన్ని వ్యక్తం చేయడంలో చిలుకూరు ఆలయ ప్రధానార్చకులు రంగరాజన్ ముందుంటారు. రాష్ట్రంలో ఎక్కడ సనాతన ధర్మానికి ఇబ్బంది కలిగినా తాను ముందుంటానని చెబుతుంటారు. అలాంటి వ్యక్తిపై దాడితో.. ఆయా వర్గాల ప్రజల నుంచి వ్యతిరేకత వ్యక్తం అవుతోంది.

# కాంగ్రెస్ లో ఏం జరుగుతోంది...

హైదరాబాద్, ఫిబ్రవరి 11 తెలంగాణ ఇచ్చిన పార్టీగా పదేళ్ల తర్వాత రాకరాక అధికారం వచ్చింది. మరి దాన్ని నిలుపుకోవాలంటే ఏం చేయాలి.. మార్పు కావాలి కాంగ్రెస్ రావాలన్నారు. మరి కాంగ్రెస్ వచ్చింది.. కానీ పార్టీలో ఏం జరుగుతోంది? ఏడాదికే జనంలో పలచన అయిపోయేంతగా లుకలుకలు బయటపడాలా? బలహీనంగా ఉన్నా.. బలంగా ఉన్నామనే చెప్పుకోవాలి.. లోపాలుంటే అంతర్గతంగా సరిదిద్దుకోవాలి.. కానీ బహిరంగ విమర్శలు దేనికి? అందరికీ నచ్చే.. అందరూ మెచ్చే నిర్ణయాలే కదా ఇప్పుడు జరుగుతున్నాయి. అంతిమంగా ప్రజలకు మేలు జరిగేవే చేస్తున్నారు కదా.. ఒక్క లైన్ పై ఉండాల్సిన పరిస్థితుల్లో లైన్ దాటితే ఏమవుతుంది అనుకోవచ్చు. కానీ జరిగేది జరుగుతుంది. అందుకే అందరినీ ఒక్కతాటిపైకి తెచ్చేందుకు నిర్వహించిన సీఎల్పీ సమావేశం చాలా ప్రశ్నలకు సమాధానమిచ్చింది. ప్రజాప్రతినిధుల మధ్య సఖ్యత పెరిగేలా వాతావరణం కల్పించింది.రాజకీయ నాయకులు అధికారంలో ఉన్నప్పుడు ఎవరైనా సలహాలు, సూచనలు ఇస్తే తప్పకుండా తీసుకోవాలి. ఎదుటివారు చెప్పేది సీఎం సావధానంగా వింటున్నారు. అందరికీ అందుబాటులో ఉన్నారు. ఎవరు వచ్చినా కాదనకుండా కలుస్తున్నారు. గతంలో ఇలాంటి పరిస్థితి లేదు కదా. తమ నియోజకవర్గానికి ఇది కావాలి అని వెళ్తే కాదనకుండా చేస్తున్న పరిస్థితి చూడడం లేదా? ప్రస్తుతం కాంగ్రెస్ లో సిచ్యువేషన్ ఎలా ఉందంటే చాలా మంది రిలాక్స్ మోడ్ లో కనిపిస్తున్నారు. అందుకే లేటెస్ట్ గా పెట్టిన సీఎల్పీ మీటింగ్ ఒక అలర్ట్ అయితే ఇచ్చింది. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 21 వేల కోట్ల రుణమాఫీ చేసినా.. 55 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చినా దాన్ని అందిపుచ్చుకోవడం లేదన్న చర్చ అయితే నడుస్తోంది. పైరవీలు, పరేషాన్లు ఎందుకన్న టాక్ కూడా నడుస్తోంది.జనంలో ఉండకుండా.. చేసింది గొప్పగా ప్రచారం చేసుకోకుండా తిప్పలెందుకన్న టాక్ కూడా వచ్చింది. పార్టీ లీడర్ షిప్ లైన్ లో పని చేయాల్సిన బాధ్యత లేదా? పార్టీ ఫస్ట్ పర్సన్ సెకండ్ అని పీసీసీ చీఫ్ ఎందుకు అనాల్సి వస్తోందన్నది హస్తం పార్టీలో ఇప్పుడు అందరూ ఆలోచించుకోవాల్సిన టైమ్. నాకేమిస్తారు.. నాకేం కావాలి.. బదులు పార్టీకి ఏం కావాలి.. జనంలో ఇంకా బలం పెంచుకోవడం ఎలా అన్న యాంగిల్ లో ఆలోచిస్తే పదవులు వాటంతట అవే వస్తాయన్న చిన్న లాజిక్ మిస్ అయితే ఎలా? అందుకే ఇంట్రాస్పెక్షన్ చేసుకోవాల్సిన టైం వచ్చేసిందన్నది ఇప్పుడు వస్తున్న మాట. సమస్య ఉంది.. పరిష్కారం కావాలి.. అంత మాత్రానికే సీక్రెట్ మీటింగ్స్ డిన్నర్ మీటింగ్స్ ఎందుకన్నది పార్టీ మాట.తెలివితో పాటు నిజాయితీ, నమ్మకం కూడా ముఖ్యమే.. లోపల ఒకలా.. బయట ఒకలా ఉంటే కుదురుతుందా? తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు బీజేపీ వైపు ఎడ్జ్ పెరిగినా.. రేవంత్ రెడ్డి దూకుడుతో అంతా కాంగ్రెస్ వైపు టర్న్ అయింది. అప్పుడున్న టీమ్ వర్క్ అధికారంలో ఉన్నప్పుడు కూడా కంటిన్యూ అయితే ఇంకా బలం పుంజుకుంటారని తెలియదా..? ఇది పోటీ యుగం. కళ్లు మూసి తెరిచేలోపు చాలా జరిగిపోతుంటాయి. సహజంగానే అధికారంలో ఉన్న వారిపై అన్ని వైపుల నుంచి ఫోకస్ ఉంటుంది. విమర్శలు వచ్చి పడుతూనే ఉంటాయి. వాటిని ఎదుర్కోకుండా.. విమర్శలు పెరిగేలా వాతావరణం సృష్టిస్తే నష్టం జరిగేదెవరికన్నది చర్చకు పెట్టిన మ్యాటర్.తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తూనే ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలుపై ఫోకస్ పెట్టింది. మహిళలకు ఫ్రీ బస్సు వచ్చింది. 200 యూనిట్ల దాకా ఫ్రీ కరెంట్ వస్తోంది. 500 రూపాయలకే సిలిండర్లు ఇస్తున్నారు. తాలు తప్ప తేమ ఇలా కొర్రీలు లేకుండా ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేసి రైతుల అకౌంట్లలో వేశారు. గత పదేళ్లతో పోలిస్తే వచ్చిన మార్పు ఇది కాదా.. రోజుల తరబడి కల్లాల్లో ధాన్యం అమ్మేందుకు ఎదురు చూసిన ఇదే రైతులు త్వరత్వరగా ఇప్పుడు అమ్మేయలేదా.. అంతెందుకు సన్నాలు పండించిన వాళ్లకు 500 రూపాయల బోనస్ ఇస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వం కాదా?25 లక్షల రైతు కుటుంబాలకు 21 వేల కోట్ల రూపాయల రుణమాఫీ జరిగింది వాస్తవం కాదా? అధికారంలోకి వచ్చిన 90 రోజుల్లోనే 31 వేల మందికి ఉద్యోగ నియామకపత్రాలు ఇవ్వడం, ఏడాది తిరగక ముందే 55 వేల ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిదే. ఇవే కాదు.. గత పదేళ్లు తొక్కిపెట్టిన రేషన్ కార్డులకు మోక్షం కల్పించింది కాంగ్రెస్ ప్రభుత్వమే కదా. రైతు భరోసా ఎకరానికి 6 వేలు వరుసగా అందుతున్నాయి. ఇందిరమ్మ ఇండ్ల పథకం షురువైంది. ఆరోగ్యశ్రీ పరిధి 10 లక్షలకు పెరిగింది. ఇంత జరుగుతున్నా.. ఇంత చేసినా చెప్పుకోవడంలో వెనుకబడుతున్నది ఎవరు? ఈ పథకాలన్నీ అర్హులకు ఇప్పించుకోవడం ఎమ్మెల్యేల బాధ్యత కాదా? అక్రమార్కులు చెరబట్టిన చెరువులకు హైడ్రాతో విముక్తి కల్పిస్తున్నారు. జనంతో పాటు పర్యావరణం కూడా ముఖ్యమే కదా. మంచిని జనం ఆహ్వానిస్తారు. దాన్నే చెప్పుకోవడం ముఖ్యం.

ఎప్పటి నుంచో పెండింగ్ లో ఉన్న ఎస్సీ వర్గీకరణపై తీర్మానం చేసి పంపడం, అలాగే కులగణన చేసి బీసీలకు మేలు చేయాలన్న ఆలోచనతో దాన్ని పట్టాలెక్కించడాన్ని ఆహ్వానించాల్సిన బాధ్యత కాంగ్రెస్ సభ్యులదే. మరి జనానికి వాటిని వివరించడం కష్టమవుతోందా.. ఓవైపు లక్ష మంది ఎన్యుమరేటర్లను పెట్టి.. వారిలో ఒక్కొక్కరికి 150 ఇండ్లు ఇచ్చి 60 రోజుల్లో పకడ్బందీగా సర్వే చేయిస్తే దాన్ని రాంగ్ డైవర్షన్ లో తీసుకెళ్లడం కరెక్టేనా? అసలు ఇన్నాళ్లు బీసీలకు మేలు జరగాలన్న ఆలోచనే జరగలేదు. కనీసం ఇప్పుడైనా ఓ ముందడుగు పడిందని గుర్తించలేకపోతున్నారెందుకు? అది కూడా లేకపోతే ఏదీ రాదు అన్నది గ్రహించలేకపోతున్నారా.. విపక్షాల లైన్ లో కాంగ్రెస్ చేసిన గొప్పపనిని తక్కువ చేసి చూపించుకుంటే నష్టపోయేది ఎవరు? ఆలోచించుకోవాలి.

మరో ముఖ్యమైన సమస్య. మంత్రులు, ఎమ్మెల్యేలకు గ్యాప్ ఎందుకు వస్తోంది.. ఎమ్మెల్యేలు కార్యకర్తలకు మధ్య గ్యాప్ ఇలాగే ఉంటే కష్టం కాదా.. అన్నది ఇంకో పాయింట్. ఇదే విషయంపై మున్షి ఘాటుగా వార్నింగ్ ఇచ్చారంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. విపక్షంలో ఉన్నప్పుడే కార్యకర్తలను గుర్తు పెట్టుకోవడం కాదు.. అధికారంలో ఉన్నప్పుడు కూడా వారి సాదకబాధకాలు వినాలన్న పాయింట్ తెరపైకి వస్తోంది. ఇవన్నీ వదిలేసి పైరవీలు, పదవులు అంటూ తిరిగితే ఐదేళ్ల తర్వాత ఏం జరుగుతుందో గ్రహించలేరా? అన్నది సమీక్షించుకోవాల్సిన టైమ్ వచ్చేసింది.గ్రామీణ రోడ్లన్నీ బాగు చేస్తున్నారు. ఆపకుండా నిధులు ఇస్తున్నారు. ఎమ్మెల్యేలు ప్రజాప్రతినిధులు దగ్గరుండి నియోజకవర్గం బాగోగులు చూసుకోవాల్సిన బాధ్యతను గుర్తు చేస్తోంది నాయకత్వం. గతంలో ఒక్క కాళేశ్వరం ప్రాజెక్టుకే ప్రయారిటీ ఇచ్చి మిగితా ప్రాజెక్టులను అడ్డంగా బుక్ చేశారు. కానీ ఇప్పుడు కాంగ్రెస్ వచ్చాక అన్ని ప్రాంతాలకూ బెనిఫిట్ జరగాలన్న ఉద్దేశంతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న చిన్న నీటి పారుదల ప్రాజెక్టులకు ప్రయారిటీ ఇస్తున్నారు. ఇవన్నీ చెప్పుకోకపోతే ఎలా.. దగ్గరుండి చూసుకోకపోతే ఎలా.. అన్నది చర్చకు వస్తోంది.

# మహిళలు, విద్యార్థులకు రక్షణగా షీ టీంలు – షీ టీమ్ ఇంచార్జ్ లావణ్య



పెద్దపల్లి ప్రతినిధి: మహిళలు, విద్యార్థులకు రక్షణగా షీ టీంలు అండగా ఉంటూ సహకరిస్తాయని షీ టీమ్ ఇంచార్జ్ ఎస్ ఐ లావణ్య అన్నారు. సోమవారం పట్టణంలోని చింతలవాడలో గల రైసింగ్ సన్ స్కూల్ విద్యార్థులకు షీ టీంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఇందులో భాగంగా షీ టీం మెంబెర్ స్నేహలత మాట్లాడుతూ మహిళల భద్రత, ఆన్లైన్ మోసాలు, ఆంటీ డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్, ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందన్నారు. ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు, విద్యార్థులు భయపడకుండా 6303923 700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలుపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు , లోన్ యాప్స్ పేరు తో మోసాలకు గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలన్నారు. ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు దయల్ చేయాలని తెలిపారు. అమ్మాయిలకు ఎలా జాగ్రత్తగా ఉండాలో వివరించారు. ఈ కార్యక్రమం లో షీ టీమ్ సభ్యులు సురేష్ , మౌనిక మరియు కరస్పండెంట్ సాయిద్ అహ్మద్, హెడ్ మాస్టర్ హకీమ్ ఖాన్, ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.



# ఖని లో దూర విద్యను దూరం చేయద్దు

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎస్డిఎల్సిఈ దూర విద్యా ఆధ్యయన కేంద్రం యాధావిధిగా కొనసాగించాలి

## కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఓ రిజిస్ట్రార్ లను కోరిన మద్దెల దినేష్.

గోదావరిఖని :పెద్దపల్లి జిల్లా గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉన్న ఎస్డిఎల్సీఈ దూర విద్యా అధ్యయన కేంద్రాన్ని పాత పద్ధతిలోనే కొనసాగించాలని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ కాకతీయ యూనివర్సిటి వైస్ ఛాన్సలర్ మరియు రిజిస్ట్రార్ లను కోరడం జరిగిందని ఒక ప్రకటన లో తెలిపారు.

అనంతరం మద్దెల దినేష్ మాట్లాడుతూ గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎస్డిఎల్సిఈ అధ్యయన కేంద్రం గత 26 సంవత్సరాల కు పైగా విజయవంతంగా కొనసాగుతున్నదని ఆయన అన్నారు. యూజీసీ నిర్ణయంతో ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని 21 సెంటర్ల లో పని చేస్తున్న దాదాపు 50 మంది కౌన్సిలర్లు మరియు సిబ్బంది ఉపాధి కోల్పోయి వారి కుటుంబాలు రోడ్డున పడే అవకాశాలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.

యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) దేశవ్యాప్తంగా తీసుకొచ్చిన నిబంధనలలో భాగంగా యూనివర్సిటీ పరిధిలో ఉన్న కళాశాలల్లో రెగ్యులర్ డిస్టెన్స్ కోర్సులు నిర్వహించాలని ఈ మధ్యకాలంలో ఒక జీఓ తీసుకువచ్చారని, ఈ జీఓతో ఉన్నత విద్య అభ్యసించాలనే కళ పేద విద్యార్థులకు అందని ద్రాక్షలాగ మారిందన్నారు.గతంలో కాకతీయ యూనివర్సిటీ ఉమ్మడి జిల్లాలో కరీంనగర్, వరంగల్, ఖమ్మం, అదిలాబాద్ పరిధిలో ఉండేవని, కరీంనగర్ జిల్లాకు శాతవాహన యూనివర్సిటీ వచ్చినప్పటికీ డిస్టెన్స్ కోర్సులు మాత్రం కేయూ పరిధిలోనివి నడుస్తున్నాయని,శాతవాహన యూనివర్సిటీలో డిస్టెన్స్ కోర్సులు ఇంకా ప్రారంభం కాలేదని ఆయన పేర్కొన్నారు. యూజీసీ నిర్ణయంతో కరీంనగర్ జిల్లాలోని పలు అధ్యయన కేంద్రాలలో డిగ్రీ, పీజీ, కోర్సుల్లో ప్రథమ సంవత్సరం అడ్మిషన్లు తీసుకోలేని పరిస్థితి ఏర్పడుతుందని ఆయన అన్నారు.

మాంచెస్టర్ ఆఫ్ ఇండియా గా పేరుపొందిన రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో నాలుగు లక్షలకు పైగా జనాభా ఉందని, వివిధ కారణాలతో చదువు ఆపేసిన విద్యార్థులకు, నిరుద్యోగులకు, పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు కేయూ దూర విద్య అధ్యయన కేంద్రం ఎంతగానో ఉపయోగపడుతున్నదని ఆయన అన్నారు.సుమారు గత ఇరవై ఆరు సంవత్సరాల కాలం నుండి గోదావరిఖని డిగ్రీ కళాశాలలో కేయూ దూర విద్యా అధ్యయన కేంద్రం నడుస్తున్నదని, ఎంతో మంది విద్యార్థులు ఈ అధ్యయన కేంద్రంలో డిగ్రీలు పూర్తి చేసి జీవితంలో ఉన్నత స్థాయిలో, ఒక ఉన్నత స్థితిలో స్థిరపడ్డారని ఆయన అన్నారు.

ముఖ్యంగా గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతం సింగరేణి బొగ్గు బావులు, ఎన్టీపీసీ, ఆర్ఎఫ్సీఎల్, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్, కేశోరాం సిమెంట్ ఫ్యాక్టరీకి సంబంధించిన అనేక మంది ఉద్యోగులు ఈ అధ్యయన కేంద్రంలోనే చదివి ప్రమోషన్లు పొందారని ఆయన పేర్కొన్నారు.

ప్రస్తుతం స్థానిక పాలకులు, ప్రజాప్రతినిధులు, మరియు మాజీ ప్రజాప్రతినిధులు కూడా ఇక్కడి స్టడీ సెంటర్లో విద్యనభ్యసించారని ఆయన అన్నారు.కాకతీయ యూనివర్సిటీ పరిధిలో ఉన్న స్టడీ సెంటర్ల లో విద్యను అభ్యసించాలంటే చాలా దూరం వెళ్ళవలసిన పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఆయన అన్నారు. దాదాపు 40 నుండి 70 కిలోమీటర్ల దూరంలో కేయూ పరిధిలో నడుస్తున్న మూడు జిల్లాల్లో దూరవిద్య అధ్యయన కేంద్రాలు ఉన్నాయని, విద్యార్థులను, నిరుద్యోగులను దృష్టిలో పెట్టుకొని గోదావరిఖని లోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీ లోనే పాత పద్ధతి లాగా ఎస్డిఎల్సిఈ స్టడీ సెంటర్ ను యదావిధిగా కొనసాగించాలని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ పక్షాన మరియు స్థానిక విద్యార్థుల, నిరుద్యోగుల ద్వార వైస్ ఛాన్సలర్ మరియు రిజిస్ట్రార్ లను కోరడం జరిగిందని ఆయన ఒక ప్రకటన లో పేర్కొన్నారు.

# రంగరాజన్ ను పరామర్శించిన కేటీఆర్



రంగారెడ్డి చిలుకూరు బాలాజీ టెంపుల్ ప్రధాన అర్చకులు రంగరాజన్ను కేటీఆర్,సబితా ఇంద్రారెడ్డి మరియు ఇతర నేతలు పరామర్శించారు. కేటీఆర్ మాట్లాడుతూ చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకుడు రంగరాజన్ గారిపై దాడి చేయడం అత్యంత దుర్మార్గం. రాష్ట్రంలో శాంతిభద్రతలు అధోగతి పాలయ్యింది.. ఇది ఎవరు చేసినా, ఏ పేరిట చేసినా ఉపేక్షించకూడదు. దైవ సేవలో నిమగ్నమయ్యే రంగరాజన్ గారి కుటుంబ పరిస్థితే ఈ విధంగా ఉందంటే, రాష్ట్రంలో శాంతిభద్రతలు ఏ విధంగా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు. ఈ దాడి చేసిన వారిని చట్టపరంగా, కఠినంగా శిక్షించి, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు.

## జీహెచ్ఎంసి ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన అల్లు అర్జున్ మామ చంద్ర శేఖర్ రెడ్డి

హైదరాబాద్ అల్లు అర్జున్ మామ చంద్ర శేఖర్ రెడ్డి సోమ వారం నాడు హెచ్ఎంసి ప్రజావాణిలో ఫిర్యాదు చేసారు. కేబీఆర్ పార్కు వద్ద రోడ్డు విస్తరణలో తన ఇంటి స్థలం సేకరణ పై పునరాలోచన చేయాలని అయన కోరారు. రోడ్డు విస్తరణలో తన ఇంటి లో ఒకవైపు 20 అడుగులు మరోవైపు 30 అడుగుల భూమి సేకరించే అంశంపై వివరణ ఇవ్వాలంటూ అధికారులను కోరారు. ఇప్పటికే కేబీఆర్ పార్కు చుట్టూ 1100 కోట్ల రూపాయలతో జంక్షన్ల అభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. భూ సేకరణ సమస్య కారణంగా ఇక్కడ రోడ్డు పనులు మరింత ఆలస్యం అయ్యే అవకాశం వుంది.

## మిర్చి, కందుల కొనుగోళ్లపై మంత్రి తుమ్మల సమీక్ష


హైదరాబాద్ మిర్చి మరియు కందుల కొనుగోళ్లపై సోమవారం నాడు సచివాలయంలో వ్యవసాయశాఖ సెక్రటరీ రఘునందన్ రావు,, అగ్రికల్చర్ డైరెక్టర్ గోపి, మార్కెటింగ్ డైరెక్టర్ ఉదయ్ కుమార్ తో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమీక్షా సమావేశం నిర్వహించారు. మార్కెట్ యార్డులలో రైతులకు ఎలాంటి సమస్యలు ఎదురవకుండా తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రైతులు నష్టపోకుండా గిట్టుబాటు ధర పొందేలా జిల్లాలలో రిజనల్ మరియు సీనియర్ ఆఫీసర్లను పంపించాలని అధికారులను ఆదేశించారు.

# ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నియమాలు పాటించాలి ఎస్సై శ్రీశైలం



**నారాయణఖేడ్ ప్రజాబలం ప్రతినిధి** నారాయణఖేడ్ ప్రతి వాహనదారుడు రోడ్లపై వెళ్లేటప్పుడు ట్రాఫిక్ నియమాలు పాటించాలని ఎస్సై ఆర్ శ్రీశైలం అన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు తమ పనుల నిమిత్తం కార్లు బైకులపై రోడ్లపై వెళ్లేటప్పుడు ట్రాఫిక్ నియమాలు పాటించాలని ద్విచక్ర వాహనదారుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలని సెల్ఫోన్ మాట్లాడుతూ బైక్ నడపకూడదని కారు నడిపేటప్పుడు సీట్ బెల్ట్ తప్పకుండా పెట్టుకోవాలని వాహనాల ధ్రువపత్రాలు ఇన్సూరెన్స్ పొల్యూషన్ డ్రైవింగ్ లైసెన్స్ ఇన్సూరెన్స్ ఆర్ సి బుక్ కలిగి ఉండాలని మద్యం సేవించి వాహనం నడుపుతూ పోలీస్ వారి తనిఖీల్లో పట్టుబడితే డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదు చేసి జరిమానా తో పాటు జైలు శిక్ష కూడా తప్పదని తెలిపారు

## యువ వైద్యురాలు, ఆమె మరణం, 5 మందికి కొత్త జీవితం





**కుబ్దుల్లాపూర్ ప్రజాబలం ప్రతినిధి:** డాక్టర్ భూమికా రెడ్డి, యువకురాలు మరియు రాబోయే వైద్య నిపుణులు, ఒక విషాదకరమైన రోడ్డు ప్రమాదంలో తన స్వంత జీవితాన్ని కోల్పోయినప్పటికీ, 5 వేర్వేరు వ్యక్తులకు కొత్త జీవితాన్ని అందించారు. మెడికల్ హౌస్ సర్జన్ అయిన డాక్టర్ భూమిక ఓఆర్ఆర్‌లో ఘోర ప్రమాదానికి గురై హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలోని కాంటినెంటల్ హాస్పిటల్స్‌లో మరణించారు, అయితే గాయాలతో తన స్వంత పోరాటంలో ఓడిపోయినప్పటికీ, ఆమె తన అవయవాలైన గుండె, కాలేయం, ఊపిరితిత్తులు మరియు కిడ్నీలను స్వీకరించడం ద్వారా మరో ఐదుగురి జీవితాలను శాశ్వతంగా మార్చేలా చూసింది.ఆశాజనకమైన వైద్య వృత్తి మాత్రమే కాదు, డాక్టర్ భూమిక తన ముందు సేవ యొక్క అసమానమైన ఉదాహరణను మిగిల్చింది. బాధితులకు కొత్త జీవితాన్ని అందించడానికి ఆమె శిక్షణ పొందిన వైద్యురాలిగా, ఆమె జీవించి ఉన్నప్పుడే అవయవ దానం గురించి ఉద్వేగభరితంగా మాట్లాడింది మరియు ఆమె మరణం తర్వాత కూడా ఆమె వారసత్వం కొనసాగేలా చూసింది.కాంటినెంటల్ హాస్పిటల్స్ చైర్మన్ డా. ప్రకాశవంతమైన, యువ, వర్ధమాన వైద్యుడు, డా. భూమిక మరియు ఆమె కుటుంబం వారి అసాధారణమైన సంజ్ఞ కోసం ప్రశంసించారు.

"ఈ క్లిష్ట సమయంలో డాక్టర్ భూమిక కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను, ఒక యువ సర్జన్ ఇప్పుడు మాతో లేనందుకు నేను చాలా బాధపడ్డాను మరియు మరో ఐదుగురి ప్రాణాలను కాపాడటానికి అతని అసాధారణమైన, సాహసోపేతమైన అవయవ దానంని నేను అభినందిస్తున్నాను" అని డాక్టర్ రెడ్డి అన్నారు.

## ప్రజా సమస్యలపై స్పందించిన

## రామంతపూర్ డివిజన్ జలమండలి మేనేజర్ రవీందర్,వర్క్ ఇన్స్పెక్టర్ కిషన్ కు కృతజ్ఞతలు తెలియజేసిన వెంకట సాయి నగర్ కాలనీవాసులు







**ఉప్పల్ ప్రజాబలం ప్రతినిది** మంచినీటి పైప్ లైన్ కోసమై బీరప్ప దేవాలయం ముందు ఉన్నటువంటి గల్లీలో జలమండలి సిబ్బంది గుంత తువ్వ పైప్ లైన్ పనులు చేయడం వలన పక్కనే మ్యానువల్ ఉండడం ప్రమాదం జరిగే అవకాశం ఉందని ఆ అధికారులకు తెలియజేస్తే ప్రజా శ్రేయస్సుకై వెంటనే స్పందించి త్వరగా మంచినీటి కి ఎలాంటి అంతరాయం కలగకుండా పైప్లైన్ త్వరగా పూర్తిచేసి తవ్వినటువంటి గుంతను అదే రోజు పూడ్చివేసి ప్రజలకు ఎలాంటి అపాయం జరగకుండా చూసినటువంటి రామంతపూర్ డివిజన్ మేనేజర్ రవీందర్ కు,వర్క్ ఇన్స్పెక్టర్ కిషన్ కు కృతజ్ఞతలు తెలియజేసిన వెంకట సాయి నగర్ కాలనీవాసులు



## శ్రీ విశ్వేశ్వర స్వామి దేవాలయం 86వ బ్రహ్మోత్సవాలు

హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి జనవరి 10 జమ్మికుంటలో శ్రీ విశ్వేశ్వర స్వామి దేవాలయం (బొమ్మల గుడి) లో 86వ బ్రహ్మోత్సవాలు మొదలు కావడం జరిగింది.ఇందులో భాగంగా సోమవారం రోజున స్వామివారి ద్వజారోహణ ఘనంగా నిర్వహించడం జరిగింది. ఆలయ పరిసరాలలో శివనామస్మరణ తో మారుమోగాయి. ఆలయ ట్రస్టీలైన కొండూరు సభ్యులు అమర్నాథ్ దంపతులచే ఆలయ అర్చకులు మండలేముల వేణుగోపాల్ శర్మ ఆధ్వర్యంలో ద్వజారోహణము మరియు అగ్ని ప్రతిష్ట ప్రత్యేక పూజలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం కొండూరు కుటుంబం సభ్యులచే ప్రారంభం చేయించడం జరిగింది.

# మణికొండ చిత్రపురి చిత్రాలు



**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి** మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని చిత్రపురి కాలనీలో భారత రాష్ట్ర సమితి మణికొండ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ ఆధ్వర్యంలో ప్రజాభిప్రాయ సేకరణ నిమిత్తం ప్రభాకరరెడ్డి చిత్రపురి కాలనీలో రో హౌసెస్ కి వెళ్లడం జరిగింది. అక్కడ స్థానికుల అభిప్రాయ సేకరణ ప్రకారము రోడ్డులు మరియు నీటి సమస్య తీవ్రంగా ఉందని, ఇక్కడ రిజర్వాయర్ అవసరం ఎంతైనా వున్నదని, చిన్నపిల్లలకు కేటాయించిన టాట్ లాట్ ఆటస్తలంలో రో హౌస్ లు కట్టారని తెలియ పరుస్తూ, సొసైటీ బై లాస్ ప్రకారం ఎలాంటి అభివృద్ధి కార్యక్రమం చెయ్యాలన్న వారు మాత్రమే ముందుకి రావాలని ఉదాహరణగా రోడ్డు వేయడానికి మున్సిపాలిటీ బడ్జెట్ కేటాయించినను వీరు అభ్యంతరం చెప్పినందు వలన రోడ్డుల దుస్థితి అలానే కొనసాగుతుంది, అమ్మా పెట్టదు అడుక్కోనివ్వదు అనేచెందగా సొసైటీ ముందుకు సాగుతున్నది అని అనడానికి ఇది ఒక పెద్ద నిదర్శనం.



మునిసిపాలిటీ అధికారులు కలుగ చేసుకొని మొత్తంగా వీధి వీధికి బంధో బస్తు సిమెంట్ రోడ్డులతో పాటు రో హౌస్ నుండి ఎల్.ఐ.జి వరకు రహదారినీ ఏర్పాటు చేయాలని, మార్గ మధ్యంలో ప్రభాకర్ రెడ్డి విగ్రహం దగ్గరలో క్యాంబియాంట్ అమరాంతిన్ వారు ఎలక్ట్రిసిటీ హై టెన్షన్ వైర్ క్రింద గల స్థలాన్ని స్థానిక నాయకులు కుమ్ముక్కై వారి సహకారంతో తమ ప్రాజెక్టులో కలుపుకోవడం జరిగిన విషయం తెలియ పరచినారు, తదుపరి చిత్రపురి ఎల్.ఐ.జి, ఈ.డబ్లు.ఎస్ వేల్ఫేర్ అసోసియేషన్ ద్వారా 1912 ఫ్లాట్స్ గల సముదాయానికి వెళ్లడం జరిగింది అక్కడ స్థానిక వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుల అభిప్రాయ సేకరణ ప్రకారం స్థానికంగా నీరు విద్యుత్షక్తి రోడ్ల నిర్వహణ సరిగానే ఉన్నదని, షాపింగ్ కాంప్లెక్స్ ద్వారా వచ్చే ఆదాయం, దానిపై ఉన్న పై అంతస్తులో నిర్వహిస్తున్న బడి పిల్లల నెలసరి ఫీసులు మొత్తంగా ప్రభాకర్ రెడ్డి చిత్రపురి కాలనీ హౌసింగ్ సొసైటీ వాళ్ళు కైవసం చేసుకుంటున్నారనీ పిర్యాదు చేయడం జరిగినది, కావున ఇట్టి షాపింగ్ కాంప్లెక్స్ నిర్వహణ కూడా స్థానిక వెల్ఫేర్ అసోసియేషన్ వాళ్లకి అప్పచెప్పితే బాగుంటుందని విన్నవించుకున్నారు. తదుపరి దాదాపు 40 లక్షల మునిసిపల్ బడ్జెట్ కమ్యూనిటీ హాల్ కట్టడానికి విడుదల చేసినను అట్టి మొత్తం ఏమైనదో కానీ నామ మాత్రపు అసంపూర్తి కట్టడం జరిగినది అని, ఇట్టి కట్టడం పూర్తి చెయ్యాలని స్థానికులు మొర పెట్టుకున్నారు. ఇక పోతే బస్తీ దవాఖాన పేరుకు మాత్రం ఉండగా సుస్తీ పడి సాగుతున్నదని స్థానిక ప్రజలు అభిప్రాయం వెల్లబుచ్చినారు, ఈ సందర్భముగా స్థానికులకు ఎల్ల వేళలా అండదండలుగా భారత రాష్ట్ర సమితి తరపున మేముంటామని మనో ధైర్యంన్ని ఇవ్వడం జరిగినది, ఆపై సదరు అధికారులు సమస్యలపై స్పందించి వెంటనే కార్యరూపం చెయ్యాలని భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులు డిమాండ్ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో కిరణ్, రమణ మూర్తి, బాలాజీ, గుట్టమీది నరేందర్, మల్యాద్రి నాయుడు, అందె లక్ష్మణ్ రావు, గోరుకంటి విఠల్, బండమీది మల్లేష్, ఉపేంద్రనాథ్ రెడ్డి, ఏర్పుల శ్రీకాంత్, యాలాల కిరణ్, రామ సుబ్బ రెడ్డి, సందీప్, సుమ నళిని, బోడ్డు శ్రీధర్, తిరుపతి, మహేందర్, కుంభగల్ల ధనరాజ్ తది తరులు పాల్గొని విజయవంతం కావించినారు.

## ఆర్యవైశ్య సంఘాల బొడ్డు శ్రీధర్ అధ్యక్షతన జాయింట్ యాక్షన్ కమిటీ



**రాజేంద్రనగర్ ప్రజాబలం ప్రతినిధి:**మణికొండలోనీ వివిధ ఆర్యవైశ్య సంఘాలు సంఘటితంగా ఎర్రం శ్రీనివాస్ ఇంట్లో ఒక చోట చేరి బొడ్డు శ్రీధర్ అధ్యక్షతన జాయింట్ యాక్షన్ కమిటీగా ఏర్పడి మొట్ట మొదటి కోర్ కమిటీ మీటింగ్ నిర్వహించడం జరిగినది. ఈ కోర్ కమిటీ నిర్ణయం మేరకు మణికొండలోనీ వివిధ రాజకీయ పక్ష నేతలను కలుపుకొని వాసవి మాత అమ్మవారి గుడి కట్టాలని, అందుకోసం అందరి సహాయ సహకారాలతో మణికొండలో తగిన స్థలాన్వేషణ చేయాలని నిర్ణయించడం జరిగింది, ఇట్టి సమావేశంలో పాల్గొన్న ముఖ్యులలో సముద్రాల రమేష్, శ్రీహరి, బద్రీనాథ్, నాగరాజు, రత్నం, ప్రవీణ్, సాయిరాం, సురేష్, కృష్ణ, శివ ప్రసాద్, వేణు, స్రవంతి, సమంత, లాస్య,రక్షిత,మాధవి తది తరులు పాల్గొన్నారు.





## గాంధారి ఖిల్లా మైసమ్మ జాతరను ఘనంగా నిర్వహించాలి

## మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాసరావు

**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి జనవరి 10 :** జిల్లాలోని క్యాతన్ పల్లి మున్సిపల్ పరిధిలో ఈ నెల 14 నుండి 16వ తేదీ వరకు జరుగనున్న గాంధారి ఖిల్లా మైసమ్మ జాతరను సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి ఘనంగా నిర్వహించాలని మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు అన్నారు.సోమవారం జిల్లా కేంద్రంలోని రాజస్వ మండల అధికారి కార్యాలయంలో బెల్లంపల్లి ఎ.సి.పి. ఎ.రవికుమార్,మందమర్రి తహశీల్దార్ సతీష్కుమార్, క్యాతన్పల్లి మున్సిపల్ కమీషనర్ రాజు,మందమర్రి సి.ఐ.కె.శశీర్ రెడ్డి,జిల్లా అగ్నిమాపక అధికారి భగవాన్రెడ్డి, ఆదివాసీ సంఘ నాయకులు, జాతర కమిటీ ప్రతినిధులతో జాతర నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజస్వ మండల అధికారి మాట్లాడుతూ...ఈ నెల 14 నుండ 16వ తేదీ వరకు జరుగనున్న గాంధారి ఖిల్లా మైసమ్మ జాతరను విజయవంతంగా నిర్వహించాలని తెలిపారు. మున్సిపల్ ఆధ్వర్యంలో పారిశుద్ధ్యం, త్రాగునీరు,రోడ్ల మరమ్మత్తు చర్యలు నిర్వహించాలని,అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా అప్రమత్తంగా ఉంటూ తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. గిరిజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో జాతరకు వచ్చే భక్తులకు భోజన ఏర్పాట్లు చేయాలని,అటవీ శాఖ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ వ్యర్థాల నిర్మూలనతో పాటు మున్సిపల్ శాఖ సమన్వయంతో పార్కింగ్ నిర్వహణ చేయాలని తెలిపారు.వైద్య-ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్య సిబ్బందిని నియమించాలని,అత్యవసర వైద్య సేవల నిమిత్తం అంబులెన్స్ అందుబాటులో ఉంచాలని,అటవీ ప్రాంతం అయినందున యాంటీ వెనం ఇంజక్షన్ను అందుబాటులో ఉంచాలని,సి.పి.ఆర్. బృందం ఎల్లప్పుడు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణపై పోలీసు శాఖ అధికారులు పర్యవేక్షించాలని,ప్రముఖుల సందర్శనకు అనుగుణంగా తగు ఏర్పాట్లు చేయాలని తెలిపారు.ఆదివాసీ సంఘాల నాయకులు,జాతర కమిటీ ప్రతినిధులు అధికార యంత్రాంగానికి సహకరిస్తూ జాతర ప్రశాంత వాతావరణంలో సజావుగా సాగే విధంగా సహకరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ ను కలసిన మణికొండ నాయకులు



రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 10 ఫిబ్రవరి 2025భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కల్వకుంట్ల తారక రామారావు కొడంగల్ లో జరగనున్న రైతు దీక్షకు మద్దతుగా, ముఖ్య అతిథిగా హాజరవుతున్న సందర్భంగా తెలంగాణ మాజీ మంత్రి మరియు ప్రస్తుత మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మరియు రాష్ట్ర యువ నాయకులు కార్తిక్ రెడ్డి పిలుపు మేరకు మణికొండ భారత రాష్ట్ర సమితి అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ ఆద్వర్యంలో నెక్నాంపూర్ స్కూల్ దగ్గర నుంచి బయలుదేరి మధ్య దారిలో గల అప్పా జంక్షన్ వద్ద కె.టీ.ఆర్ ను కలిసిన వారిలో కుంభగల్ల ధనరాజ్, గుట్టమీది నరేందర్, ముత్తంగి లక్ష్మయ్య, అందే లక్ష్మణ్ రావు, గోరుకంటి విఠల్, బండమీద మల్లేష్, ఉపేంద్రనాథ్ రెడ్డి, సంగం శ్రీకాంత్, యాలాల కిరణ్, మాల్యాద్రి నాయుడు, బుద్దోల్ బాబు, శ్రీ బాబు, సుమన్, భాను చందర్, దిలీప్, ఆరీఫ్ మొహమ్మద్, సుమనళిని, మోనిష్ తది తరులు. తత్ ప్రస్వాత్ చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకులు రంగరాజన్ ను పరామర్శించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, పాడి కౌశిక్ రెడ్డి, పార్టీ ఇతర నేతలు.



# ఖమ్మం నగర నాయి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో తుంబూరు దయాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు



ఖమ్మం ప్రతినిధి ఫిబ్రవరి 10 (ప్రజాబలం) ఖమ్మం నాయీ బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు యలమందల జగదీష్ ఆధ్వర్యంలో సంఘ సభ్యులందరూ తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా ఖమ్మం నగర నాయి బ్రాహ్మణ సేవా సంఘం తరుపున నిర్వహించారు ఈ సందర్భంగా నాయి బ్రాహ్మణ సభ్యులు దయాకర్ రెడ్డికి శాలువా కప్పి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో నాయి బ్రాహ్మణ నగర కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# విమాన భద్రతలో ట్రాఫిక్, మానవ తప్పిదాలే ముఖ్యమైన సమస్యలు

### డేటా ఉన్నప్పుడు, కృత్రిమ మేధస్సు ఉంటుంది.

### .....ఆతిథ్య ఉపన్యాసంలో పేర్కొన్న ఐఐటీ హైదరాబాద్ సాంకేతిక అధికారి డాక్టర్ ఎం.వి. సత్యానంద్




**సంగారెడ్డి ఫిబ్రవరి 10ప్రజ బలం ప్రతినిధి:** విమానయాన భద్రతలో పెరుగుతున్న విమాన ట్రాఫిక్, మానవ తప్పిదాలు, ప్రమాదాల ప్రాబల్యం వంటి ముఖ్యమైన సమస్యలు కీలక భూమిక పోషిస్తున్నాయని, వాటిని అధిగమించేలా మనం సాంకేతికను అభివృద్ధి చేసుకోవాలని ఐఐటీ హైదరాబాదులోని టిహాన్ లో విశిష్ట సాంకేతిక అధికారి డాక్టర్ వెంకట సత్యానంద్ ముట్నూరి అన్నారు. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని ఏరోస్పేస్ విభాగం ఆధ్వర్యంలో 'ఎయిర్ క్రాఫ్ట్ స్ట్రక్చరల్ సిస్టమ్ హెల్త్ మేనేజ్మెంట్, అడ్వాన్స్ డ్ ఎయిర్ మొబిలిటీ' అనే అంశంపై సోమవారం ఆయన ఆతిథ్య ఉపన్యాసం చేశారు. తక్కువ, అధిక ఎత్తులో ఉన్న ఎయిర్ స్పేస్ ఆపరేషన్ లకు సంబంధించిన డయాగ్నస్టిక్స్, ప్రోగ్నోస్టిక్స్ పద్ధతులపై విలువైన అంతర్దృష్టులను అదించారు. ఆయా సవాళ్లను అధిగమించడానికి వినూత్న పరిష్కారాల అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు.ఎయిర్ క్రాఫ్ట్ స్ట్రక్చరల్ హెల్త్ మేనేజ్మెంట్, ఎయిర్ క్రాఫ్ట్ సిస్టమ్ హెల్త్ మేనేజ్మెంట్, ఎయిర్ ట్రాఫిక్, అర్బన్ ఎయిర్ మొబిలిటీ, అడ్వాన్స్ డ్ ఎయిర్ మొబిలిటీ వంటి కీలక రంగాలను డాక్టర్ ముట్నూరి విశదీకరించారు. అత్యంత సరళేతర విమానాల అప్సెట్ ప్రవర్తనను సంగ్రహించడం, నిజ సమజంలో ప్రమాద ప్రాంతాలను అంచనా వేయడం వంటి సమర్థవంతమైన ఎయిర్ ట్రాఫిక్ నిర్వహణకు చాలా అవసరమని ఆయన స్పష్టీకరించారు.



విజయవాడలో ఇటీవల సంభవించిన ఆకస్మిక వరదలు, అందులో డ్రోన్లు పోషించిన పాత్ర, వాటి విజయాలు, పరిమితులు, స్వయం ప్రతిపత్తి సాంకేతికతల ప్రభావాన్ని ప్రదర్శించడం వంటి ఆకర్షణీయమైన కేస్ స్టడీలను ఆయన విద్యార్థులతో పంచుకున్నారు. 'డేటా ఉన్నప్పుడు, కృత్రిమ మేధస్సు ఉంటుందని, సమాచార యుగంలో, మీరు ఏ డేటాను ఉత్పత్తి చేయబోతున్నారు?' అనే ఆలోచింపజేసే ప్రశ్నతో డాక్టర్ ముట్నూరి తన ఉపన్యాసాన్ని ముగించారు.

తొలుత, ఏరోస్పేస్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ ఎండీ అక్తర్ ఖాన్ అతిథిని స్వాగతించి, ఇతర అధ్యాపకులతో కలిసి సత్కరించారు. డాక్టర్ నికుల్ జాని ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేయగా, మాజీ విభాగాధిపతి డాక్టర్ వి.హిమబిందు వందన సమర్పణతో ముగిసింది.

# కొత్తగా నియామకమైన కానిస్టేబుల్స్ కు స్టేషన్ రైటర్ నైపుణ్యతపై శిక్షణ తరగతులు..

### పూర్తి బాధ్యతతో విధులు నిర్వహించి, కేసుల పెండెన్సీ లేకుండా చూడాలి..

### స్టేషన్ రికార్డ్ లపై పూర్తి అవగాహన కలిగి, ఫిర్యాదు మొదలుకొని చార్జ్ షీట్ వరకు స్పష్టమైన డ్రాఫ్టింగ్ ఉండాలి

### .... జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్




సంగారెడ్డి పిబ్రవరి 10 ప్రజ బలం ప్రతినిధి: జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్టేషన్ రైటర్ శిక్షణ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ మాట్లాడుతూ.. స్టేషన్ రైటర్స్ కొరతను అదిగమించడానికి జిల్లాలో కొత్తగా నియామకమైన పోలీస్ కానిస్టేబుల్స్ కు 3-రోజుల శిక్షణ తరగతులను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. సిబ్బంది ప్రతి ఒక్కరు స్టేషన్ రికార్డుల గురించి తెలుసుకొని, పూర్తి అవగాహన కలిగి ఉండాలి. ప్రతి రికార్డ్, హిస్టరీ షీట్స్ అప్డేట్ చేస్తూ పెండింగ్ లేకుండా చూడాలన్నారు.

స్టేషన్ రైటర్స్ గా పూర్తి బాధ్యతాయుతంగా వ్యవహరించి, ప్రతి కేసులో నాణ్యమైన ఇన్వెస్టిగేషన్ చేసే విధంగా యస్.హెచ్.ఓ లకు సహకరించాలి, నేరం జరిగినట్లు ఫిర్యాదు అందుకున్న వెంటనే క్రైమ్ సీన్ కు చేరుకొని, నేరస్థలాన్ని ప్రొటెక్ట్ చేసి, నేరస్థల పోటోగ్రఫీ తీయించాలని అన్నారు. ఫిర్యాదు మొదలుకొని చార్జ్ షీట్ వరకు ప్రతి విషయాన్ని వివరంగా డ్రాఫ్ట్ చేస్తూ ఎదుటివారికి త్వరగా అర్థమయ్యేలా సింపుల్ పదజాలాన్ని వాడాలని అన్నారు. చిన్న కేసులలో వారం రోజుల లోపు చార్జ్ షీట్ దాఖలు చేసేవిధంగా స్పీడ్ వర్క్ చేయాలని సూచించారు. నిందితులకు న్యాయస్థానం ముందు శిక్ష పడినప్పుడే ప్రజలకు పోలీసులపై నమ్మకం పెరుగుతుందని అన్నారు.

ఈ శిక్షణ కార్యక్రమంలో అదనపు.ఎస్పీ ఎ.సంజీవ రావ్, డిటిసి డియస్పి సురేందర్ రెడ్డి, డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ రమేష్, నార్కోటిక్ ఇన్స్పెక్టర్ కిరణ్, కంట్రోల్ రూమ్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ రెడ్డి, ట్రైనీ ఎస్ఐలు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# గని కార్మికుడిని పరామర్శించిన ఐ.ఎన్.టి.యూ.సి నాయకులు

### ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్



పిబ్రవరి 10 :మందమర్రి ఏరియాలోని కేకే 5 గనిలో పిట్టర్ గా విధులు నిర్వహిస్తున్న జనార్ధన్ సోమవారం అస్వస్థతకు గురై రామకృష్ణాపూర్ ఏరియా హాస్పిటల్ లో చేరారు. విషయం తెలుసుకున్న మన ఐ ఎన్ యు సి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు ఐ ఎన్ టి సి నాయకులు ఆర్ కె పి హాస్పిటల్ కు వెళ్లి జనార్ధన్ ని పరామర్శించి మెరుగైన వైద్యం అందించాలని డిప్యుటీ మెడికల్ సూపరింటెండెంట్ ప్రసన్న కుమార్ తో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి కేంద్ర కమిటీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్, క్రమశిక్షణ కమిటీ చైర్మన్ కాంపెల్లి సమ్మయ్య, కేంద్ర కమిటీ జనరల్ సెక్రెటరీ ఏనుగు రవీందర్ రెడ్డి, కేంద్ర కమిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీ సంఘ బుచ్చయ్య, కేంద్ర కమిటీ నాయకులు మేకల రాజయ్య, నాయకులు నాగరాజ్, కాండే రాజ్ కుమార్ లుపాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులు స్వీకరణ

### ప్రజావాణి ఫిర్యాదుల స్థితిగతులు ఆన్లైన్లో నమోదు చేయాలి

### మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి,లా ఆఫీసర్ చంద్రావతి



ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఫిబ్రవరి 10: జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యల అర్జీలను లా ఆఫీసర్ చంద్రావతి తో కలిసి మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి స్వీకరించారు. మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ( 57 ) ఫిర్యాదులు అందాయన్నారు. సంబంధిత శాఖల జిల్లా అధికారులు స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టరు సూచించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వివిధ శాఖలలో ప్రజా సమస్యలను సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని వెంట వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్లైన్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు.

# పట్టభద్రుల నామినేషన్ తరలిన ఐ.ఎన్.టి.యూ.సీ నేతలు



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ పిబ్రవరి 10** :కరీంనగర్-మెదక్-నిజామాబాద్- ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా పట్టభద్రుల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఫుట్కూరి నరేందర్ రెడ్డి సోమవారం తన నామినేషన్ వేశారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నరేందర్ రెడ్డి నామినేషన్ కార్యక్రమంలో మద్దతుగా ఐటీ , పరిశ్రమల శాఖ మంత్రి వర్యులు శ్రీధర్ బాబు, తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్ బి.జనక్ ప్రసాద్, సింగరేణి ఐ.ఎన్. టీ. యూ. సి నాయకులు ధర్మపురి, కాంపెల్లి సమయ్య, లక్ష్మీపతి గౌడ్, వికాస్ కుమార్ యాదవ్, ఏనుగు రవీందర్ రెడ్డి , అక్బర్ అలీ, శంకర్ నాయక్, దశరథం, సంగ బుచ్చయ్య, కొంగర రవీందర్, మల్లికార్జున్ లు పాల్గొన్నారు. అనంతరం నరేందర్ రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# పెన్షన్ స్కీం కాదు చట్టబద్ధమైన హక్కుగా మార్చేందుకు పోరాటం

**0.025 శాతం బడ్జెట్తో వికలాంగుల సంక్షేమ%శీ% ఎట్లా సాధ్యం**
**పెన్షన్లలో కేంద్ర ప్రభుత్వం వాటా 5000లకు పెంచకుంటే ఉద్యమం**
**దివ్యంగులుగా పేరు మార్చడం కాదు వికలాంగుల జీవితాలు మార్చాలి**
**మోడీకి పెట్టుబడిదారులపై ఉన్న ప్రేమ వికలాంగులపై ఎందుకు లేదు**
**వికలాంగుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం పార్లమెంట్లో కేంద్ర ప్రభుత్వంను నిలదీస్తాం**
**హక్కుల సాధన కోసం దేశవ్యాప్తంగా కదలివచ్చిన వేలాదిమంది వికలాంగులు**
**వికలాంగుల సమస్యలు పరిష్కారం చేయకుంటే మోడీని వదిలిపెట్టం**
**ఎన్ పి ఆర్ డి మహాదర్నాలో వక్తల హేచ్చరిక**







**సంగారెడ్డి పిబ్రవరి 10 ప్రజ బలం ప్రతినిధి:** కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న పెన్షన్స్ స్కీం మాత్రమేనాని డాన్ని చట్టబద్ధమైన హక్కుగా మార్చాలని, వికలాంగులకు పెన్షన్ చట్టబద్దమైన హక్కు సాధన కోసం, కేంద్ర ప్రభుత్వం వికలాంగుల పెన్షన్ వాటా 300 నుండి 5000 లకు పెంచాలని, ప్రతి వికలాంగునికి అంత్యోదయ రేషన్ కార్డు, ఉపాధి హామీ పథకంలో జాబ్ కార్డు ఇచ్చి 200 రోజులు పని దినాలు కల్పించాలని, 2025-26 కేంద్ర బడ్జెట్లో 5శాతం నిధులు కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని పార్లమెంట్లో నిలదీస్తామని వక్తలు హేచ్చరించారు. ఈ రోజు ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఎన్ పి ఆర్ డి కేంద్ర కమిటీ ఆధ్వర్యంలో మహాధర్నా జరిగింది.దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుండి వేలాది మంది వికలాంగులు హాజరైనారు.

లిఈ ధర్నాకు హాజరై సిపిఎం రాజ్యసభ సభ్యులు జాన్ బిట్రస్, శివాదాసన్, రహీమ్, డి ఎం కె ఎంపీ తిరుచ్చి శివ,సిపిఐ ఎంపీ వికాస్ రంజాన్ బట్టచర్య, పి సంతోష్ కుమార్ , టీఎంసీ పార్లమెంట్ సభ్యురాలు మౌషన్ నూర్,సమాజ్ వాది పార్టీ ఎంపీ జావెద్ అలీఖాన్,ఇండియన్ ముస్లిం లీగ్ ఎంపీ హారీష్ బిరెన్, పార్లమెంట్ సభ్యులు అజిత్ కుమార్ గోయాంక్, ఎన్ పి ఆర్ డి జాతీయ అధ్యక్షులు గిరీష్ కీర్తి, ప్రధాన కార్యదర్శి మురళీధరన్, వర్కింగ్ ప్రెసిడెంట్ నంబు రాజన్, ఉపాధ్యక్షులు యం అడివయ్య, మాజీ జాతీయ అధ్యక్షులు క్రాంతి గంగూలీ తదితరులు మాట్లాడినారు.

లిఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ దేశంలో 2011 జనాభా లెక్కల ప్రకారం 2.68 కోట్ల మంది వికలాంగులున్నారని కేంద్ర ప్రభుత్వం చెప్తుంటే %ఔనూ% లెక్కల ప్రకారం 16 శాతం మంది వికలాంగులు ఉన్నారని అన్నారు కానీ వికలాంగుల జనాభాను గుర్తించడంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని విమర్శలు చేశారు .2012 నుండి పెన్షన్లలో కేంద్ర ప్రభుత్వం వాటా కేవలం 300 రూపాయలు మాత్రమే చెల్లిస్తుందని, దీనితో వికలాంగులు ఎట్లా బ్రతుకుతురని ప్రశ్నించారు. నిత్యావసర సరకుల ధరలు 300 రేట్లు పెంచిన మోడీకి వికలాంగుల పెన్షన్స్ పెంచాలానే ఆలోచన ఎందుకు రావడం లేదన్నారు. ధరల పెరుగుదల సూచికి పెన్షన్స్ అనుసంధానం చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న ఇందిరా గాంధీ జాతీయ వికలాంగుల పెన్షన్ పథకాన్ని వికలాంగులందరికి వర్తింప చేయకుండా 3.8శాతం మంది వికలాంగులకే ఎందుకు ఇస్తున్నారని అన్నారు.రాజస్థాన్ రాష్ట్రం మాదిరిగా పెన్షన్ పొందడం వికలాంగుల హక్కుగా కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చట్టం చేయాలని డిమాండ్ చేశారు.2015డిసెంబర్ 3న అర్భటంగా ప్రధాన మంత్రి ప్రారంభించిన సుగమ్య భరత్ అభియాన్ పథకం అమలుకు నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకునేందుకు నిధులు బడ్జెట్లో ఎందుకు కేటాయించలేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అసమర్ధత వలన 2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం, 2017మెంటల్ హెల్త్ కేర్ యాక్ట్,2007 ఐక్య రాజ్యా సమితి హక్కుల ఒప్పంద పత్రం,నేషనల్ పాలసీ, నేషనల్ ట్రస్ట్ వంటి కీలక చట్టాలు అమలు చేయకుండా వాటిని నిర్వీర్యం చేయడానికి మోడీ ప్రభుత్వం కుట్రలు చేస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేట్ పరం చేసి వికలాంగులకు అమలు అవుతున్న రిజర్వేషన్స్ రద్దు చేయాలని చూస్తున్నారని అన్నారు.కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల్లో వికలాంగుల బ్యాక్ లాగ్ పోస్టులను గుర్తించి భర్తీ చేసేందుకు ప్రత్యేక నోటిఫికేషన్ విడుదల చేసి భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.2025-26 కేంద్ర బడ్జెట్లో వికలాంగులకు మొండి చెయ్యి చూపినరాని

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్లో వికలాంగుల సంక్షేమనికి 0.025 శాతం కేటాయించడం ఎంత వరకు సమంజసం అన్నారు. మోడీ పాలనలో కేటాయించిన నిధుల్లో 2020-21లొ 64శాతం, 2021-22లొ 86శాతం, 2022-23లొ 79 శాతం, 2023-24 లొ 93 శాతం విడుదల చేయకుండా వికలాంగుల గురించి మాట్లాడే హక్కు మోడీ ప్రభుత్వంకు ఎక్కడిదాని అన్నారు.వికలాంగుల కోసం అమలావుతున్న కేంద్ర ప్రభుత్వ పథకాలకు నిధుల కేటాయింపులో కేంద్ర ప్రభుత్వం వివక్షత చూపిందని అన్నారు. స్కీం ఫర్ ది ఇంప్లిమెంటేషను ఆఫ్ పర్సన్ విత్ డిజేబుల్స్ యాక్ట్ పథకానికి కేటాయింపులు మరింత తగ్గించడం ఆందోళన కల్గిస్తున్నదని అన్నారు. 2022-23లొ 250.39 కోట్లు, 2024-25లొ 135.33 కోట్లు కేటాయిస్తే 2025-26 బడ్జెట్లో 115.10 కోట్లకు తగ్గించరని అన్నారు.గత బడ్జెట్లో వివిధ కేంద్ర ప్రభుత్వ పథకాలకు 758.01 కోట్లు కేటాయిస్తే ఈ బడ్జెట్ లొ 741.80కోట్లకుతగ్గించారు.మానసిక వికలాంగుల కోసం అమలవుతున్న తెలిమెంటల్ హెల్త్ పోగ్రామ్ కోసం గత బడ్జెట్ లొ 90కోట్లు కేటాయిస్తే 2025-26 బడ్జెట్ లొ 79.60 కోట్లకు తగ్గించారు. పార్లమెంట్ స్టాండింగ్ కమిటీ చేసిన సిఫార్సులను విస్మరించరని అన్నారు.,ఇందిరా గాంధీ జాతీయ వికలాంగుల పెన్షన్ పథకం (%×+చీణూూ%)కు కేటాయింపులను పెంచడానికి కేంద్ర ప్రభుత్వం ఎందుకు నిరకరించిందని ప్రశ్నించరు వికలాంగుల జనాభాలో కేవలం 3.8 శాతం మంది వికలాంగులకే వర్తించే ఇందిరా గాంధీ నేషనల్ డిసబుల్డ్ పెన్షన్ స్కీం పథకంను వికలాంగులందరికి వర్తింప చేయాలని డిమాండ్ చేశారు.

కేంద్ర ప్రభుత్వం ప్రస్తుతం ఇస్తున్న పెన్షన్ వాటా 300 రూపాయలను 5000లకు పెంచాలని .పెన్షన్ పొందడం చట్టభద్ధమైన హక్కుగా సాధన కోసం పోరాడాలని పిలుపునిచ్చారు.రాజస్థాన్ రాష్ట్రంచేసిన మాదిరిగా పెన్షన్ పొందడం వికలాంగుల హక్కుగా, కేంద్ర ప్రభుత్వంకూడా పెన్షన్ పొందడం వికలాంగుల హక్కుగా చట్టాన్ని చేయాలని . ప్రతి ఏటా 15 శాతం పెన్షన్ పెరుగుదలకు కేంద్ర ప్రభుత్వం చట్టం చేయాలని డిమాండ్ చేశారు.ఉపాధి హామీ పథకంలో వికలాంగులు చేయడానికి అనువుగా ఉన్న పనులను గుర్తించి పని కల్పించాలి. దరఖాస్తూ చేసిన ప్రతి ఒక్కరికి జాబ్ కార్డు ఇచ్చి 200 రోజులు పని కల్పించాలని అన్నారు.వివాహంతో సంబంధం లేకుండా వికలాంగులకు అంత్యోదయ అన్న యోజన కార్డులు జారీ చేయాలని డిమాండ్ చేశారు.అన్ని రకాల రైలులలో వికలాంగుల ప్రయాణ రాయితీ సౌకర్యాన్ని పునరుద్దరించాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వికలాంగులు రాయితీలను పొందెందుకు %ఖణ×ణ% కార్డునే గుర్తింపుగా పరిగణించాలని అన్నరు.వికలాంగుల విద్యా అభివృద్ధి కోసం తమిళనాడు, మహారాష్ట్ర రాష్ట్రాల మాదిరిగా కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక విద్యా పాలసి చేయాలని డిమాండ్ చేశారు సకలాంగుల క్రీడాకారులతో సమానంగా వికలాంగుల క్రీడాకారులను ప్రోత్సహించాలి. పారా క్రీడాలను అభివృద్ధి చేయాలని కోరారు.నామినేటెడ్ పదవుల్లో వికలాంగులకు రిజర్వేషన్స్ కల్పిస్తూ పార్లమెంట్లో చట్టం చేయాలని డిమాండ్ చేశారు.

2016 ఆర్ పి డి చట్టంతో పాటు ఇతర వికలాంగుల చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని,2016 ఆర్ పి డి చట్టం చీఫ్ కమిషనర్, నేషనల్ ట్రస్ట్కు చైర్మన్ లను వెంటనే నియమించాలని డిమాండ్ చేశారు స్థానిక సంస్థల్లో వికలాంగులకు రిజర్వేషన్స్ కల్పించేందుకు చట్టం చేయాలని డిమాండ్ చేశారు.వికలాంగులపై వేధింపులు అరికట్టెందుకు ప్రత్యేక రక్షణ చట్టం చేయాలని డిమాండ్ చేశారు.సాబ్ కే సాత్, సాబ్ కా వికాస్ అంటున్న మోడీకి వికలాంగుల వికాస్ కన్పించడం లేదా అని ప్రశ్నించారు. వికలాంగులలొ 80శాతం మంది పేదరికంలొ ఉన్నారని అన్నరు. పేదల కోసం ఉన్నామని గొప్పలు చెప్పే మోడీకి వికలాంగులు కన్పించడం లేదా అని ప్రశ్నించారు.వికలాంగుల కోసం ప్రత్యేక పథకాలు ప్రవేశపెట్టకుండా ఉన్నా పథకాలను రద్దు చేయడానికి కుట్రలు చేస్తుంటే చూస్తూ ఊరుకుంటామ అని ప్రశ్నించారు. ఆత్మ నిర్భర్ భారత్ అంటూ వికలాంగుల ఆత్మ నిర్భర్ భరత్ గురించి ఎందుకు మాట్లాడడం లేదన్నారు.కేంద్ర ప్రభుత్వం వికలాంగుల సమస్యలు పరిష్కారం చేయకుంటే పార్లమెంట్లో ప్రభుత్వంను నిలదీస్తామని అన్నారు. హక్కుల సాధన కోసం వికలాంగులు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలొ ఎన్ పి ఆర్ డి జాతీయ ఉపాధ్యక్షలు జాన్సీ రని,శ్యామ్య గంగూలీ,కోశాధికారి చక్రవర్తి, సహాయ కార్యదర్శి రిషికేష్, కేంద్ర కమిటీ సభ్యులు కే వెంకట్, ఆర్ వెంకటేష్,జె రాజులతో పాటు వికలాంగుల హక్కుల జాతీయ వేదిక తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి స్వామి, అరిఫా, ఉపేందర్, కాషాప్ప, సహాయ కార్యదర్శులు దశరథ్, బాలేశ్వర్, గంగాధర్,రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# నేతకాని సమాజాన్ని కించపరిస్తే ఊరుకునేది లేదు

**-మాల సంఘం నేతలు బేషరతుగా క్షమాపణ చెప్పాలి**

**నేతకాని మహర్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు సునర్కార్ రాంబాబు నేతకాని**



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్పిబ్రవరి 10:**నేతకాని మహర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు సునార్కర్.రాంబాబు నేతకాని అధ్యక్షతన మందమర్రి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణలో నేతకాని కులానికి జరిగిన అన్యాయం గురించి హైదరాబాద్ వేదికగా సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో నేతకాని కులానికి మద్దతుగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ, మాజీ పార్లమెంట్ సభ్యులు బోర్లకుంట వెంకటేష్ నేత, రాష్ట్ర అధ్యక్షులు దుర్గం. రాజేష్ లు గ్రూప్ 3 లో మాలలతో పాటు నేతకాని కులాన్ని చేర్చటం వల్ల నేతకాని కులంలో ఉన్న చదువుకునే విద్యార్థులకు, రాబోయే ఉద్యోగ నోటిఫికేషన్ లలో తీవ్ర అన్యాయం జరుగుతుందని విలేకరుల సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగింది. దానిని ఓర్వలేని మాల సామాజిక వర్గానికి చెందిన పైడిమల్ల నర్సింగ్ అనే వ్యక్తి నేతకాని కులం పై అనుచిత వ్యాఖ్యలు చేయడమే కాక మాజీ పార్లమెంట్ సభ్యులు బోర్లకుంట వెంకటేష్ నేత,రాష్ట్ర అధ్యక్షుడు దుర్గం. రాజేష్ లను ఇష్టానుసారంగా మాట్లాడి కించపరచడం తగదన్నారు. ఎస్సీ వర్గీకరణలో నేతకాని సామాజిక వర్గ జనాభాని తక్కువ చూపించడం, గ్రూప్ 3 లో ఉంచడం వల్ల రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా వెనుకబడిపోతుందని ఆవేదన వ్యక్తం చేస్తే మాల సామాజిక వర్గంలోని కొంతమంది పైడిమల్ల నర్సింగ్ అనే వ్యక్తి కులాల మధ్య రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడమే కాక మాదిగ, బీసీ కులాలను కూడా అవమాన పరిచేలా వ్యాఖ్యలు చేయడాన్ని నేతకాని మహర్ కుల పరిరక్షణ సంఘం తరుపున తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. నేతకాని సామాజిక వర్గం నుంచి బోర్లకుంట వెంకటేష్ నేత గారు గతంలో ఎంపీగా ప్రాతినిధ్యంవహించడాన్ని ఓర్వలేక నేడు మాల సంఘం నాయకులు నేతకాని సమాజాన్ని అణచివేసే కుట్రలు చేస్తుందన్నారు. ఓవైపు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలని ఎమ్మెల్యే వివేక్ అసెంబ్లీ వేదికగా ప్రభుత్వాన్ని కోరగా అందుకు విరుద్ధంగా మందమర్రి మాల సంఘం నాయకులు నేతకాని కులాన్ని అవమానపరిచేలా వ్యాఖ్యలు చేయడాన్ని ఖండిస్తూ నేతకాని, మాదిగ, బీసీ కులాల పట్ల చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని బహిరంగంగా బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నాం లేనిపక్షంలో అన్ని కులాలను కలుపుకొని పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర అధికార ప్రతినిధి గొల్ల రాజమల్లు, రాష్ట్ర మహిళ ఉపాధ్యక్షురాలు గోలేటి లక్ష్మి, రాష్ట్ర యువజన అధ్యక్షుడు అనపర్తి యువరాజ్, ప్రధాన కార్యదర్శి దుర్గం సంతోష్, మండల నాయకులు దుర్గం రాజయ్య లు పాల్గొన్నారు.

## అధికారి ఆడియో లీక్ అవినీతి భాగోతం బట్టబయలు

సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు మండలం రుద్రారం గ్రామంలో ఓ అధికారి ఫోన్ సంభాషణ కలకలం రేపుతుంది. అడ్డగోలుగా చేస్తున్న అవినీతి భాగోతం బయటపడిందిరుద్రారం గ్రామ పంచాయతీ అధికారి రాజ్ కుమార్ ఫోన్ సంభాషణ కలకలం రేపుతుంది, ఇందులో కీలకంగా కారోబార్ రాజు ప్రమేయం ఉన్నట్టు ఫోన్ సంభాషణలో స్పష్టం అవుతుంది. రాజకీయనాయకుల దగ్గరికి మీడియా జోలికి ఎందుకు, ఎవర్ని ఎవర్నో మేనేజ్ చేస్తున్నారు నాలుగు రూపాయలు నాకు ఇస్తే నేను చెయ్యనా.అంటూ గ్రామ పంచాయతీ అధికారి చేసిన సంబాషణ సోషల్ మీడియాలో వైరల్ గా మారింది
నేను ఎన్నో సెటిల్మెంట్ చేశాను నీకు చేయనా అని ఫోన్ సంభాషణ లో తేట తెల్ల మవుతుంది నా అన్నదండలు నీకు పుష్కలంగా నీకు ఉంటాయి నేను ఉండేది రెండు నెలలలో మూడు నెలలలో నీకు కావాల్సింది నేను చేస్తా, నాకు కావలసింది నాకు చెయ్ అని ఆ వ్యక్తి ఫోన్ చేస్తే అంతలా భయపడాల్సిన అవసరం ఆ అధికారికి ఎందుకు వచ్చిందో ఫోన్ సంభాషణలో విస్తూ పోయే నిజాలు .పటాన్ చెరు మండలంలోని అన్ని గ్రామాలు మున్సిపాలిటీలో విలీనం అవుతుందని 30 సంవత్సరాలుగా కొలిక్కిరని అక్రమ గ్రామ పంచాయతీ వెంచర్ లలో కూడా అడ్డగోలుగా పర్మిషన్లు ఇచ్చి లక్షలు దండుకున్నరని ఆరోపణలు ఉన్నాయి.

# మూడు శాతం రిజర్వేషన్ ఇవ్వాలి

**బేడ బుడగజంగం జిల్లా అధ్యక్షులు సిహెచ్ నరసింహులు .**



**మెదక్ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి :-** మూడు శాతం రిజర్వేషన్ ఇవ్వాలని మెదక్ జిల్లా బేడ బుడగ జంగం జిల్లా అధ్యక్షులు సిహెచ్ నర్సింలు ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ నగేష్ కు వినతిపత్రం అందించారు. సోమవారం నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బేడ బుడగ జంగం నాయకులతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా బేడ బుడగ జంగం అధ్యక్షులు నరసింహులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగనన లో బేడ బుడగ జంగాలకు ఒక్క శాతం రిజర్వేషన్ కల్పించడం బాధాకరమన్నారు

ఎస్సీ వర్గీకరణలో మాలలకు మాదిగలకు మూడు శాతం ఇవ్వడంలో బేడ బుడగజంగా కులానికి అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు బెడగ బుడగ జంగం వర్గీకరణలో ఏ క్యాటగిరిలో చేర్చడం సంతోషమన్నారు భవిష్యత్ తరాలను దృష్టిలో ఉంచుకొని పిల్లల ఉన్నది చదువుల కోసం ఉద్యోగ అవకాశాల కోసం గానీ మూడు శాతం రిజర్వేషన్ కేవలం బుడగజంగాలకే కావాలని కోరడం జరిగిందన్నారు. ఇప్పటికీ బుడగజంగా కులానికి ప్రభుత్వ పరంగా గుర్తింపు లేదని ఎస్సీ వర్గీకరణతో బుడగ జంగం కులాన్ని తెరమీదకి తీసుకురావడం సంతోషంగా ఉందన్నారు మాల మాదిగ కులాలలో ఉద్యోగ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు కానీ మా కులంలో ఎలాంటి సంక్షేమ ఫలాలు అందలేక పోతున్నామని అన్నారు ఒకటి శాతం నుంచి మూడు శాతం వరకు బిగడ బుడజంగం కు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎర్ర దాసు దుర్గయ్య, భుజంగం, ఆంధ్ర సాయిలు నూనె పోచయ్య, భాజ దాదయ్య, ఎల్లప్ప భాస్కర్ నరసింహులు గోపాల్ శ్రీశైలం యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# తూప్రాన్ లో చిల్డ్రన్ హాస్పిటల్ ను ప్రారంభించిన తుముకుంట నర్సారెడ్డి, ఉప్పల శ్రీనివాస్




**తూప్రాన్, ఫిబ్రవరి, 10. ప్రాజబలం ప్రతినిధి :-**తూప్రాన్ లోని నర్సాపూర్ చౌరస్తాలో ఐవీఎఫ్ మెదక్ జిల్లా ప్రెసిడెంట్ ఉప్పల నర్సింహులు, డాక్టర్ ఉప్పల సాయి వెంకటేష్ లు నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ సాయి చిల్డ్రన్ హాస్పిటల్ ను గజ్వేల్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి తుముకుంట నర్సారెడ్డితో కలిసి టి.పి.సి.సి ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త లు రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భగా వారు మాట్లాడుతూ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. చిన్న పిల్లలకి అన్ని విధాలా వైద్యం అందించాలని డాక్టర్లలకు సూచించారు. ఈ కార్యక్రమంలో తుఫ్రాన్ కౌన్సిలర్, ఐ.వి.ఎఫ్ రాష్ట్ర కోశాధికారి నారాయణగుప్త, నరేష్ గుప్త, శ్రీధర్, ఐ.వి.ఎఫ్ నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com